వాదాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి

: fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-9-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 215 పేజీలు: 10+4 వెల: 6.50


ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు

అయోధ్య రామమందిర్ సిఇఒగా జితేంద్ర మిశ్రా

5లో

## 'ఉత్తమ ఆంధ్ర!

యావత్ దేశం చూపు విశాఖ- అనకాపల్లి వైపే

మాట ఇచ్చానంటే కట్టుబడి పనిచేస్తా: సిఎం చంద్రబాబు

గొడ్డలి పార్టీకి ఉత్తరాంధ్ర ప్రజలు గట్టి సమాధానం చెప్పాలని పిలుపు

2లో



బుధవారం పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద అడిక్ట్ గేట్‌ను స్విచ్‌ఆన్ ద్వారా ఎత్తి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడుదల చేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, బిజెపి చీఫ్ మాధవ్ తదితరులు

# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

- అనకాపల్లికి చేరిన గోదారమ్మకు సిఎం జలహారతి
- జలం జీవం, జీవితం.. నీరుంటేనే సాగు బాగు
- సిఎంగా ఉన్న ప్రతిసారీ ప్రాజెక్టులకు, జలసంరక్షణకే ప్రాధాన్యం
- పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఉత్తరాంధ్రకు నీటి విడుదల
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- పోలవరం ఎడమ కాలువలో జలాలకు సిఎం ప్రత్యేక పూజలు.. సాష్టాంగ నమస్కారం
- గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఉత్తరాంధ్ర రైతుల ధన్యవాదాలు

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి అడుగుపెట్టాయి. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ప్రవహించిన గోదారమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని అనంతరం అక్కడే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లికి గోదారమ్మ తరలి వచ్చిన భావోద్వేగ వాతావరణం మధ్య పోలవరం ఎడమ కాలువలో నిల్చుని గోదావరి జలాలకు పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించిన సిఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. కాలువకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో చేరిన స్థానికులు, రైతులు, మహిళలు పుష్పాలతో జలాలకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అరుణవర్ణంలో పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు సిఎం సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి అనంతరం క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. తాండవ, వరహా, శారదా నదులతో పాటు ఏలేరు కాలువలపై సైఫన్లు, ఆక్విడెక్టులను నిర్మించింది. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకూ రూ.4192 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది. ఎడమ కాలువ ద్వారా వచ్చిన నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జల వనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరుగనుంది. దీంతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు, తాగు, సాగునీటి అవసరాల కోసం 23.44 టిఎంసిల నీటిని తరలించేలా ప్రణాళిక చేసినట్టు సిఎంకు జల వనరుల శాఖ అధికారులు వివరించారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే**

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలు పండుతాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అడుగుపెట్టి ఉత్తరాంధ్రకు తరలి వచ్చిన గోదారమ్మకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. గోదావరి మూడు పాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ సముద్రంలో కలుస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి తరలి వచ్చిందన్నారు. తూర్పు కనుమలు, అడవులు, నదులు, వాగులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్య దేవుడి ఆశీస్సుల కోసం గోదారమ్మ ఇక్కడకు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు గోదావరి జలాలను తీసుకువెళతామని ఆపై అరసవల్లి సూర్యనారాయణ స్వామి వద్దకు తరలించి వంశధార వరకూ గోదావరిని జలాలను తరలిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించామని సిఎం తెలిపారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల >>2

# నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

- చేనేతలపై ఆర్థిక భారం పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ 'నేతన్నల సేవల్లో' సాయమందించండి
- 10 రోజుల్లోగా కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయండి
- 6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇందులో భాగంగా పెట్టుబడిగా నూలు అందజేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనివల్ల నేతన్నలపై పెట్టుబడి భారం పడుకుండా ఉంటుందన్నారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పది రోజుల్లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ఆర్థికసాయం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షోరూమ్‌ల్లో చేనేత ఉత్పత్తులు,హస్త కళారూపాల అమ్మకాలు >>2



ప్రజలు, అధికారుల సహకారంతోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు

ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

ఉండవల్లి నివాసంలో అధికారులు, కుటుంబ సభ్యులతో ఆత్మీయ విందు

నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం

రూ.70 కోట్ల వ్యయంతో విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాలు నిర్మాణం

విద్యార్థినీ విద్యార్థులతో మంత్రి లోకేష్ మాటామంతీ, ఆపై సెల్ఫీ

# మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతామని నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరి నెం.1గా ఉండాలనేది లక్ష్యమన్నారు. ఇందుకు అధికారుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులు, ఎంటిఎంసి, రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో ఆత్మీయ విందు సమావేశం నిర్వహించారు. ఇళ్ల పట్టాలపంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులకు మంగళగిరి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'నేను మంగళగిరిలో పుట్టలేదు, మంగళగిరిలో పెరగలేదు. 2019లో మంగళగిరిని నాసొంతం చేసుకున్నా. ఎన్నికలకు 21 రోజుల ముందు వచ్చాను. నేనెంటో ప్రజలకు అర్థంకాలేదు. ప్రజల సమస్యలు నేను తెలుసుకోలేకపోయాను. ఇంటి పట్టా హామీ ఇస్తే గెలుస్తానని చాలామంది నాయకులు చెప్పారు. సమస్యను అర్థం చేసుకోకుండా హామీ ఇవ్వలేనని చెప్పా. హామీ ఇస్తే నిలబెట్టుకోవడం నాకున్న అలవాటు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్ల ప్రజలతో కలిసి ప్రయాణించా. వారి సమస్యలు నేరుగా అర్థం >>2



## మంత్రి సత్యకుమార్‌కు బిజెపి కీలక బాధ్యతలు

'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జిగా నియామకం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్ర మోదీ 25 యేళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా మంత్రి సత్యకుమార్‌ను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బిజెపి, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్-2047' సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ అభియాన్‌లో పలు కార్యక్రమాలను రూపొందించారు. >>2

## జిఎస్‌ఎల్‌వి ఎఫ్17 విజయవంతం కావాలి



బుధవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆశీస్సులతో నేడు ప్రయోగించనున్న జిఎస్‌ఎల్‌విఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో చైర్మన్ డివి నారాయణన్ తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీవారి పాదాల చెంత నమూనా రాకెట్‌ను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఇస్రో చైర్మన్ డివి నారాయణన్,వెల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీర ముత్తు ,డైరెక్టర్ ,మోహన్, యశోదలతో కలిసి ఆయన విఐపి దర్శన సమయంలో ఇస్రో చైర్మన్ నారాయణన్ తన బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

టిటిడిలో కలకలం

# డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

- ఏకకాలంలో 4 చోట్ల తనిఖీలు
- భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి వస్తువులున్నట్లు గుర్తింపు
- కీలక డాక్యుమెంట్లు, ఆస్తులు సీజ్
- నెల్లూరు కోర్టుకు లోక్‌నాథం తరలింపు
- ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఆరోపణలు

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథం ఇంట్లో అవినీతి నిరోధకశాఖ (ఎసిబి) అధికారులు సోదాలు చేశారు. ఏడు బృందాలు బుధవారం ఉదయంనుండి రాత్రి వరకు ఈ సోదాలు ఏక కాలంలో నాలుగుచోట్ల చేపట్టడం కలకలంగా మారింది. ఈ సోదాల్లో భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి ఆభరణాలున్నట్లు గుర్తించారు. తిరుపతిలోని ఎస్టీవినగర్ శాఖ ఎస్‌బిఐలో లాకర్‌ఉన్నట్లు కనుగొన్నారు. బుధవారం ఉదయం తిరుమల నుండి తిరుపతి పెద్ద కాపు లేఔట్‌లోని ఆయన ఇంటికి చేరుకున్న డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంట్లో ఉన్న సమయం లోనే ఎసిబి అధికారులు ఈ >>2

యువత కోసం

# 'జైకొట్టు'

జనసేన పార్టీ యువజన విభాగం ఆవిష్కరణ



'జైకొట్టు' పేరుతో లోగో, గేయం విడుదల

ఇన్నాళ్లు నాయకులు, పార్టీల కోసం జిందాబాద్ కొట్టాం

ఇకపై యువత కోసం జై కొడదాం అంటూ జనసేనాని పిలుపు

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆడియో సందేశం వినిపించిన మంత్రి నాదెండ్ల

పిఠాపురం గడ్డపై దద్దరిల్లిన 'జై జనసేన్' ... వేలాది బైకులతో భారీ ర్యాలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ నాయకత్వం వర్థిల్లాలి, జై జనసేన, జిందాబాద్ తదితర జైజై ధ్వానాలు, మరోవైపు భారీ మోటార్ సైకిల్ ర్యాలీల వంటి హర్షాతిరేకాలు మధ్య జనసేన పార్టీ యువజన విభాగం 'జై కొట్టు' ఆవిష్కరణ కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ప్రతిష్ఠాత్మకంగా పండుగ వాతావరణంగా ఏర్పాటు చేసిన ఈ ఆవిష్కరణోత్సవానికి పిఠాపురం పట్టణం జనసేన నినాదాలతో హోరెత్తింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ >>2

# తెలుగురాష్ట్రాల్లో పెరగనున్న సిమెంట్ ధరలు

## సెప్టెంబరు 5 నుంచి బస్తాకు రూ.30-40 పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సిమెంట్ ధరలు మరోసారి పెరిగే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబర్ 5 నుంచి 50 కిలోల సిమెంట్ బస్తాపై హోల్‌సేల్ ధరలను రూ.3040 వరకు పెంచేందుకు సిమెంట్ తయారీ సంస్థలు సిద్ధమవుతున్నట్లు డీలర్ల సమాచారం. పెరిగిన ముడిసరుకు వ్యయాలు, ప్యాకేజింగ్, రవాణా ఖర్చులతో పాటు రానున్న పండుగల సీజన్‌లో డిమాండ్ పుంజుకుంటుందన్న అంచనాలు ఈ ధరల పెంపునకు కారణంగా తెలుస్తోంది. ప్రతిపాదించిన ధరల పెంపు అమల్లోకి వస్తే ఏపీ, తెలంగాణలో హోల్‌సేల్ సిమెంట్ ధరలు సుమారు 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం 50 కిలోల బస్తా సుమారు రూ.285గా ఉన్న ఏ కేటగిరీ సిమెంట్ ధర రూ.315కు చేరే అవకాశం ఉంది. అంటే బస్తాకు రూ.30 లేదా దాదాపు 10.5 శాతం పెంపు ఉండొచ్చు.అలగే ప్రస్తుతం రూ.250 వద్ద ఉన్న బీకేటగిరీ సిమెంట్ ధర రూ.275కు పెరిగే అవకాశం ఉంది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల.అయితే కంపెనీలు బస్తాకు రూ.3040 వరకు పెంచాలని భావిస్తున్నప్పటికీ, వాస్తవ పెంపు బ్రాండ్, కేటగిరీని బట్టి మారే అవకాశం ఉందని డీలర్లు చెబుతున్నారు.దక్షిణ భారతంలో ఇప్పటివరకు ఇదే భారీ పెంపుఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపు దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాల్లో ఇటీ >>2






# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

>> మందికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి మొత్తం పనులు పూర్తి చేస్తామన్నారు. ఏలేరు కాలువపై సైఫన్, పంపా, తాండవ, వరాహ నదులపై ఆక్విడెక్టులు నిర్మించి కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు. లెఫ్ట్ కెనాల్‌లో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వ సమర్థత ఉన్నాయని సిఎం పేర్కొన్నారు.

**కూటమి వచ్చాక పోలవరానికి శాప విముక్తి**

2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు సాకారం కావడానికి ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసేలా కృషి చేశానని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారాన్ని పోల వారంగా మార్చుకుని 2019 వరకు 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయిందని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఏ మంచి జరిగినా తామే చేశామంటూ గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారానికి పాల్పడుతోందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ ప్రాజెక్టులు తామే కట్టామని చెప్పుకుంటోందని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆ పార్టీకి సిగ్గు రావటం లేదన్నారు. అనకాపల్లికి నీరు కూడా తామే చేశామని చెప్పుకుంటారని పోలవరం పూర్తి అయితే మా గొప్పే అంటారన్నవారు. నేర చరిత్ర ఉన్న గొడ్డలి పార్టీది విధ్వంసమే అసలు నైజమని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకురావడం అంత సులభంగా జరగలేదని, గంటలు, రోజుల వారీగా లక్ష్యాలు పెట్టుకుని పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. ఎడమ ప్రధాన కాలువను మరింత విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు చెప్పారు. రూ.3,200 కోట్లతో ఉత్తరాంధ్రలోని 12 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. గత రెండేళ్లలో సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గోదావరి కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జల హారతి ఇస్తానని సిఎం చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబు అనే నేను 2015 సెప్టెంబరు 16న పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తీసుకెళ్ళానని, 2017 ఆగస్టు 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతలను ప్రారంభించామని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అనే నేను 2026 సెప్టెంబరు 2న గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకువచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. తాను సిఎంగా ఉన్న ప్రతిసారీ సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కోసమే పనిచేశానని వివరించారు.

**ఇక ఉత్తరాంధ్రకే వలసలు**

నీరు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధికి భద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు చెప్పారు. విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఆరు నెలల క్రితం అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. పెద్ద డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు వస్తున్నాయని, ఆసియా మొత్తాన్ని అనుసంధానించే సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ కూడా రానుందని తెలిపారు. హార్బర్లు, మూలపేట పోర్టుల ద్వారా తూర్పు తీరాన్ని మధ్య భారత్‌తో అనుసంధానిస్తామన్నారు. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి తరహాలో అనకాపల్లి అభివృద్ధికి చిరునామాగా మారుతుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లడం కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే పరిస్థితి వస్తుందని. ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుందని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ ఇక ఏఐ పట్నంగా మారుతుందని సిఎం తెలిపారు. గూగుల్ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందని చెప్పారు. డేటా సెంటర్లకు నీరు, విద్యుత్ కొరత వస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

డేటా సెంటర్లకు అవసరమైన నీటితో పోలిస్తే పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని డేటా సెంటర్లకూ కేవలం 5 టిఎంసిల నీరు సరిపోతుందని, ఎడమ కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసిల నీరు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు.

అనంతరం డి.సిఎం పవన్ కల్యాణ్‌కు సభా వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి, ఎడమ కాలువను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన జలవనరులశాఖ ఇంజనీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా మంత్రులు నిమ్మల రామా నాయుడు, వంగలపూడి అనిత, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కె.పార్థసారధి, ఎంపిలు విజయ్, సిఎం రమేశ్ సహా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

>> సోదాలకు దిగారు. ఎసిబి కేంద్ర కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై నెల్లూరు ఎసిబి న్యాయస్థానం వారెంట్‌పై తిరుపతి ఎసిబి డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి అధికారులు ఈ సోదాలు చేపట్టారు. దీంతో టిటిడిలో మిగిలిన అవినీతి తిమింగళాలైన పరిపాలన భవనంలోని కొందరు ఎఇఒలు, సూపరింటెండెంట్లు, తిరుమలలో ఆలయంలో ఓ ఉద్యోగి, అదనపు ఇఒ కార్యాలయంలో ఒక సూపరింటెండెంట్, గతంలో తిరుమలలో జెఇఒ కార్యాలయంలో పనిచేసిన ఇద్దరు సూపరింటెండెంట్‌లు కూడా ఇదివరకే ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు రావడంతో వీరందరికీ ఇప్పుడు ఎసిబి దడ పుట్టించేలా మారింది. టిటిడిపై ఎసిబి కొరఢా ఝుళిపించడానికి సాధారణంగానే సాహసం చేయదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు ప్రోటోకాల్ ప్రధానంగా నడుస్తుంది. టిటిడి వ్యవహారాల్లో బోర్డు కీలకం. ఆ తరువాత ఐఎఎస్ స్థాయి అధికారి ఇఒగా వ్యవహరిస్తుంటారు. వీరి అనుమతితోనే టిటిడిలో అవినీతి తిమింగళాలపై ఎసిబి నిఘా ఉంచడం జరుగుతుంది. అలాంటిది అటెండర్ స్థాయి ఉద్యోగి కూడా టిటిడిలో లక్షలాదికారుల జాబితాలో ఉన్నారంటే అతిశయోక్తి లేదు.

**15 యేళ్ల తరువాత ఎసిబి దాడులు:**

రాష్ట్రప్రభుత్వ పరిపాలన తరహాలో ధార్మిక సంస్థ టిటిడిలో మినీ సచివాలయం నడుస్తోంది. ఇక్కడ దేవుని దర్శనాలే అత్యంత ప్రధానం. అలాంటిది ఎసిబి అధికారులు 15 యేళ్ల తరువాత మళ్లీ టిటిడిలో డిప్యూటీ ఇఒ హోదా అధికారిపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే సోదాలు చేయడం విశేషం. 2011వ సంవత్సరంలో తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేసిన భూపతిరెడ్డిపై ఇదే ఆరోపణలపై ఎసిబి దాడులు చేసిన విషయం విదితమే. తాజాగా తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంటిపై ఎసిబి సోదాలకు దిగింది. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ దాడుల్లో లోకనాథం ఇంటితోబాటు ఆయన బావమరుదుల ఇళ్లపై, తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చెల్లూరులోని ఆయన సోదరుడు ఇంటిపై ఈ దాడులు జరిగాయి. రాత్రి వరకు ఇంట్లో భారీగా వెండి ఆభరణాలు, బంగారు డాలర్లు, ఆభరణాలు, ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తులు విలువ ఏ మేరకు ఉంటుందనేది ఎసిబి నిర్ధారించలేదు. తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి సోదాలు మాత్రం పెద్ద దుమారం రేపింది.

**సుదీర్ఘకాలంగా పలు కీలక హోదాల్లోనే:**

టిటిడిలో ఎఇఒ స్థాయి అధికారి నుండి డిప్యూటీ ఇఒ స్థాయివరకు ఎదిగిన లోకనాథం విధి నిర్వహణలో కొంతవరకు నిక్కచ్చిగా వ్యవహరించేవాడని ఉద్యోగవర్గాల్లో చర్చ. అంతేగాక టిటిడిపై పట్టు కూడా కలిగి ఉన్నాడని, ఎక్కడా తన విధి నిర్వహణలో ఆరోపణలు కూడా లేవనేది ఉద్యోగుల వాదన. డిప్యూటీ ఇఒ హోదాలో మెండు లోకనాథం గత వైసిపి ప్రభుత్వ హయాం నుండి గత ఏడాది అక్టోబర్ వరకు తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేశారు. ఆయనకు ఆలయంపై పట్టు కూడా ఉంది. పై అధికారులతో సఖ్యతగా మెలిగేవాడని చెబుతున్నారు. ఆ సమయంలో ఆయన్ను తిరుమల ఆలయం నుండి తిరుపతి గోవిందరాజస్వామి ఆలయానికి డిప్యూటీ ఇఒగా బదిలీ చేశారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్‌ను తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా అప్పటి ఇఒ సింఘాల్ నియమించారు. అయితే ఆ తర్వాత మళ్లీ బదిలీలు చేపట్టగా లోకనాథం తిరుచానూరు ఆలయం నుండి తిరుమల శ్రీవారి ఆలయానికి డిప్యూటీ ఇఒగానే కొనసాగుతున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించినా ఏమేరకు ఉన్నాయనేది మీడియాకు వివరాలు ఇవ్వలేదు. కాగా రాత్రి డిప్యూటీ ఇఒ లోకనాథంను నెల్లూరు ఎసిబి కోర్టుకు తరలించారు.

# కీలక బాధ్యతలు

>> దక్షిణాది రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ నిర్వహించనున్నారు. ఈ అభియాన్‌లో భాగంగా 'ఆశీర్వాద్ కా దియ్యా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి సేవా జ్యోతి యాత్ర' వంటి పలు సేవా, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలను భాగస్వామ్యంచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అభియాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త కార్యశాలలో మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఈ కార్యశాలలో చర్చించి అభియాన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

03-09-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,
తి.సప్తమి రా.2.24
న.కృత్తిక రా.12.28
వ.మ.1.05 - మ.2.36
దు.1. ఉ.10.02-ఉ.10.52
దు.2. మ.2.54-మ.3.43
రాహు. మ.1.30-మ.3.00
శుభ ఉ.8.00-ఉ.9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం :** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనల్లో తొందరపాటు వద్దు. ధనలాభం.

**కన్య :** విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు :** ఉద్యోగ, వివాహ యత్నాలు సానుకూలం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం :** ఋణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వస్తు సేకరణ.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. ఆస్తిలాభం పొందుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

>> చేసుకున్నా. అందులో ప్రధాన సమస్య శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత భూహక్కు కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరారు. శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చా. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. సుమారు 6వేల కుటుంబాలకు అందరం కలిసికట్టుగా న్యాయం చేశాం. నేను బలంగా నమ్మేది టీమ్ వర్క్ ని. కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం అని పేర్కొన్నారు.

**మంగళగిరి ప్రజల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా**

దేశం మొత్తం మంగళగిరి వైపు చూసే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చా. ప్రభుత్వం నుంచి పైసా తీసుకోకుండా నిడమర్రు పాఠశాలను అభివృద్ధి చేశాం. అంగన్వాడీ సెంటర్ల ఆధునీకరణ, పిఎం సూర్యఘర్ కింద కార్యక్రమాలు చేస్తున్నాం. సమిష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఇదో ఉదాహరణ. భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. తాగునీటి పైప్‌లైన్ కార్యక్రమం చేపడుతున్నాం అని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ షేక్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.వెంకటేశ్వరావు, కలెక్టరేట్ ఈసెక్షన్ సూపరింటెండెంట్ రవి కుమార్, మంగళగిరి తహశీల్దార్ కే.దినేష్ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం**

పల్నాడు జిల్లాలో బుధవారం మంత్రి నారా లోకేష్ పర్యటించారు. నర్సరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ(జెఎన్‌టియుకె) యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నూతనంగా నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన వసతి గృహాలను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జెఎన్‌టియుకె వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్కే ప్రసాద్, రాజ్యసభ ఎంపి భాష్యం రామకృష్ణ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

>> పండగల నేపథ్యంలో డిస్కౌంట్ సేల్స్ ప్రారంభించాలని ఆయా శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుపై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం చేనేత, జౌళి శాఖ, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు. ఇందులో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సిఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం అమలులో భాగంగా తొలి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులైన మరింత మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న ఉద్దేశంతో దరఖాస్తులు స్వీకరించగా, 36,632 మంది అప్లయ్ చేసుకున్నారన్నారు. రాబోయే పది రోజుల్లో వారిలో అర్హులను గుర్తించి, వీలైనంత తొందరగా రెండో విడత నేతన్నల సేవలో పథకం ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలని చేనేత, జౌళి శాఖాధికారులను ఆదేశించారు. నేతన్నలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసిన తరవాత ఆప్కో అధికారులు సరఫరా చేసిన నూలు మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన చెల్లింపులు చేయాలన్నారు. ముందుగా నూలు అందజేయడం వల్ల నేతన్నలపై పెట్టుబడి భారం తగ్గుందని మంత్రి సవిత తెలిపారు.

**6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ప్రారంభం:**

ఆప్కో, లేపాక్షి షో రూమల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల విక్రయాలు పెంచాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలు, హస్త కళాకారులకు 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో అవసరమైన చోట ఆప్కో, లేపాక్షి షో రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల ఆరో తేదీన పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో కూడా ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఉపాధి యూనిట్లపై అవగాహన సదస్సులు:**

ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయిదేళ్లలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో తెలిపిందన్నారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి పెద్ద ఎత్తునప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు సిఇఒ సింహాచలం, లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'ఉత్తమ ఆంధ్ర!

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** భారతదేశ మొత్తం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ-అనకాపల్లి వైపు చూసే విధంగా అభివృద్ధి కనిపిస్తుందని మాట ఇచ్చారంటే ఆ మాటను అనుకున్న సమయానికి నెరవేర్చడమే ప్రధాన ఆశయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమంలో భాగంగా పిఎల్ పురం మార్కెట్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తర్వాత తలసరి ఆదాయం విశాఖపట్నం దేనిని అసూయపడి విధంగా ఉంటుందని అన్నారు. అనకాపల్లి అభివృద్ధి ఒక విజన్ అని ఉపయోగించుకోవాలని ఉపయోగించుకోకపోతే నష్టపోతారని, ఉత్తరాంధ్రకు వలసలు అధికంగా ఉండడని ఆ వలసలు రానున్నకాలంలో ఉండవని ఇది రాసిపెట్టుకోవాలని ప్రజలు పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర 'ఉత్తమ ఆంధ్ర' అవుతుందని జోష్యం చెప్పారు. గొడ్డలి పార్టీ నాయకుడు రూ.500 కోట్లు ఖర్చుపెట్టి రుసుకుంటలో ప్యాలెస్ పట్టుకున్నారని, ఆ రూ.500 కోట్లు అభివృద్ధికి ఉపయోగిస్తే ఎంతో ఉపయోగపడేదని అన్నారు. పేటిఎం బ్యాచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాళ్లకు అభివృద్ధి కనిపించదని అన్నారు.

**జల విజయం.. ప్రజల విజయం**

'హామీ ఇచ్చాను చేసి చూపానని, నీటి విలువ తెలుసు సాగు నీరు ఉంటే ఎన్ని అభివృద్ధి మన కళ్ల ముందు చూడవచ్చు. ఒక్కసారి ఆలోచించాలని ఆ ఆలోచనతోనే గోదావరి నుంచి పోలవరానికి నీరు తీసుకురావడం జరుగుతుందని ఇదొక చరిత్రలో నిలిచిపోయిన రోజు అని సిఎం చంద్రబాబు అన్నారు. నిర్వాసితులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేని గొడ్డలి పార్టీ పేటిఎం బ్యాచ్ ద్వారా అంతా మేమే చేశామనే ప్రగల్బాలు పలకడానికి సిద్ధంగా ఉంటారని వారికి సిగ్గులేదని అన్నారు. రైతులు అందరి త్యాగంతో పాటు అధికారులు కృషి నిర్వాసితులు త్యాగం ఉన్నదని అన్నారు. ఈ గోదావరి జలాలు పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర నదులు అన్నిటికీ అనుసంధానం చేస్తామని 12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 3200 కోట్లు ఖర్చు చేయనున్నామని 2028 నాటికి ఈ 12 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని చంద్రబాబు నాయుడు సభలో చెప్పారు. ఒకసారి రాష్ట్ర ప్రజలకు మాటిచ్చాను అంటే ఆరు నూరైనా ఆ మాట నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని పునరుద్ఘాటించారు.

**సభలో హోరెత్తిన ఎత్తున నినాదాలు:**

పోలవరం ఎడమ కాలువకి జలహారతి కార్యక్రమంలో భాగంగా జల హారతి ఇచ్చేందుకు పాయకరావుపేట ప్రాంతానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఎల్‌పురం వద్ద జరిగిన సభలో భారత్ మాతాకీ జై తెలుగు తల్లికి జై అంటూ ఇచ్చిన నినాదాలు సభ మొత్తం మారుమ్రోగింది.

# యువత కోసం 'జైకొట్టు

>> కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం వేదికగా యువజన విభాగం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముఖ్యఅతిథి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా 'జై కొట్టు' యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. యువజన విభాగం ఆవిష్కరణ పురస్కరించుకుని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఆడియో సందేశం అందించారు. యువత రాజకీయ, సామాజిక మార్పులో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేవలం నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేయడం కాకుండా సమాజం, యువత భవిష్యత్తు, మార్పు కోసం పనిచేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

'దేహీ అని దేనికైనా చేతులు చాపవద్దు.. దేశం కోసం పనిచేసే చేతులు కావాల్లి' అంటూ యువతలో సేవాభావం, స్వావలంబన పెరగాలని ఆకాంక్షించారు. 'నేను ఎక్కడ ఉన్నాను అని ప్రశ్నార్థకం వద్దు... ఇక్కడే ఉన్నాను అని అస్తిత్వం పిడికిలి కావాల్లి' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లూ నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేశామని, ఇకపై యువత కోసం, వారి భవిత కోసం, మార్పు కోసం, ప్రజల తీర్పు కోసం 'జైకొట్టు' అని నినదించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పట్టువదలని ప్రజల కోసం పోరాడే సేనకు జై కొట్టాలని, సమాజంలో మార్పు కోసం యువత ముందుండాలని ఆకాంక్షించారు. యువతలో రాజకీయ చైతన్యంతోపాటు బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించాలని తన సందేశం ద్వారా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనసైనికులు, యువత తరలివచ్చారు. వేలాది బైకులతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెండాలు చేతబూనిన యువకులు 'జై జనసేన', 'జై పవన్‌కల్యాణ్' నినాదాలతో పిఠాపురం పురవీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం సత్య, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరగనున్న సిమెంట్ ధరలు

>> వల జరిగిన పెంపుతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంది. ఆగస్టులో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో సిమెంట్ తయారీ సంస్థలు బస్తాకు సుమారు రూ.10 వరకు ధరలు పెంచాయి. ప్రస్తుతం తమిళనాడులో సిమెంట్ బస్తా ధర రూ.310-315, కేరళలో రూ.320, కర్ణాటకలో రూ.320-330 వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణలో రూ.3040 పెంపు అమలైతే, దక్షిణ భారతంలోని ఇతర మార్కెట్లలో ఇటీవలి ధరల పెరుగుదల కంటే ఇది చాలా ఎక్కువగా ఉంటుంది. ప్యాకేజింగ్, రవాణా ఖర్చుల భారంప్యాకేజింగ్, రవాణా ఖర్చులు పెరగడంతో సిమెంట్ కంపెనీలపై ఇన్‌పుట్ వ్యయాల భారం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరలను పెంచేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి.

ఇప్పటికే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సిమెంట్ ధరలు సగటున 50 కిలోల బస్తాకు సుమారు రూ.15 మేర పెరిగాయి. ప్రాంతాల వారీగా చూస్తే తూర్పు భారత్‌లో బస్తాకు సుమారు రూ.27 వరకు పెంపు నమోదైంది. పశ్చిమ, ఉత్తర, దక్షిణ భారతావనిలో రూ.13-15 వరకు, మధ్య భారత్‌లో రూ.79 వరకు ధరలు పెరిగాయి. పెరిగిన ఇన్‌పుట్ వ్యయాల ప్రభావాన్ని భర్తీ చేసేందుకు సిమెంట్ కంపెనీలు 50 కిలోల బస్తాకు మరో రూ.35-40 వరకు ధర పెంచాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పెరిగిన వ్యయాల ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి, రెండో త్రైమాసికాల్లోనూ కొనసాగవచ్చని, అందువల్ల కంపెనీల మార్జిన్లను కాపాడుకోవడంలో ధరల పెంపు కీలక అంశంగా మారుతుందని వారు పేర్కొంటున్నారు.

హైదరాబాద్‌కు చెందిన సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ డీలర్ ఒకరు మాట్లాడుతూ ఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపునకు పెరుగుతున్న వ్యయాలతో పాటు పండుగల సీజన్‌లో డిమాండ్ పెరుగుతుందన్న అంచనా కూడా కారణమని తెలిపారు. పండుగల సీజన్ కంపెనీలకు అధిక ధరలను అమలు చేసేందుకు అనుకూలమైన అవకాశాన్ని కల్పించవచ్చని పేర్కొన్నారు.



# సజావుగా జిఎస్ఎల్‌వి ఎఫ్-17 కౌంట్ డౌన్

## - రేపే ప్రయోగం

**సూళ్లూరుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి శుక్రవారం వేకువ జామున 2 గంటల 55 నిమిషాలకు జిఎస్ఎల్వి ఎఫ్ 17 రాకెట్ ప్రయోగం జరుగునున్నది. ఇందుకు సంబంధించి కౌంట్ డౌన్ బుధవారం రాత్రి 11 గంటల 25 నిమిషాలకు ప్రారంభమైంది. ఈ ప్రయోగం ద్వారా అత్యంత ఆధునిక నితతయారైన భారతదేశ ప్రప్రథమ భూ పరిశీలన ఇఒఎస్05 ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని రెండవ లాంచ్ పాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనున్నది. మూడు దశల్లో ఈ ప్రయోగం ఉంటుంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత జిఎస్ఎల్వి ప్రయోగాల్లో ఎదురైన సాంకేతిక లోపాలను అధిగమించి ప్రస్తుత ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు ఇస్రోశాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ఇఒఎస్ 5 ఉపగ్రహం సబ్ జిఒ సింక్రోనోస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టిన అనంతరం అక్కడి నుంచి భూస్థిర కక్షలోకి చేరుకుంటుంది. అత్యంత కీలకమైన ఈ ఉపగ్రహం 2367 బరువు కలిగి రోదసిలో 36 వేల కిలోమీటర్ల ఎత్తు నుంచి తన సేవలను అందిస్తుంది. రోదసిలో 7 నుండి 10 సంవత్సరాల కాలం ఉండి సేవలందించే విధంగా ఈ ఉపగ్రహానికి శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. భారతదేశ రక్షణ రంగానికి కవచముల పని చేయనున్నది. అలాగే ప్రకృతి వైపరీత్యాలు, వ్యవసాయం, వాతావరణ మార్పులు అనే అంశాలపై ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించిచేరవేస్తుంది. గతంలో విఫలమైన జిసాట్ 1మిషన్‌కు ప్రత్యామ్నాయంగా ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు.

# ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం: మంత్రి లోకేశ్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభుత్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు.


**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com
Block No.4, Near APCRDA Project Office, Rayapudi Post,
Tulluru (Mandal), Amaravati, Guntur (Dist.), Andhra Pradesh-522237.

No.02/CE/LPS Infra/ADCL/2026-27 Dt. 01.09.2026

**E-PROCUREMENT-SHORT TENDER NOTICE**

**Name of Work:** Shifting and erection of 11 kV and 33kV Overhead Power lines in LPS Roads Zone-7 area in Amaravati Capital City, Andhra Pradesh including dismantling of existing lines and poles obstructing road development works - **Estimate Cost- Rs.99.00 Lakhs.** The bid can be downloaded on AP e-procurement portal from **03.09.2026 to 10.09.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bids **10.09.2026 up to 15.00 Hrs.**, Technical bid opening **10.09.2026 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and contact **Sri. G. Lakshmi Narayana, Executive Engineer, ADCL, Amaravati, Phone No.: 8977750158.**

Sd/- Chairperson & Managing Director, ADCL, Amaravati



AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## 2002 యొక్క సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.
రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000041850, అక్కిరా లక్ష్మణ రావు (రుణగ్రహీత), అక్కిరా దుర్గా భవాని (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,62,545/- ఏడు లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
స్థిరాస్తి: NTR జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ పరిధిలోని కనిమెర్ల గ్రామం కనిమెర్ల తండా పంచాయతీ, D.No 4-117 వద్ద ఉన్న R.S.No. 48/1B లో 387.2 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000011707, బందారు అంజి (రుణగ్రహీత), బందారు బాజి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,62,696/- నాలుగు లక్షల అరవై రెండు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24660000771635, డొక్కా లక్ష్మి (రుణగ్రహీత), డొక్కా జోగేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,46,840/- ఏడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు కలిగిన నివాస భవనం అన్ని రకాల అనుభోగ హక్కులతో సహా. ఇది కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని పామిడిముక్కల మండలం, మంటాడ గ్రామ పంచాయతీ ప్రాంతం, మంటాడ గ్రామం, R.S. నం. 102, డోర్ నం. 2-90, అసెస్మెంట్ నం. 516 వద్ద ఉంది. దీని సరిహద్దులు...

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 23660001732054 & 24660002292012, కర్రి ఏడుకొండలు (రుణగ్రహీత), | 09-జూలై-26 రూ. 12,17,735/- పన్నెండు లక్షల పదిహేడు వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 21660000509686 & 23660000748522, దాసి పుష్పలీల (రుణగ్రహీత), దాసి జయ ప్రకాష్ కెన్నెడీ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,00,135/- రూపాయలు ఎనిమిది లక్షల నూట ముప్పై ఐదు మాత్రమే 15-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోదండ రామాలయం వీధి, హిల్ పోరంబోకు ప్రాంతంలో ఉన్న స్థిరాస్తి; దీని విస్తీర్ణం 47.75 చదరపు గజాలు లేదా 39.25 చదరపు మీటర్లు నివాస స్థలం మరియు అందులోని నిర్మాణాలు. దీని వివరాలు: N.T.S నం. 387/23P భాగం, డోర్ నం. 1-3/4-104 ప్రస్తుత డోర్ నం. 1-3/4-103, అసెస్మెంట్ నం. 1073002528, రెవెన్యూ వార్డ్ నం. 33. దీని సరిహద్దులు:-

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
ప్రకాశం జిల్లా - ఒంగోలు S.R. - కొత్తపట్నం మండలం - కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధి - అల్లూరు కొత్తపట్నం (H/O), సర్వే నం. 1399/1 - నిర్దిష్ట సరిహద్దులు కలిగిన ఆస్తి. అన్ని రాకపోకల మరియు అనుబంధ వినియోగ హక్కులతో కూడిన, 1296 చదరపు అడుగులు లేదా 18 గదీలు లేదా 144 చదరపు గజాలు లేదా 120.384 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 22660000624677, తన్నీరు మహేష్ బాబు (రుణగ్రహీత), తన్నీరు కళ్యాణి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,27,259/- రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల యాభై తొమ్మిది మాత్రమే 15-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, కొండపి గ్రామ పంచాయతీ పరిధిలోని కట్లవారిపాలెం ప్రాంతం, కొండపి గ్రామం, సర్వే నం. 756/1 ఉప-విభజన సర్వే నం. 756/1A, మొత్తం విస్తీర్ణం ఎక.0-13 సెంట్లు; డోర్ నం. 8-101A, అసెస్మెంట్ నం. 2243. దీని సరిహద్దుల మధ్య 104.86 చదరపు గజాలు లేదా 88.082 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ఉన్న 336 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ వినియోగ హక్కులతో సహా.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| వెంకటేష్ (రుణగ్రహీత), బైముతక తిరుపతమ్మ (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 9,15,223/- ... వేల రెండు వందల ఇరవై మూడు మాత్రమే 21-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
61.5 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు D.No. 37-80-1, అసెస్మెంట్ నం. 1187014340; ఇంటి పన్ను రశీదు ప్రకారం D.No. 1-37-80-1, అసెస్మెంట్ నం. 1187014340). ఇది NTR జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి గ్రామం, R.S.No. 448/1 లో ఉంది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000044284, ఎ. చిన్న మాధవ స్వామి (రుణగ్రహీత), మారెడ్డి కవిత (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 8,87,250/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల యాభై మాత్రమే 08-జూలై-26 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
స్థిరాస్తి - ఇంటి నం. 2-26 (అసెస్మెంట్ నం. 353), విస్తీర్ణం 175.00 చదరపు గజాలు, సర్వే నం. 438 పైకి (Sy.No. 438 Paiki), తడకనపల్లె గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా SRO కల్లూరు మరియు RO కర్నూలు పరిధి. కొలతలు: తూర్పు-పడమర 45 అడుగులు మరియు ఉత్తరం-దక్షిణం 35 అడుగులు. మొత్తం వైశాల్యం 1575 చదరపు అడుగులు, దీనిపై ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా.

తేది : 02.09.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

3-9pg4:3-9pg4.qxd 9/2/2026 11:52 PM Page 1



వార్త

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

న- సెసిల్

# భారత్ ఓ వికసిత మంత్రం!

ఎనిమిది దశాబ్దాల క్రితం మౌలిక వనరులున్నా అభివృద్ధికి నోచని భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో వడివడిగా అడుగులు వేసుకుంటూ తాజాగా ప్రపంచ దేశాలకు అభివృద్ధి మంత్రాన్ని అందిస్తోంది. భారత్ అభివృద్ధి నమూనా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి గెలిచిందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా నిర్వచించడం విశేషం. భారత్ సాధించిన అనుభవాలను క్రోడీకరించుకుని ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా అభివృద్ధిలో ముందడుగు వేయగలిగే స్థాయికి చేరుకుంటాయని ఆయన విశ్లేషిస్తున్నారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు కదలడాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవలనే అమెరికా అధ్యక్ష భవనం 'వైట్‌హౌస్' కూడా భారత్ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన జిడిపి వృద్ధి 7.8 శాతంతో దూసుకువెళ్తున్న విషయంపై స్పందించింది. భారత్‌లో అత్యధిక పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలు ఉవ్విళ్లూరడానికి కారణం ఇదేనన్న విషయం చెప్పకనే చెప్తోంది. భారత్ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్రియాశీలకంగా దృఢంగా స్థితిస్థాపకతతో ఉందని వైట్‌హౌస్ సీనియర్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కుష్‌దేశాయ్ వ్యాఖ్యానించారు. చైనాలో కన్నా అమెరికా పెట్టుబడులు భారత్‌నే ఆకర్షించాయని గణాంకాలు చెబుతున్నాయి. నార్త్ కరోలినాలో జరిగిన జి20 ఆర్థికమంత్రుల సమావేశం సందర్భంగా పలు వార్తా సంస్థలతో ఆయన ఈ విషయాలను స్పష్టం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ మరింతగా వెలుగొందగలదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నట్లు వివరిస్తున్నారు. అమెరికాలో భారత్ పెట్టుబడులకు ఆహ్వానించడం, అదే సమయంలో భారత్‌లో అమెరికా పెట్టుబడులను పెట్టడం అన్న రెండు సందర్భాలుభారత్‌కు ప్రోత్సాహకరమే. అందుకే ప్రపంచంలో ప్రధానంగా పశ్చిమాసియా యుద్ధ సంక్షోభంలోనూ భారత్ ఆర్థిక ప్రయాణానికి ఎటువంటి ఆటంకం ఏర్పడలేదు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు, సాంకేతికతను ప్రజల్లోకి బలంగా నాటుకునేటట్లు చేయడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించుకోవాలని, ఉద్యోగ ఉపాధులకు బాటలు వేయడంలోనే భారత్ ఇతర దేశాలకు పెద్దగా నమ్మకం కలిగించింది. సామాన్యుడి జీవన ప్రమాణం పెంచడంలో కూడా భారత్ సమాంతర వృద్ధి సాధించింది. ఇవన్నీ ఇతర దేశాలు పరిగణనలోకి తీసుకున్న అంశాలు. ఈ విషయాలన్నిటిపై ప్రపంచ బ్యాంకు బాగా విశ్లేషించుకుని వ్యాఖ్యానించడం భారత్‌కు ఓ విధంగా చెప్పాలంటే ప్రశంసలే. ఎవరిమీద ఎవరికి ఎలాంటి అభిప్రాయాలున్నా కళ్లెదుట కాంక్షించే అభివృద్ధిని కాదనలేరు. భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రపంచ బ్యాంకు తరఫున బాగా ప్రశంసలు అందుకుంది. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు రూపొందించిన డిజిటల్ వ్యవస్థ రూపురేఖలను ఇతర దేశాలు కూడా అందిపుచ్చుకుంటున్నాయి. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంలో భారత్ ముందడుగు వేసిందన్న విషయాన్ని ఇటీవల తాను ఉత్తరప్రదేశ్‌లోనూ పర్యటిస్తున్న సమయంలో చిన్నసన్నకారు రైతులకు వ్యవసాయఇన్‌పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు రూపొందించుకున్న విధానం ఎంతో బేషుగ్గా ఉందని అభినందించారు. ప్రపంచ బ్యాంకు తాజా గణాంకాల మేరకు 2025లో భారత్ జిడిపి అభివృద్ధి 7.6 శాతంగా నమోదైంది. అదే సమయంలో జిడిపి వృద్ధి 3.96 ట్రిలియన డాలర్లకు చేరింది. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో తమ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రపంచ బ్యాంకు భరోసానిచ్చింది. వచ్చే ఐదేళ్లపాటు సాలీనా 8-10 బిలియన్ డాలర్లమేర ఆర్థిక సహాయం అందించేప్రణాళికకు లోబడి ఉంది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవ్యూహంలో ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగావకాశాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం. అందుకు అనుకూలమైన కార్యక్రమాల రూపకల్పనలో భారత్ చోదకశక్తిగా పనిచేస్తోంది. ప్రతి భారతీయుడి జీవన ప్రమాణాల్లోనూ జీవన వృద్ధిలో కనిపించదగిన మార్పు, ఆశించిన ఆకాంక్షల తీరులో గ్రామీణ రైతాంగ ఆదాయ పెంపులో, మహిళా పారిశ్రామికవేత్తల రాణింపు వంటి అంశాల్లో భారతీయ సామర్థ్యానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తోంది. వికసిత్ భారత వృద్ధికి, ప్రపంచబ్యాంకు భాగస్వామ్య ప్రణాళికకు తగిన సారూప్యత కనపడుతోంది. వ్యవసాయంలో సాంకేతికతను చొప్పించడం ద్వారా సహకార రంగంలో ఉద్యోగ సృష్టికి మార్గం చూపవచ్చునని బంగా అంచనా. 'జెన్‌జీ'కి ఉద్యోగాల కల్పనకు దారి చూపకపోతే యువత అసంతృప్తి చెలరేగుతుంది. కనుక ప్రపంచబ్యాంకు ప్రణాళికల్లో కూడా ఉద్యోగసృష్టి జరిగేఅంశాలపైనే దృష్టి సారిస్తున్నారు. భారత్ నమూనాను ప్రపంచ దేశాలకు మార్గదర్శకత్వం అయ్యే తరుణంలో ఇతర దేశాలు సులభంగా గ్రహించగల విధానాలను కలిగిఉండాలి. నిరంతర సంస్కరణలే భారత్ నమూనా నాకు పునాది. ప్రస్తుతం ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు భారత్ నమూనా ప్రధాన ఆకర్షణగాఉంది. భారత్ అభివృద్ధిలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కీలకపాత్ర పోషించిందని ప్రపంచబ్యాంకు నమ్ముతోంది. అందువల్లనే మిగతా దేశాలు కూడా అటువైపుగా దారితీయగల అవకాశాలను అంచనా వేస్తోంది. ఆధార్ వ్యవస్థ ద్వారా కోట్లాది మంది పౌరులను బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధించడం ఆర్థిక సమ్మిళితానికి మంచి ఉదాహరణ. ప్రపంచ ఆర్థిక ఒడిదొడు కుల్లోనూ భారత్ 7 నుండి 8శాతం వృద్ధి రేటును సాధించడం విశేషమని ప్రపంచబ్యాంకు ప్రకటించింది. ప్రాథమిక ఆరోగ్యసేవలు, విలువ ఆధారిత తయారీ రంగాల్లో ఉన్న ఉద్యోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా మరింత ఆర్థిక వృద్ధి జతకూడగలదు.సాంకేతిక వినియోగంతో వ్యవసాయం లో అద్భుత ఫలాలు సాధించవచ్చునని ఆ దిశగా ఇతర దేశాలు భారత్ మార్గదర్శకత్వ స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంటుంది.

మనకున్న దురభిప్రాయాన్ని పట్టుకొని వ్రేళ్లాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది.



సోక్రటీస్

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్య జీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### దొంగబాబాల ఆటకట్టించాలి

రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్లతో నడుస్తుందట. పిల్లి గుడ్డిదయితే ఎలుక ఏదో చూపిందట. అలాగ ఉంది దేశంలో రాష్ట్రంలో పాలకుల పరిస్థితి. నెహ్రూ కాలంలో బాబా అనేవాడు ఎక్కడ కనిపించేవాడు కాదు. కనిపిస్తే తంతారని భయం. ఇందిరాగాంధీ కాలంలో సగం నుండి బాబాలు బయలు దేరారు. మోడీ కాలంలో నేరుగా పార్లమెంటు భవనాన్ని ప్రారంభం చేసే స్థాయికి ఎదిగారు. మోడీనే నేరుగా కోయంబత్తూరు దగ్గర జగ్గీ వాసుదేవ్ బాబా ఆశ్రమాన్ని ప్రారంభించాడు. హత్యలు అత్యాచారాలు చేసిన డేరా బాబాకు 20 ఏళ్ల శిక్షపడితే 17 సార్లు పెరోల్ బెయిల్ వచ్చింది. ఇలాంటి వారిని జైల్లలో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రజలు ఇంకా మోసపోకముందే ప్రభుత్వం కళ్లుతెరవాలి. ఇప్పటికైన ప్రజలు ఇంకా మోసపోకుండాప్రభుత్వం ఇలాంటి దొంగల పని పట్టాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశంజిల్లా

### ఎల్‌నినో కారణంగా పోయిన పంటలెన్నో?

పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భూ మధ్య రేఖ ప్రాంతంలో సముద్రఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్ని ఎల్‌నినో అంటారు. దీనివల్ల గాలి వీచే దిశలు మారిపోయి ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో తీవ్రఅవాంతరాలు ఏర్పడతాయి. కొన్నిప్రాంతాలలో కరవు తాండవిస్తే, మరికొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయి. ఎల్‌నినో ప్రభావం భారతదేశంలో వర్షపాతానికి కీలకమైన నైరుతి రుతుపవనాలపై ఎక్కువగాఆధారపడి ఉండటం వలన ఆప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీన పడటం కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి పంటలకు భారీ నష్టం వాటిల్లింది.

- డా.దన్నాన అప్పలనాయుడు,విజయనగరం

### ఆడవారిని గౌరవిద్దాం

ఆడపిల్లలను మన సోదరీమణులుగా భావించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎక్కడైనా మహిళలను గౌరవంగా చూడాలి, వారికి అవసరమైనప్పుడు అండగా నిలిచి రక్షణగాఉండాలి. చిన్నప్పటినుంచే పిల్లలకు ఆడపిల్లలను, మహిళలను గౌరవించడం, వారితో మర్యాదగా, బాధ్యతగా మెలగడం తల్లిదండ్రులు నేర్పించాలి. ప్రతి తల్లిలో అమ్మను, ప్రతి సోదరిలో ఆత్మీయతను చూడగలిగే మంచి సంస్కారాన్ని పిల్లల్లో పెంపొందించాలి. స్త్రీకి ఇచ్చే గౌరవమే మన వ్యక్తిత్వానికి నిజమైన గుర్తింపు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### విద్యార్థులే నిర్వాసితులు

విశాఖపట్నం, మారికవలసలో ఆంధ్రప్రదేశ్ గిరిజన బాలుర గురుకుల పాఠశాల 2004సంవత్సరం నుండి విజయవంతంగా నడుస్తోంది. ఏటేటా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు నమోదు చేస్తోంది. అక్కడ చదువుకున్న విద్యార్థులు మంచి సంఖ్యలోనే ఉన్నత విద్యా సంస్థల్లో అవకాశాలు పొందారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చక్కగా నడపబడుతూ ఉత్తరాంధ్రలోని గిరిజన బాలురకునాణ్యమైన విద్యనందిస్తూ పేరొందిన విద్యాలయం ఇది. ఈ విద్యాలయాన్ని ఉన్న ఫలంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. అంటే ఇక్కడి విద్యార్థుల్ని ఖాళీ చేసి 600 మంది ఇంటర్మీడియట్ గిరిజన బాలబాలికలకు నీట్, ఐఐటీపరీక్షలకు ప్రైవేటు కోచింగ్ కూడా ఇప్పించి సిద్ధంచేస్తారట. కోచింగ్ ఉద్దేశ్యం మంచిదే. కానీ అందుకోసం విద్యాసంవత్సరం మొదలై మూడు మాసాల తర్వాత, కుదురుకొని చదువులో ఉన్నవారిని ఉన్నఫలంగాఖాళీ చేయించికొత్త కోచింగ్ సెంటర్ మొదలు పెట్టడమే బాగాలేదు.

- డా.డి.వి.జి.శంకర రావు, విజయనగరం

### విపత్తులను ముందుగానే అంచనా వేయాలి

ఒకే దేశంలో, ఒకే సమయంలో ఒక ప్రాంతం చుక్క నీటి కోసం ఎదురుచూస్తుంటే మరో ప్రాంతం వరద నీటిలో మునిగిపోవడం భారత భౌగోళిక వైవిధ్యానికి విషాదకరమైన ప్రతిబింబం. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇదే విరుద్ధ దృశ్యం ఒక్కోసారి ఒకేరాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో కనిపిస్తుంది. ప్రకృతి వైవిధ్యం సహజమే అయినా, ప్రజల కష్టాలు మాత్రం ప్రతి ఏటా పునరావృతం కావడం సహజం కాదు. వర్షం తక్కువైతే కరువు, ఎక్కువైతే వరద అన్నట్టుగా పరిస్థితి మారింది. నగరాల్లోఅయితే సాధారణ వర్షానికే రహదారులు కాలువలుగా మారుతున్నాయి. ప్రతి ఏడాది ఉపశమన చర్యల కోసం ఎదురుచూసే దేశం నుంచి, విపత్తులను ముందుగానే అంచనా వేసి వాటి ప్రభావాన్ని తగ్గించే దేశంగా భారత్ మారాల్సిన సమయం వచ్చింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పురాతన సాంప్రదాయాలు పాటించాలి

గ్రామాలలో జరిగే బోనాల పండుగలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికిపూజలు నైవేద్యాలు సమర్పించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సామరస్యబద్ధంగా వేడుకలు జరుపుకోవాలి. చిన్న పెద్దఅనే తేడా లేకుండా అందరిని గౌరవిస్తూ వేడుకలను జరుపుకోవాలి. సంప్రదాయాలను భవిష్యత్‌తరాలకు తెలపాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఆస్పత్రుల్లో భద్రతకు భరోసా ఏది?

**ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈ బాధ్యతకు భద్రతే పునాది. వైద్యం అందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్యవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పడం మాత్రమే సరిపోదు. ఆరోగ్య సేవలను అందించే సంస్థలు కూడా భద్రతే మొదటి ప్రాధాన్యం అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపాలి.**

నందూరి రవిశంకర్

ఫ్లోరెన్స్ నైటింగేల్ చెప్పినట్లు, రోగికి హాని చేయకుండా ఉండటమే ఒక ఆస్పత్రికి ఉండాల్సిన ప్రాథమిక లక్షణం. వైద్యం కోసం ఆస్పత్రి గడప తొక్కిన వ్యక్తి అక్కడి నుంచి ఆరోగ్యంగా బయటకు వస్తాడనే నమ్మకంతోవస్తాడు. అయితే ఇటీవలి ఘటనలు ఆ నమ్మకాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అనారోగ్యంతో పోరాడుతున్న రోగులు, ముఖ్యంగా తమంతట తాము కదలలేని స్థితిలో ఉన్న శిశువులు, వృద్ధులు, అత్యవసర చికిత్స పొందుతున్న వారు ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ లోపాలు, పరికరాల పేలుళ్ల వంటి ఘటనలకు బలవుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్రలోని అమరావతి జిల్లా ఆస్పత్రిలో సోమవారం వేకువజామున నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో వెంటిలేటర్ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృత్యువాత పడటం, మరో శిశువు ప్రాణాపాయస్థితిలో ఉండటం అత్యంత విషాదకరం. మూడు విభాగాల్లో ఉన్న ఆ యూనిట్‌లో 39 మంది శిశువులు చికిత్స పొందుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మిగిలిన శిశువులను సురక్షి తంగా బయటకు తీసుకురావడం ఉపశమనకరమైన అంశమే అయినా, ముగ్గురు పసికందుల ప్రాణాలు తిరిగి రావు. వారి తల్లిదండ్రులకు మిగిలింది జీవితాంతం మానని గాయం మాత్రమే. ఇలాంటి ఘటనలను కేవలం ప్రమాదాలుగా పేర్కొని చేతులు దులుపుకోవడం సమంజసం కాదు. ప్రమా దం అనేది ఊహించని, నివారించలేని ఘటన అయితేనే ఆ పదానికి అర్థం ఉంటుంది. కానీ ముందస్తు జాగ్రత్తలతో, క్రమబద్ధమైన తనిఖీలతో, సక్రమమైన నిర్వహణతో నివారించగల ప్రమాదం జరిగితే దానిని కేవలం ప్రమాదంగా పరిగణించలేం. ముఖ్యంగా ఆస్పత్రుల విషయంలో ఈ ప్రశ్న మరింత తీవ్రంగా నిలుస్తుంది. నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందేవారు సాధారణ రోగులు కాదు. నెలలు నిండక ముందే పుట్టిన శిశువులు, తక్కువ బరువుతో జన్మించిన పిల్లలు, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు, అత్యంత క్లిష్టమైన ఆరోగ్యపరిస్థితుల్లో ఉన్నవారే అక్కడ ఉంటారు. వారికి ప్రతి క్షణం వైద్య పరికరాల సహాయం అవసరం. అలాంటి ప్రాంతంలో విద్యుత్ వ్యవస్థ, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరా, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు అన్నీ నిరంతరం పనిచేసే స్థితిలో ఉండాలి. ఏచిన్న లోపమైనా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే ఆస్పత్రుల్లో భద్రత అనేది అదనపు సౌకర్యం కాదు, అది చికిత్సలో అంతర్భాగం. వైద్యుడు ఎంత నైపుణ్యం కలిగి ఉన్నా, నర్సింగ్ సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నా, ఆస్పత్రి భవనం, విద్యుత్ వ్యవస్థ, అగ్నిమాపక ఏర్పాట్లు, వైద్య పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే మొత్తం వైద్యవ్యవస్థే ప్రమాదంలో పడుతుంది. మన దేశంలో ఆస్పత్రుల నిర్వహణ, అగ్నిప్రమాదాల నివారణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పలు నిబంధనలు ఉన్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు సంబంధించిన చట్టాలు, నేషనల్ బిల్డింగ్ కోడ్, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, విద్యుత్ భద్రతా నియమాలు వంటి వ్యవస్థలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. స్థానిక అగ్నిమాపక విభాగాల తనిఖీలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, ఫైర్ అలారాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి



ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే సమస్యనిబంధనలు లేకపోవడంలో మాత్రమే లేదు. నిబంధనలు అమలవుతున్నాయా? అన్నదే అసలు ప్రశ్న. చాలా సందర్భాల్లో భద్రతా ధ్రువపత్రాలు తీసుకోవడం ఒకసారి జరిగే అధికారిక ప్రక్రియగా మారిపోతోంది. ఆస్పత్రి ప్రారంభానికి ముందు తనిఖీజరిగినా, ఆతర్వాత పరికరాల నిర్వహణ ఎలాఉంది? విద్యుత్ వైర్ల పరిస్థితి ఏమిటి? ఫైర్ అలారంపనిచేస్తుందా? ఆక్సిజన్ లైన్లలో లీకేజీ ఉందా? వెంటిలేటర్లు, మానిటర్లు వంటి పరికరాలకు నిర్ణీత వ్యవధిలో సర్వీసింగ్ జరుగుతోందా? అత్యవసర పరిస్థితిలో రోగులను తరలించేందుకు సిబ్బందికి శిక్షణ ఉందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు నిరంతరం పరిశీలించాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పాత భవనాలు, అధిక రోగుల సంఖ్య, పరిమిత వనరులు, సిబ్బంది కొరత వంటి సమస్యలు ఉంటాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో మరో రకమైన సమస్యలు కనిపిస్తాయి. అధిక రద్దీ, వాణిజ్య ఒత్తిళ్లు, భవన సామర్థ్యానికి మించి సదుపాయాల ఏర్పాటు, నిర్వహణపై ఖర్చు తగ్గించే ప్రయత్నాలు వంటి అంశాలు భద్రతను ప్రభావితం చేసే అవకాశంఉంది. అందువల్ల ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా ప్రతి ఆస్పత్రికి ఒకే స్థాయి భద్రతా ప్రమాణాలు వర్తించాలి. ఆస్పత్రుల్లో జరిగే అగ్నిప్రమాదాలు ఈ సమస్య తీవ్రతను పదేపదే గుర్తు చేస్తున్నాయి. ఒక భవనంలో అగ్ని చెలరేగినప్పుడు సాధారణ కార్యాలయంలో ఉన్న వ్యక్తి పరుగెత్తి బయటకు రావచ్చు. కానీ ఐసీయూలోని రోగి, వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తి, ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న రోగి లేదా ఇంక్యుబేటర్‌లో ఉన్న నవజాత శిశువు అలా చేయలేరు. వారి ప్రాణాలు పూర్తిగా ఆస్పత్రి వ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. అందుకే ఆస్పత్రుల్లో భద్రతా ప్రమాణాలు ఇతర భవనాల కంటే మరింత కఠినంగా ఉండాలి. ఇంకో ముఖ్యమైన అంశం ఫైర్ ఆడిట్. ఫైర్ సేఫ్టీ పరికరాలు గోడలకు అమర్చినంత మాత్రాన భద్రత ఏర్పడదు. అవి పనిచేస్తున్నాయా లేదా అన్నది నిరంతరం పరీక్షి ంచాలి. ఫైర్ డ్రిల్స్ నిర్వహించాలి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎలాంటి వస్తువులతోనూ మూసుకుపోకుండా చూడాలి. ఆస్పత్రి సిబ్బందికి అగ్నిప్రమా దం సంభవించినప్పుడు ఎవరు ఏ బాధ్యత తీసుకోవాలో ముందుగానే స్పష్టత ఉండాలి. ముఖ్యంగా ఎస్ఎన్‌సియు, ఎన్ఐసియు, ఐసియు ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ కేంద్రాలు వంటి అత్యంత సున్నితమైన విభాగాలకు ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్ ఉండాలి. వైద్య పరికరాల నిర్వహణ కూడా అంతే కీలకం. వెంటిలేటర్ వంటి ప్రాణాధార పరి కరాల్లో చిన్న సాంకేతిక లోపం కూడా తీవ్రమైన పరిణామా లకు దారితీయవచ్చు. పరికరాల కొనుగోలు సమయంలో నాణ్యతను పరిశీలించడంతో పాటు, వాటి కాలానుగుణ నిర్వహణ, సర్వీసింగ్, ఎలక్ట్రికల్ సేఫ్టీ టెస్టులు, తయారీదా రుల మార్గదర్శకాల అమలు వంటి అంశాలను కచ్చితంగా పర్యవేక్షి ంచాలి. పరికరం పనిచేస్తోంది కాబట్టిసురక్షి తంగానే ఉందని భావించడం ప్రమాదకరం. అయితే ప్రతి విషాదం తర్వాత విచారణ కమిటీ వేయడం, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం మాత్రమే పరిష్కారం కాదు. విషాదం జరగకముందే వ్యవస్థ మేల్కొనాలి. ఒక ఆస్పత్రిలో ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే తనిఖీలు చేయడం కంటే, దేశవ్యాప్తంగా ఆస్పత్రుల భద్రతపై నిరంతర ఆడిట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరం. తనిఖీలను ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించాలి. లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దేందుకు నిర్దిష్ట గడువు ఇవ్వాలి. తీవ్రమైన భద్రతా లోపాలున్న ఆస్పత్రులపై కఠినచర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆస్పత్రులభద్రతను కేవలంయాజమాన్యాల బాధ్యతగా చూడటం కూడా సరైందికాదు. రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, అగ్నిమాపక శాఖలు, విద్యుత్ శాఖలు, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈబాధ్యతకు భద్రతే పునాది. వైద్యంఅందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే

# గ్రామాలలో అదుపులేని మద్యం విక్రయాలు

కామిడి సతీష్ రెడ్డి


రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో, పట్టణాలలో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు మద్యాన్ని విక్రయిస్తున్నాయి. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతూవున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగు తున్నాయి. పల్లెలు, పట్టణాలనే తేడాలేకుండా ఏరులై పారుతున్న అన్నీతెలిసినా అటువైపు కన్నెత్తిచూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపణలున్నాయి. అన్ని జిల్లాలలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. కిరాణాదుకాణం నుంచి మొదలుకొని నివాస గృహాలు, పాన్ షాపులు, కల్లు కాంపౌండ్‌ల సమీపంలో మద్యం ఏరులై పారుతోంది. భవననిర్మాణ కార్మికులు, కూలీలు, హోటల్‌లు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్‌లుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ, కాఫీలకు బదులుగా మద్యాన్ని తాగుతూ ఎక్కడపడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయం పూట వాహనాలలో తీసుకువచ్చి, ఆ ప్రాంతంలోనే ఓ కల్లు కాంపౌండ్ పరిసరాలలో పలువురు పాన్‌షాపులు ఏర్పాటుచేసి అందులో బెల్టుదుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ప్రభుత్వం ఓవైపు స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మరోవైపు బెల్టు దుకాణాలు పల్లెలు, పట్టణ ప్రజలను మత్తులో ముంచుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. లిక్కర్ డాన్లు వివిధ జిల్లాల్లో కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంతఅమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణప్రాంతాలకే పరిమితమైన ఈదందా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టుదుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామనిఅధికారులు ప్రకటిస్తుంటే మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టుదుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే గ్రామాల్లో బెల్టుదుకాణాలు జోరందుకున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఒక్కో గ్రామంలో పదులసంఖ్యలోనే మద్యం షాపులుకొనసాగుతున్నాయి. వివిధ మండలంలలోని కొన్ని గ్రామంలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్‌పీకంటే రూ.50నుంచిరూ.100 వరకు ఎక్కువకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈబెల్టు దందాకు అడ్డుకట్టపడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనయినా ప్రభుత్వం, సంబంధిత అధికారులు దృష్టి సారించాలి. బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి. ●

# విద్యార్థుల శ్రమకు చట్టబద్ధ రక్షణ కవచం!



ఆచార్య దారపురెడ్డి సూర్యచంద్రరావు

దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య ప్రవేశాలు, వివిధ పోటీ పరీక్షల కోసం అపారమైన శ్రమతో సిద్ధమవుతుంటారు. వారి ఆశలు, ఆశయాలు, భవిష్యత్తు అంతా ఈ పరీక్షల ఫలితాలపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ప్రశ్నపత్రాల లీకేజీలు, సంఘటిత పరీక్షా అక్రమాలు, డిజిటల్ మోసాలు తరచూ వెలుగుచూడడం వల్ల ప్రతిభకు బదులుగా అక్రమాలకు అవకాశం లభిస్తోందనే ఆందోళన దేశవ్యాప్తంగా వ్యక్తమైంది. ముఖ్యంగా నీట్ యూజీ వంటి జాతీయస్థాయి పరీక్షల చుట్టూ ఏర్పడిన వివాదాలు విద్యార్థులలోనే కాక సమాజంలో కూడా పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈనేపథ్యంలో విద్యార్థుల శ్రమను రక్షి స్తూ, పరీక్షల విశ్వసనీయతను పునరుద్ధ రించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం2026 ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. వాస్తవానికి, 2024లో కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్టు అమల్లోకి తీసుకొచ్చింది. యూపీఎస్సీ ఎస్ఎస్సీ, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డులు, ఐబీపీఎస్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వంటి కేంద్ర సంస్థలు నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను అరికట్టడమే ఆ చట్టం లక్ష్యం. అయితే సాంకే తిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు, ప్రశ్నపత్రాల డిజిటల్ లీకేజీలు, అంతర్రాష్ట్ర స్థాయిలో పని చేసే ముఠాల కార్యకలాపాలు పెరగడంతో 2024 చట్టంలో ని నిబంధనలు సరిపోవని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే మరింత కఠినమైన నిబంధనలతో 2026సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఈ సవరణ చట్టం పరిధి కూడా విస్తృతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు వాటి అనుబంధ సంస్థలు నిర్వహించే అన్ని రకాల పబ్లిక్ పరీక్షలకు ఇది వర్తిస్తుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ చట్టాన్ని నమూనాగా స్వీకరించి తమ రాష్ట్రాల్లో అమలు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ముఖ్యంగా నిజాయితీగా పరీక్షలు రాసే సాధారణ విద్యార్థులను ఈ చట్టం నేరస్థులుగా పరిగణించదు. పరీక్షావ్యవస్థను దెబ్బతీసే లీకేజీ ముఠాలు, అక్రమాలకు పాల్పడే సంస్థలు, కోచింగ్ సిండికేట్లు, ఇతర వ్యవస్థీకృత నేరగాళ్లపైనే దీని దృష్టి కేంద్రీకృతమైంది. ఈ చట్టంలో అత్యంత ముఖ్యమైన అంశం శిక్షలను గణనీయంగా కఠినతరం చేయడం. గతచట్టంలో వ్యక్తిగత అక్రమాలకు 3నుండి 5సంవత్సరాల వరకు జైలు శిక్ష,



రూ.10 లక్షల వరకు జరిమానా ఉండగా, ఇప్పుడు 5 నుండి 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతోపాటు రూ.50 లక్షల వరకు జరిమానా విధించేలా నిబంధనలు మార్చారు. సంఘటిత నేరాలకు పాల్పడే ముఠాలపై కనీసం 7 నుండి 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం కల్పించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్లు లేదా డిజిటల్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడితే రూ.5కోట్లవరకు జరిమానా విధించడంతోపాటు ఎనిమిదేళ్లపాటు పరీక్షలనిర్వహణ నుంచి నిషేధించవచ్చు. పరీక్ష నిర్వహణకు అయిన మొత్తం వ్యయాన్ని కూడా వారి నుంచే వసూలు చేసే నిబంధనను చేర్చడం ఈచట్టం ప్రత్యేకత. శిక్షలను పెంచడమేకాకుండా, విచారణ ప్రక్రియను వేగవంతం చేయడంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసే అవకాశం కల్పించారు. నేరం నమోదైన రెండు నెలల్లోపు దర్యాప్తు పూర్తిచేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి. అనంతరం మూడు నెలల్లో కోర్టు తీర్పు ఇవ్వాలని సమయపరిమితి నిర్ణయించారు. అంటే మొత్తం ఐదు నెలల్లోనే కేసు విచారణ పూర్తయ్యేలా చట్టం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్రాష్ట్ర స్థాయిలో పనిచేసే పేపర్ లీకేజీ ముఠాలను అణచివేయడా నికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు. అక్రమాలకు పాల్పడిన సంస్థలు లేదా వ్యక్తుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈచట్టం కల్పించడం గమనార్హం. ఈ నూతన చట్టం వల్లఎక్కువగా లాభపడేది నిజాయితీగా కష్టపడి చదివేవిద్యా ర్థులే. కఠినమైన శిక్షలు, భారీ జరిమానాలు అక్రమాలకు పాల్పడే ముఠాలకు గట్టి హెచ్చరికగా నిలుస్తాయి. వేగవంత మైన విచారణవల్ల పరీక్షల ఫలితాలు సంవత్సరాల తరబడి అనిశ్చితిలో ఉండే పరిస్థితి తగ్గుతుంది. పారదర్శకత పెరగ డంద్వారా విద్యా, ఉద్యోగ నియామక వ్యవస్థలపై యువత లో తిరిగి విశ్వాసం పెరుగుతుంది. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన డిజిటల్ సంస్థలు, సాంకేతిక సేవల సంస్థలు కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే చట్టం తీసుకురావడం ఒక్కటే సమస్యకు సంపూర్ణ పరిష్కారంకాదు. దీని సమర్థవంతమైన అమలే విజయాన్ని నిర్ణయిస్తుంది. బ్లూటూత్ పరికరాలు, హ్యాకింగ్, ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ వంటి అత్యాధునిక సైబర్ నేరాలను తక్కువ సమయంలో దర్యాప్తు చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు సమర్థంగా పనిచేయాలంటే తగిన సంఖ్యలో న్యాయమూర్తులు, సిబ్బంది, మౌలిక వసతులు అందుబాటులో ఉండాలి. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల పోలీసువ్యవస్థల మధ్య సమన్వయం బలపడాల్సిన అవసరం కూడాఉంది. ముందుచూపుతో వ్యవహరించాలంటే కేవలం శిక్షలను కఠినతరం చేయడం సరిపోదు. ప్రశ్నపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనంవరకు అత్యున్నత స్థాయి సైబర్ భద్రతా ప్రమాణాలను అమలు చేయాలి. పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ, కృత్రిమమేధ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను విస్తృతంగా వినియోగించాలి. పరీక్షా అక్రమాలపై ముందస్తు సమాచారం అందించే విజిల్ బ్లోయర్లకు చట్టబద్ధ రక్షణ కల్పించడం కూడా అంతే అవసరం. మొత్తంగా చూస్తే, పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం 2026 కేవలం ఒకశిక్షా చట్టం మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల శ్రమకు, ప్రతిభకు, భవిష్యత్తుకు ప్రభుత్వం ఇచ్చిన చట్టబద్ధమైన భరోసా. పరీక్షలలో పారదర్శకతను పెంపొందించడం,

3-9Pg5exBPGOL:3-9Pg5exBPGOL.qxd 9/2/2026 11:55 PM Page 1



# ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు



## - ఎన్‌సిఒ కీలక ప్రకటన - షాంఘై సహకార సదస్సులో

## 'బిష్కెక్ డిక్లరేషన్'కు ఆమోదం - రాజకీయ దౌత్యమే పరిష్కార మార్గం :భారత్

**బిష్కెక్, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయదౌత్య పరిష్కారమే మార్గమని తన వైఖరిని కొనసాగించింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు. ఎస్‌సిఒ వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది. ఎస్‌సిఒ సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోడీ, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోడీ పునరుద్ఘాటించారు. మొత్తంగా బిష్కెక్ ఎస్‌సిఒ సదస్సు.. భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, రష్యాచైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా

## భారత్‌ను హిందూదేశంగా ప్రకటించాలి

### పద్మభూషణ్ గ్రహీత సాధ్వి రితంబర

**పూరీ, సెప్టెంబరు 2:** భారత్ సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు, జీవన విధానం పరంగా ఇప్పటికే హిందూ దేశంగా ఉందని పద్మభూషణ్ అవార్డు గ్రహీత సాధ్వి రితంభర అన్నారు. రాజకీయంగానూ భారత్‌ను హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పూరీలో బుధవారం శ్రీ జగన్నాథుడిని దర్శించుకున్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పూరీలోని బాలియాపండాలోని సెవెన్ హిల్స్‌లో ఏడు రోజుల పాటు భాగవత కథ నిర్వహించేందుకు సాధ్వి రితంభర వచ్చారు. ఈ సందర్భంగా హిందూ రాష్ట్రం డిమాండ్‌పై జరుగుతున్న రాజకీయ చర్చపై ఆమె స్పందించారు. భారతదేశ మెజారిటీ ప్రజల ఆలోచనల్లో "వసుధైవ కుటుంబకం" భావన ఉందన్నారు. ప్రపంచమంతా ఒకే కుటుంబమనే ఈ సిద్ధాంతాన్ని రాజకీయ పార్టీలు ప్రపంచానికి పరిచయం చేయాలని చెప్పారు. సనాతన ధర్మంలోని ప్రాథమిక సిద్ధాంతాలను ప్రోత్సహించడం ద్వారా "వసుధైవ కుటుంబకం సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించవచ్చని సాధ్వి రితంభర అన్నారు. భారతీయ సంప్రదాయాలు, ఆచారాలు, సామూహిక చైతన్యంలో హిందూ దేశ భావన ఇప్పటికే ఉందని చెప్పారు. భారత రాజ్యాంగంలో శ్రీరామచంద్రుడి ప్రస్తావన నుంచి "సత్యమేవ జయతే వరకు దేశ సాంస్కృతిక భావజాలం కనిపిస్తోందని ఆమె అన్నారు. హిందువుల సంక్షేమమే భారత సంక్షేమమని వ్యాఖ్యానించారు. భావాలు, ప్రవర్తన, జీవన విధానం పరంగా భారత్ హిందూ దేశంగానే ఉందని.. రాజకీయంగా కూడా హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆవుల సంరక్షణపైనా ఆమె మాట్లాడారు. గోవధ, మహిళలపై హింస, గర్భంలోని ఆడ శిశువుల హత్య జరిగే చోట శాంతి, సంతోషం ఉండవని అన్నారు. ప్రభుత్వాలు ఇతర మార్గాల్లో ఆదాయం పొందవచ్చని.. గోమాంసం విక్రయాల ద్వారా ఆదాయం పొందడం తీవ్రమైన పాపమని వ్యాఖ్యానించారు. జగన్నాథుడి దర్శనం తనకు ఎంతో భావోద్వేగ అనుభూతిని ఇచ్చిందని సాధ్వి రితంభర తెలిపారు. పూరీ సమన్వయానికి ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్రమని ఆమె పేర్కొన్నారు.

## బర్త్‌రైట్ సిటిజెన్‌షిప్‌కు ట్రంప్ చెక్

# నిబంధనలు మరింత కఠినం



**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే ఆటోమేటిక్ పౌరసత్వం విషయంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో సంచలన నిర్ణయానికి తెరదీస్తోంది. అమెరికాలో జన్మించిన చిన్నారులకు పాస్‌పోర్ట్ కావాలంటే ఇకపై కేవలం వారి బర్త్ సర్టిఫికేట్ మాత్రమే సరిపోదు. దరఖాస్తు చేసుకునే సమయంలో తల్లిదండ్రులు కూడా తమ పౌరసత్వాన్ని లేదా అధికారిక ఇమ్మిగ్రేషన్ హోదాను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందనే ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ సిద్ధం చేస్తోంది. కేవలం పిల్లలకు అమెరికా పౌరసత్వం సంపాదించడం కోసమే చాలామంది విదేశీయులు గర్భవతిగా ఉన్న సమయంలో పర్యాటక వీసాలపై యూఎస్ వస్తుంటారు. దీనిని అరికట్టడానికే ట్రంప్ ప్రభుత్వం గతనెల6న ఒక ప్రత్యేక కార్య నిర్వాహక ఉత్తర్వును జారీ చేసింది. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేయడంలో భాగంగానే స్టేట్ డిపార్ట్‌మెంట్ కొత్త రూల్స్ రూపకల్పన చేస్తోంది. అమెరికన్ పౌరసత్వానికి ఉన్న విలువను కాపాడటానికే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ తేల్చి చెప్పారు. పిల్లలకు పాస్‌పోర్ట్ అప్లై చేసేటప్పుడు తల్లిదండ్రులు తాము అమెరికన్ పౌరులమని నిరూపించుకోవడానికి చెల్లుబాటు అయ్యే యూఎస్ పాస్‌పోర్ట్ లేదా బర్త్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ తల్లిదండ్రులు విదేశీయులైతే తమ ఇమ్మిగ్రేషన్ హోదాను స్పష్టం చేసే ఐ94 ఫారం లేదా గ్రీన్ కార్డ్ వంటి కీలక పత్రాలను చూపించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానంలో పిల్లల బర్త్ సర్టిఫికేట్, తల్లిదండ్రుల ఫోటో ఐడీ మాత్రమే అడుగుతున్నారు తప్ప, తల్లిదండ్రుల పౌరసత్వానికి సంబంధించిన ప్రత్యేక ఆధారాలు అడగడం లేదు. పుట్టుకతో వచ్చే పౌరసత్వాన్ని రద్దు చేసేందుకు ట్రంప్ గతంలో తెచ్చిన ఆదేశాలను అమెరికా సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. దీంతో ఈసారి విదేశీ దౌత్యవేత్తలు, మోసపూరిత మార్గాల్లో పౌరసత్వం పొందేందుకు వచ్చినవారు, లేదా బర్త్ టూరిజం ద్వారా వచ్చిన వారి పిల్లలకు మాత్రమే పౌరసత్వాన్ని పరిమితం చేస్తూ కొత్త ఉత్తర్వులను తీసుకొచ్చారు. అయితే ఈ కొత్త ఉత్తర్వులపైనా ఇప్పటికే అమెరికా కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. మేరీ ల్యాండ్‌లోని ఫెడరల్ జడ్జి ముందు ఈ కేసుకు సంబంధించి విచారణ జరుగుతుండగా, ప్రభుత్వం ఇంకా అధికారికంగా నోటిఫికేషన్ ఇవ్వలేదు కాబట్టి ఇప్పటికిప్పుడు స్టే ఇవ్వలేమని న్యాయశాఖ లాయర్లు వాదిస్తున్నారు.



## రామ్ మందిర్ సిఇఒగా మాజీ ఐఎఎఫ్ అధికారి జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబరు 2:** అయోధ్యలోని రామ్ మందిర్‌కు తొలి పూర్తికాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా మాజీ భారత వైమానిక దళ (ఐఏఎఫ్) అధికారి జితేంద్ర మిశ్రా నియమితులయ్యారు. మొత్తం 5,585 దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో మిశ్రాను సీఈఓగా ఎంపిక చేశారు. ఆలయ విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఎనిమిది మంది అరెస్టు కావడం, రామ్ మందిర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేయడం వంటి పరిణామాల అనంతరం అయోధ్యలో ట్రస్ట్ సమావేశమైంది. ఈ సమావేశంలోనే సీఈఓ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మూడు ట్రస్టీ పదవులను భర్తీ చేసే అంశంపైనా చర్చించారు. ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్, స్వామి కమలనయన్ దాస్, తాత్కాలిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ మోహన్, ట్రస్టీ మహంత్ దినేంద్ర దాస్, కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ట్రస్ట్ మత వ్యవహారాల కమిటీలో సభ్యుడైన స్వామి కమలనయన్ దాస్ సమావేశానికి ముందు మాట్లాడుతూ ఆలయ కార్యకలాపాలు సజావుగా కొనసాగడమే తన ప్రధాన ప్రాధాన్యత అని తెలిపారు. ట్రస్ట్ డీడ్‌లో సవరణలు చేయడం, మీడియా ప్రతినిధిని నియమించడం, ఇతర పరిపాలనా అంశాలపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ట్రస్ట్ అధ్యక్షుడి నివాసంలో ఈ సమావేశం జరిగింది.

## భారత్ అభివృద్ధి ఇతర దేశాలకు పాఠం!

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్‌బంగా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు మరో దేశానికి పాఠంగా మారే స్థాయికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా అన్నారు. భారత్ సాధించిన అనుభవాలను ఇతర దేశాలతో పంచుకునే అవకాశాలు పెరిగాయని చెప్పారు. జీ20 ఆర్థిక మంత్రుల సమావేశం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో దేశ ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో భారత్ పొందే స్థానం కూడా కీలకమని బంగా చెప్పారు. పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రభావాన్ని పెంచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు ఏర్పడిన డిజిటల్ వ్యవస్థను ఇతర దేశాలు అధ్యయనం చేయవచ్చని చెప్పారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగం కూడా ప్రపంచానికి ఉపయోగపడే మరో నమూనా అని అన్నారు. తాను ఇటీవల ఉత్తరప్రదేశ్లో పర్యటించినప్పుడు చిన్న రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తున్న విధానాన్ని చూశానని బంగా తెలిపారు. టెక్నాలజీ సాయంతో ఈ సేవలను పెద్ద సంఖ్యలో రైతులకు చేరువ చేయడం మంచి ప్రయత్నమని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిజిటల్ వ్యవస్థలతో ప్రాంతీయ ఆసుపత్రులు, వైద్యులతో అనుసంధానించవచ్చని ఆయన వివరించారు. మౌలిక వసతులు, విద్య, నైపుణ్యాలు, ఆరోగ్యం, నియంత్రణ సంస్కరణలు, ప్రైవేటు పెట్టుబడుల సమీకరణ వంటి రంగాల్లో భారత్తో ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తోందన్నారు.

## అమెరికాలో శాశ్వత నివాసానికి 179 యేళ్ల నిరీక్షణ




**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో ఉద్యోగం చేస్తూ శాశ్వత నివాసం పొందాలనుకునే భారతీయ నిపుణులకు ఎదురుచూపులు మరింత పెరిగాయి. గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసే కొందరు భారతీయులు 179 ఏళ్ల వరకు వేచి చూడాల్సి రావచ్చని "నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ తాజా అంచనా వెల్లడించింది. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో ఇతర దేశాల వారితో పోలిస్తే భారతీయులకే అత్యంత సుదీర్ఘ నిరీక్షణ ఉంటోందని తెలిపింది. డిసెంబరు 2025 నాటికి ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రేషన్ పెండింగ్ దరఖాస్తులు 12 లక్షలు దాటాయి. వీటిలో దాదాపు 10 లక్షల మంది భారతీయులే ఉన్నారు. అంటే మొత్తం పెండింగ్ దరఖాస్తుల్లో భారతీయుల వాటా 79 శాతంగా ఉంది. జనవరి 2026 లేదా ఆ తర్వాత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తు లేదా ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రెంట్ పిటిషన్ దాఖలు చేసిన భారతీయులకు ఈబీ2 కేటగిరీలో గ్రీన్‌కార్డ్ రావడానికి 179 ఏళ్లు, ఈబీ3లో 38 ఏళ్లు, ఈబీ1లో 5 ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఎన్ఎఫ్ఏపీ పేర్కొంది. అమెరికా చట్టాల ప్రకారం ప్రతి ఏడాది ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డులకు సుమారు 1.40 లక్షల పరిమితి ఉంది. ఇందులో ఉద్యోగితో పాటు అతడి కుటుంబ సభ్యులకూ గ్రీన్ కార్డులు ఉంటాయి. మరోవైపు దేశాల వారీగా కూడా కోటా పరిమితులు ఉన్నాయి. జనాభా భారీగా ఉన్న భారత్ వంటి దేశాలకు చిన్న దేశాలతో సమానంగా పరిమిత సంఖ్యలో గ్రీన్‌కార్డులు లభిస్తుండటంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. చైనాకు చెందిన ఈబీ2 దరఖాస్తుదారులకు సుమారు 25 ఏళ్ల నిరీక్షణ ఉండొచ్చని ఎన్ఎఫ్ఏపీ అంచనా వేసింది. చైనా ఈబీ3 దరఖాస్తుదారులకు దాదాపు 7 ఏళ్ల సమయం పడొచ్చని తెలిపింది. భారతీయుల ఈబీ2 క్యూ ఎలా పెరిగిందో గత గణాంకాలు కూడా చెబుతున్నాయి.

2016లో 47,601 మంది భారతీయుల ఈబీ 2 పిటిషన్లను యూఎస్‌సీఐఎస్ క్లియర్ చేసింది. కుటుంబ సభ్యులతో కలిపి ఇది దాదాపు 98,594 మందికి సమానం. అయితే ఆ ఏడాది కేవలం 4,407 మంది భారతీయులకే ఈబీ2 శాశ్వత నివాసం లభించింది.



## నేపాల్‌లో వరద బాధితులకు సోనూసూద్ సాయం

### వరద ఉపద్రవాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన బాలీవుడ్ నటుడు


**ముంబయి, సెప్టెంబరు 2:** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ నేపాల్ వరద బాధితలకు సహాయక సామగ్రి అందిస్తున్నారు. నేపాల్‌లో ఆయన సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. నేపాల్ వెళ్లిన నటుడు సోనూ సూద్ బుధవారం ఉదయం త్రిశూలీ బజార్‌ను సందర్శించారు. సోనూసూద్ ఛారిటీ క్లబ్ తరపున ఆయన సాయం చేస్తున్నారు. ఆగస్టు 26వ తేదీన సంభవించిన వరదల్లో త్రిశూలీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న త్రిశూలీ గ్రామం, బజార్ పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. కళ్లముందు చాలా విధ్వంసం జరిగిందని, దాని తీవ్రత మరీ అధికంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. త్రిశూలీ నదిలో బురద, బండరాళ్లతో కూడిన వరద పోటెత్తుతున్నా ఓ ఇళ్లు మాత్రం చెక్కుచెదరకుండా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ లైట్ గ్రీన్ హౌజ్‌ను ఇప్పుడు మిరాకిల్ హౌజ్‌గా పిలుస్తున్నారు. ఆ ఇంటి సమీపానికి నటుడు సోనూ సూద్ చేరుకున్నారు. వరదల సమయంలో ఆ మిరాకిల్ ఇళ్లు ఎలా సజీవంగా నిలిచిందో చూడవచ్చు అని అయన అన్నారు. ఆ ఇంట్లో ఆరుగురు పైకప్పుపై నిలుచుని ప్రాణాలు కాపాడుకున్నారు. సుమారు 9 గంటలు శ్రమించిన తర్వాత తాము త్రిశూలీ ప్రాంతానికి చేరుకున్నట్లు సోనూ సూద్ చెప్పాడు. ఇక్కడ చాలా మంది ఇండ్లు , కుటుంబాలు కోల్పోయారని, వారిని చూస్తుంటే బాధేస్తుందన్నారు. చాలా కఠినమైన ప్రదేశాలకు చేరుకుని, వీలైనంత సహాయం చేయనున్నట్లు సోనూ సూద్ చెప్పాడు.

## రష్యాపై అతిపెద్ద డ్రోన్లదాడి చేసి తీరుతాం: జెలెన్‌స్కీ

**కీవ్, సెప్టెంబరు 2:** రష్యాఉక్రెయిన్ యుద్ధం మరోసారి అత్యంత ఉద్రిక్త రూపం దాల్చింది. రష్యాపై మునుపెన్నడూ లేని రీతిలో అతిపెద్ద డ్రోన్ దాడులు చేయడానికి సిద్ధమైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఏ క్షణంలోనైనా ఈ దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రష్యా గగనతలం పౌర విమానయానానికి ఎంతమాత్రం సురక్షితం కాదని, మాస్కోలోని విమానాశ్రయాలు కూడా తమ లక్ష్యాలలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పౌర విమానాలు తమ టార్గెట్ కాదనే ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ బహిరంగ హెచ్చరిక జారీ చేశామని, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించి ఆ ప్రాంతంలో ప్రయాణాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. రష్యా స్వయంగా ప్రారంభించిన యుద్ధం వల్లే నేడు ఆ దేశానికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ చేసిన ఈ బహిరంగ హెచ్చరికలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉక్రెయిన్ వైఖరి ఉగ్రవాదుల తీరును తలపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయంగా తమపై ఎంత ఒత్తిడి వచ్చినా, ఉగ్రవాద తరహా చర్యలకు పాల్పడుతున్నవారితో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని పుతిన్ తెగేసి చెప్పారు. ఈ పరిణామాల మధ్యనే రష్యా జరిపిన విధ్వంసకర దాడుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు.

## పిఎఫ్ ట్రస్టులకు మరోసారి కార్మికశాఖ వెసులుబాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోని ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ భారీ ఊరట కల్పించింది. ఆదాయపు పన్ను చట్టం కింద గుర్తింపు పొంది, ఈపీఎఫ్ చట్టం ప్రకారం అధికారిక మినహాయింపు ఉత్తర్వులు లేని పీఎఫ్ ట్రస్టుల కోసం వన్ టైమ్ పరిష్కార పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన ట్రస్టులు తమ మినహాయింపు హోదాను క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 28వ తేదీ వరకు గడువు విధించింది. ఈ మేరకు 2026 జూన్ 29న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆదాయపు పన్ను చట్టం1961 కింద గుర్తింపు ఉండి, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్స్ అండ్ మిసిలేనియస్ ప్రావిజన్స్ (ఈపీఎఫ్ ఎంపీ) యాక్ట్ 1952లోని సెక్షన్ 17 లేదా కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (సీఓఎస్ఎస్), 2020లోని సెక్షన్ 143 కింద అధికారిక మినహాయింపు లేని పీఎఫ్ ట్రస్టులకు ఈ అమ్నెస్టీ పథకం వర్తిస్తుంది. ఇది ఒక పరివర్తన చర్యగా, ఆరు నెలల పాటు అందుబాటులో ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పథకం అమలుకు సంబంధించిన పూర్తి కార్యాచరణ మార్గదర్శకాలతో ఈపీఎఫ్ఓ 2026 జులై 11న ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ పథకం ద్వారా ట్రస్టులు తమ హోదాను గడిచిన కాలానికి కూడా వర్తించేలా క్రమబద్ధీకరించుకోవచ్చు. దీంతో పాటు కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020లో నిర్దేశించిన పలు నిబంధనల నుంచి కూడా మినహాయింపు లభిస్తుంది. ముఖ్యంగా కనీస ఉద్యోగుల సంఖ్య, కనీస కార్పస్ పరిమాణం, మూడేళ్ల పాటు నిబంధనలు పాటించాలనే షరతుల నుంచి ఉపశమనం కలుగుతుంది. క్రమబద్ధీకరణ తర్వాత సంబంధిత సంస్థలు మినహాయింపు పొందిన సంస్థగా లేదా మినహాయింపు లేని సంస్థగా కొనసాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ అమ్నెస్టీ పథకంపై అర్హులైన పీఎఫ్ ట్రస్టులకు అవగాహన కల్పించేందుకు ఈపీఎఫ్ఓ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) వంటి వృత్తిపరమైన సంస్థల సహకారాన్ని తీసుకుంటోంది. సంస్థల చట్టబద్ధమైన, ఆదాయపు పన్ను ఆడిట్‌లు నిర్వహించే చార్టర్డ్ అకౌంటెంట్లు అర్హులైన ట్రస్టులను సులభంగా గుర్తించగలరని ఈపీఎఫ్ఓ భావిస్తోంది. పథకం వివరాలను తెలియజేసి, అర్హులైన ట్రస్టులు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు.



## మేధస్సుతోనే ఐదునిమిషాల్లో 120 దేశాల టైమ్ లెక్కింపు!

### ప్రపంచ రికార్డుసాధించిన అమ్మాదాబాద్ యువకుడు

**అమ్మాదాబాద్, సెప్టెంబరు 2:** నగరానికి చెందిన 21 ఏళ్ల విద్యార్థి యశ్ హేమంగ్ బక్షీ అసాధారణ మేధోసంపత్తితో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం, చార్ట్ లేదా ఇతర సహాయం లేకుండా కేవలం తన మెదడుతోనే 120 దేశాల స్థానిక సమయాన్ని కేవలం 5 నిమిషాల 14 సెకన్లలో లెక్కించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అరగంట, 45 నిమిషాల తేడాలున్న సంక్లిష్టమైన టైమ్ జోన్‌లను సైతం పరిగణనలోకి తీసుకుని ఈ ఘనత సాధించడం విశేషం. ఆహ్వానితులు, రికార్డు అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్ యూనియన్ ప్రతినిధి షరీఫా హనీఫా ఈ రికార్డును అధికారికంగా ప్రకటించారు. ఇంతకుముందు కూడా యశ్ తన పేరు మీద రికార్డులు నెలకొల్పాడు. భారత కాలమానం ఆధారంగా 101 దేశాల స్థానిక సమయాన్ని 14 నిమిషాల 42 సెకన్లలో లెక్కించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఇప్పుడు ఆ రికార్డును తానే అధిగమించి 120 దేశాల సమయాన్ని కేవలం 5.14 నిమిషాల్లో లెక్కించి సరికొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించాడు. యశ్ ఈ ఘనత సాధించడం వెనుక అతని గురువు కమలేష్ సుర్తి మార్గదర్శకత్వం ఎంతగానో ఉంది. విద్యార్థులలోని సహజ ప్రతిభను గుర్తించి, బట్టీ పద్ధతులపై కాకుండా దానికే పదునుపెట్టడంపై ఆయన దృష్టి సారిస్తారు. ఆయన శిక్షణలో ఎందరో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ సామర్థ్యాన్ని ప్రసాదించిన భగవంతునికి కృతజ్ఞతలు.

# సంక్షిప్త వార్తలు

## సిక్కింలో 40 ప్రమాదకర సరస్సులు గుర్తించిన సర్కారు



**లేహ్, సెప్టెంబరు 2:** పొరుగు దేశం నేపాల్‌లో హిమ సరస్సుల ఆకస్మిక ఉప్పెన సృష్టించిన పెను విషాదం నేపథ్యంలో సిక్కిం రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న 40 హిమ సరస్సులను జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం గుర్తించింది. వీటిలో ఏడు సరస్సులను అత్యంత ప్రమాదకర జాబితాలో చేర్చారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం హైఅలర్ట్ ప్రకటించి, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించింది. ఈ ప్రమాదకర సరస్సులలో కొన్ని సముద్ర మట్టానికి సుమారు 17వేల అడుగుల ఎత్తులో ఉన్నాయి.

## రైతులపై కేసులన్నీ ఎత్తివేసిన విజయ్ ప్రభుత్వం

**చెన్నై, సెప్టెంబరు 2:** తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. 2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు.

## పరస్పరం ఢీకొన్న వాణిజ్యనౌకలు



**ఇస్తాంబుల్, సెప్టెంబరు 2:** టర్కీలోని ఇస్తాంబుల్ తీరం మార్మరా సముద్రంలో ఘోర నౌకా ప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో టర్కీ పతాకంతో ప్రయాణిస్తున్న రెండు వాణిజ్య నౌకలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక నౌకకు చెందిన 10 మంది సిబ్బందితో సంబంధాలు తెగిపోవడంతో వారి ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్ బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

## థాయ్‌లాండ్ వీసా నిబంధనల్లో మార్పులు

**బ్యాంకాక్, సెప్టెంబరు 2:** థాయ్‌లాండ్ వీసా రహిత ప్రవేశ నిబంధనలను సవరించింది. 2026 సెప్టెంబర్ 15 నుంచి భారతీయ పర్యాటకులకు వీసా లేకుండా థాయ్‌లాండ్‌లో ఉండే గరిష్ఠ వ్యవధిని 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గిస్తోంది. కానీ భారత పాస్‌పోర్ట్‌దారులకు వీసా రహిత ప్రవేశ సౌకర్యాన్ని పూర్తిగా రద్దు చేయలేదు. గతంలో ప్రతిపాదించినట్లుగా భారత్‌ను చెల్లింపు వీసా ఆన్ అరైవల్ విధానంలోకి మార్చకుండా, 30 రోజుల వీసా మినహాయింపును కొనసాగించింది. ఈ సవరించిన నిబంధనలను థాయ్‌లాండ్ రాయల్ గెజిట్ గతనెల 31న ప్రచురించింది. 15 రోజుల తర్వాత, అంటే ఈనెల 15 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి.

## సుశాంత్‌సింగ్ మేనేజర్ మృతిపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశం



**ముంబయి, సెప్టెంబరు 2:** అనుమానాస్పద రీతిలో మృతిచెందిన బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌కు సెలబ్రిటీ మేనేజర్‌గా పని చేసిన దిశా సాలియన్ మృతి కేసులో సీబీఐ దర్యాప్తు చేపట్టాలని ఇవాళ బాంబే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2020లో ఆమె ప్రాణాలు కోల్పోయారు. అయితే దిశా మృతి పట్ల ఆమె తండ్రి అనుమానాలు వ్యక్తం చేశారు. సారంగ్ కోత్వాల్, రంజిత్‌సిన్హా రాజా భోంస్లేతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ ఆ కేసులో ఎఫ్ఐఆర్‌ను సీబీఐ నమోదు చేస్తుందని, దిశా తండ్రి సతీశ్ సాలియన్ వాంగ్మూలం కూడా తీసుకుంటారని పేర్కొన్నది.

3-9Pg6exHMNWJQE FF:3-9Pg6exHMNWJQE FF.qxd 9/2/2026 11:50 PM Page 1



# బిసి హాస్టళ్ల రూపురేఖలు మారుస్తాం

- తాగునీరు, నిరంతర విద్యుత్ సౌకర్యాలు కల్పన
- రూ.6 కోట్లతో అన్ని హాస్టళ్లకూ శానిటరీ కిట్ల పంపిణీ
- హాస్టళ్లలో పారిశుద్ధ్యం మెరుగుకు 1,200 మందిని నియమించాం
- రాబోయే టెన్త్, ఇంటర్‌కు ఇప్పటి నుంచే ప్రణాళికలు అమలు
- విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ: మంత్రి సవిత



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిర్దేశించుకున్న 'విజన్-2047 లక్ష్యాలను చేరుకునే క్రమంలో భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం, మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బిసి హాస్టళ్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తున్నామని, ఇందుకోసం రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని తెలిపారు. బుధవారం విజయవాడ గుణదలలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సవిత శానిటేషన్ మెటీరియల్‌తో కూడిన శానిటరీ కిట్లను వర్కర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బిసి హాస్టళ్ల రూపురేఖలు మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. గతంలో బిసి సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే మరమ్మతులు చేపట్టి అవసరమైన మౌలిక వసతులను కల్పించామన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లు, విద్యుత్ అంతరాయం లేకుండా ఇన్వర్టర్లు, కిటికీలకు నెట్లు, విద్యార్థుల సౌకర్యార్థం హ్యాంగింగ్ హుక్స్ వంటి వసతులను ఏర్పాటు చేశామన్నారు. హాస్టళ్లలో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యం కల్పించామన్నారు. వసతి గృహాల్లో పారిశుధ్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సుమారు 1,100 కొత్త టాయిలెట్లను నిర్మించామని మంత్రి తెలిపారు. వాటి నిర్వహణ, పరిశుభ్రత కోసం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,200 మంది శానిటేషన్ వర్కర్లను నియమించినట్లు చెప్పారు. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. టాయిలెట్లు, వాష్‌రూమ్‌లు, ఇతర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సుమారు రూ.6 కోట్ల వ్యయంతో 11 రకాల వస్తువులతో కూడిన శానిటరీ కిట్లను ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సవిత తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వంటి ప్రత్యేక సేవలను కూడా అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా హాస్టళ్లను 1స్టార్ నుంచి 5స్టార్ వరకు విభజించి, నెల, మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, వార్షికంగా అవసరమైన శానిటేషన్ సామగ్రిని అందించే విధానాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**విద్యార్థులకు ప్రత్యేక తరగతులు:**

హాస్టల్ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనకు ఇప్పటినుంచే ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక కోచింగ్ తరగతులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. వసతి గృహాలకు అవసరమైన కొత్త వంట సామగ్రిని సమకూర్చడంతో పాటు, అవసరానికి అనుగుణంగా కుక్‌కమ్‌అటెండర్లు, కుక్స్, హెల్పర్లను కూడా నియమిస్తున్నామని తెలిపారు. బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఎస్. సవిత స్పష్టం చేశారు.

బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్. మల్లిఖార్జున మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని బిసి హాస్టళ్లలో తొలిసారిగా దాదాపు 1,290 మంది పారిశుధ్య కార్మికులను విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కార్మికులను కేటాయించామని చెప్పారు. హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1 నుంచి 5 స్టార్ శానిటేషన్ కిట్లను రూపొందించి, వార్షికంగా రూ.15 వేల నుంచి లక్ష రూపాయలకు పైబడిన విలువైన సామగ్రిని అందిస్తున్నట్లు వెల్లడించారు. టాయిలెట్లు, కారిడార్లు, తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతకు ఎస్వోపీలు అమలు చేస్తున్నామని, కిట్ల నిర్వహణపై వార్డెన్లకు నిబంధనలు రూపొందించినట్లు తెలిపారు. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించి విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా వారి ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని మల్లిఖార్జున పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. హాస్టల్‌లో అందుతున్న సౌకర్యాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు హాస్టల్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకును పరిశీలించి, నీరు తాగి సంతృప్తి వ్యక్తంచేశారు. విద్యార్థినులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆర్.శ్రీధర్ రెడ్డి,

## నాన్నే నా స్ఫూర్తి: వైఎస్ జగన్

**తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి దివంగత నేతకు నివాళి**



**వేంపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 17యేళ్లైనా ప్రజల గుండెల్లోనే వైఎస్ఆర్ నిలిచిపోయారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సువర్ణపాలన అందించిన దివంగత నేత డా.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా తనయుడు, వైఎస్ఆర్సీపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'నాన్నే నా స్ఫూర్తి' అంటూ భావోద్వేగమై తండ్రిని తలుచుకున్నారు. ఆ మహానేత 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి ఆయన సమాధికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తల మధ్య ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి, ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ఆయన పాలన కొనసాగిందని గుర్తు చేసుకున్నారు. సంక్షేమ, అభివృద్ధి ద్వారా పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్ నిలిచారంటూ భావోద్వేగం అయ్యారు. అనంతరం ఘాట్ ప్రాంగణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్మకూరులో నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలు

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా నిమ్మకూరులో హరికృష్ణ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ వేడుకల పురస్కరించుకుని ఎన్టీఆర్ ట్రస్ట్, కొల్లిపర లక్ష్మి ఛారిటబుల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. హరికృష్ణ 70వ జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు ఆయనకు నివాళులర్పించారు. హరికృష్ణ సినీ జీవితంలో, రాజకీయ రంగంలో తనదైన శైలితో ప్రత్యేక ముద్ర వేశారని, ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ తాను నివాళి అర్పిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. హరికృష్ణ మావయ్య జయంతి సందర్భంగా లోకేశ్ ఆయనకు నివాళి అర్పించారు. చెదరని చిరునవ్వు, ఆత్మీయత హరికృష్ణ మావయ్య సొంతమని, ఆయన నటుడిగా, ప్రజానేతగా అందరి ప్రేమాభిమానాలు పొందారని లోకేశ్ పేర్కొన్నారు.

## వీర బలిజ సభ తీర్మానాలతో
# కూటమిలో కలకలం



- సభకు హాజరైన టిడిపి, జనసేన నేతలపై ఆరా

**తిరుపతి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు నిలయమైన తిరుపతిలో ఇటీవల జరిగిన వీర బలిజ శంఖారావ సభలో 2029 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరపున జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని బలిజలు చేసిన తీర్మానం ఇప్పుడు కూటమి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తిరుపతిలో ఈ డిమాండ్ తెరపైకి రావడం జనసేనలో కొంత అసహనానికి కారణమైనట్టు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కూటమిలో టిడిపి ప్రధాన భాగస్వామిగా ఉన్న నేపథ్యంలో సిఎం అభ్యర్థిత్వంపై ఇప్పుడే సామాజిక వర్గాల పేరుతో తీర్మానాలు చేయడం భవిష్యత్‌లో కూటమి మధ్య విభేదాలకు దారితీసే అవకాశం ఉందనే అభిప్రాయం జనసేన వర్గాల్లో వ్యక్తమవుతున్నట్టు సమాచారం. జనసేనాని, డిసిఎం పవన్ కల్యాణ్ స్వయంగా పలుమార్లు తనకు ముఖ్యమంత్రి పదవిపై ఆసక్తి లేదని, కూటమి మరో 15 సంవత్సరాలు కొనసాగాలని, ప్రజలకు రాష్ట్రానికి మంచి జరగడమే ప్రధానమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్న నేపథ్యంలో ఈ తీర్మానం ప్రాధాన్యం సంతరించుకుంది.

**సిఎం అభ్యర్థిత్వంపై రెండు పార్టీలకు డిమాండ్:**

తిరపతిలో అట్టహాసంగా జరిగిన వీర బలిజ సభలో బలిజ సామాజిక వర్గ ప్రతినిధులు పలు రాజకీయ తీర్మానాలు చేయడం హాట్‌టాఫిక్‌గా మారింది.. 2029 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని తీర్మానించడంతో బాటు వైసిపి కూడా బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకుడినే సిఎం అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో బలిజ సామాజిక వర్గానికి కనీసం 15 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కోరారు. సమీకరణాలకు సంకేతంగా మారుతున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**టిడిపి, జనసేన నేతల హాజరుపై అధిష్ఠానం ఆరా?:**

తిరుపతిలో ఆదివారం జరిగిన వీర బలిజ సభకు టిడిపి జనసేనకు చెందిన పలువురు నేతలు హాజరుకావడం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. సిఎం అభ్యర్థిత్వంపై తీర్మానం జరిగిన సభలో అధికార కూటమి నేతలు పాల్గొనడంపై పార్టీ పెద్దలు ఆరా తీస్తున్నట్టు సమాచారం. నియోజకవర్గ ఇన్‌చార్జిగా కూడా అదే సామాజిక వర్గానికి చెందిన కిరణ్ రాయల్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జె.బి. శ్రీనివాస్‌ను నియమించారు. ఈ నేపథ్యంలో బలిజ సభలో జనసేన, టిడిపి నేతలు కలిసి పాల్గొనడం, రాజకీయ తీర్మానాలు చేయడం కూటమి రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఇదిలా ఉండగా వీర బలిజ సాంస్కృతిక పునర్జీవన శంఖారావం సభలో పాల్గొన్న టిడిపి నేతల వివరాలను పార్టీ అధిష్ఠానం సేకరిస్తున్నట్టు సమాచారం. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం దెబ్బతినకుండా చూడాలని టిడిపి పెద్దలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే తిరుపతిలో బలిజ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి ఉన్న నేపథ్యంలో మరిన్ని రాజకీయ డిమాండ్లు తెరపైకి రావడం కూటమి నాయకత్వానికి ఇబ్బందికరంగా మారుతుందా? అన్న చర్చ మొదలైంది. 2029 ఎన్నికలకు ఇంకా మూడేళ్ళు సమయం ఉన్నప్పటికీ సిఎం అభ్యర్థిత్వం, సామాజిక వర్గాల ప్రాతినిధ్యం, మేయర్ పదవుల పంపకం వంటి అంశాలు ఇప్పటి నుండే కూటమి రాజకీయాల్లో వేడి పెంచుతున్నాయన్నది మాత్రం వాస్తవం.

## ప్రజల గుండెల్లో ఎన్నటికీ చెరగని స్థానం వైఎస్ఆర్‌ది

- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి
- ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళి



**వేంపల్లె, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కోట్లాదిమంది తెలుగు ప్రజల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ది ఎన్నటికీ చెరగని స్థానమని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం దివంగత నేత డా.వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలు నేటికీ చెరపని ముద్ర అని, దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే అధ్యాయమని పేర్కొన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన మహోత్తర పథకం ఆరోగ్యశ్రీ, కోట్లాదిమంది పేద బిడ్డలకు ఉచిత విద్యను అందించి చదువులకు భరోసా కల్పించిన పథకం ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్ ద్వారా రైతు సంక్షేమానికి, జలయజ్ఞంతో సాగునీటి రంగానికి సరికొత్త నడక నేర్పిన అపర భగీరథుడు వైఎస్ఆర్ అని అన్నారు. 108, 104 అంబులెన్స్ సేవలు, రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ వంటి ఎన్నో పథకాలు నేటికీ చిరస్మరణీయం అని వెల్లడించారు. వైఎస్ఆర్ లేరని మరణవార్త విని ఆయనతో పాటు 700 మంది మృతి చెందారని, మహానేత వర్ధంతి సందర్భంగా వారికి సైతం వైఎస్ఆర్ బిడ్డ నివాళి అర్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### రేపు తిరుమలలో గోకులాష్టమి ఆస్థానం



**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు, ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగవైకుంఠం తిరుమలలో వేంకటేశ్వరస్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగా జరగనుంది. రేపు శుక్రవారం శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భమ్ డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికి విశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేస్తారు. **5న ఉట్లోత్సవం:** గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో సెప్టెంబర్ 5వ తేదీ శనివారం సాయంత్రం ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

### తిరుమలలో విచిత్ర యాచకవృత్తి



**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన తిరుమలక్షేత్రంలో యాచక వృత్తి నిషేధం. అయితే ఇందుకు భిన్నంగా ఆలయం ముందు ఆస్థాన మండపం, బేడి ఆంజనేయస్వామి గుడి మెట్లవద్ద కొందరు యాచకులు భక్తుల నుండి దబ్బులు యాచించడం జరుగుతుంది. ఇదీ టిటిడి నిబంధనల ఉల్లంఘన అయినా విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనేది ప్రధాన ఆరోపణలు. ఇక్కడ ఎవరూ యాచకులు ఉండటానికి లేదు. పైగా ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు ప్రశాంత మనసుతో వెళ్ళాలని భావిస్తుంటారు. యాచకులు కొందరు దివ్యాంగులు ఉండటం, కొందరు వృద్ధులు ఉన్నారు. వీరిని ఆయా ప్రాంతాల నుండి తరిమేయాల్సిన సెక్యూరిటీ సిబ్బంది ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. బుధవారం ఉదయం తిరుమలలో వరాహస్వామి అతిథి భవనం హయగ్రీవ మందిరం మెట్ల పైన ఓ యువతి వెరైటీగా నేలపై పడుకుని భిక్షాటన చేయడం మరీ భక్తులను కలచివేసింది. నిత్యం అక్కడ భక్తులు, వహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది యాచకులను తరిమివేయాలని కోరుతున్నారు.

## పారిశ్రామిక వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు

- విడియో కాన్ఫరెన్స్‌లో సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికై బుధవారం వినియోగదారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 6 మంది పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను వివరించారు. విద్యుత్ ఏబి స్విచ్‌ల మార్పు, విద్యుత్ అంతరాయాలు, బిల్లుల చెల్లింపు కోసం వాయిదాలు తదితర అంశాలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పారిశ్రామిక వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. పరిశ్రమలకు అంతరాయం లేని విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలతో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని, బిల్లింగ్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం.మురళి కుమార్, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు జగదీష్, సురేష్, పిఆర్ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిలో టార్గెట్ రాజకీయాలు

- ఎసిబి సోదాలపై వైసిపి నేత భూమన సంచలన ఆరోపణలు



**తిరుపతి,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో అధికారుల మధ్య ఆధిపత్య పోరు మరోసారి చర్చనీయాంశంగా మారింది. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథం యాదవ్ నివాసాలు, కార్యాలయాలపై ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాలు ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంటున్నాయి. లోకనాథం యాదవ్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో ఎసిబి సోదాలు నిర్వహించడం ఒకవైపు ఉంటే.. ఈ చర్య వెనుక టిటిడిలోని అంతర్గత ఆధిపత్య పోరు ఉందంటూ మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు మరోవైపు కలకలం రేపుతున్నాయి. ఆలయ డిపూనయటీ ఇఒ లోకనాథం యాదవ్‌ను ప్రత్యేకంగా టార్గెట్ చేయడం వెనుక కారణమేంటని భూమన కరుణాకర్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిటిడి వ్యవహారాలపై విస్తృతంగా విచారణలు నిర్వహించినప్పటికీ ఏమీ తేలలేదని ఆయన పేర్కొన్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉంది" అంటూ ఎసిబి సోదాలపై భూమన వ్యాఖ్యానించారు. టిటిడిలో కొందరు కీలక అధికారుల మధ్య ప్రాబల్యం కోసం పోటీ నెలకొందని, ఆ పరిణామాల్లో భాగంగానే లోకనాథం యాదవ్‌ను టార్గెట్ చేశారన్నది భూమన ఆరోపణ. అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ప్రాబల్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాల్లో భాగంగా లోకనాథం వ్యవహారం తెరపైకి వచ్చిందనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. ఓ అధికారిపై ఇద్దరు కీలక వ్యక్తులు చర్యలకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు కూడా భూమన చేశారు. అయితే ఇవన్నీ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన రాజకీయ ఆరోపణలే తప్ప, అధికారికంగా నిర్ధారితమైన అంశాలు కావు. లోకనాథం యాదవ్ కుటుంబానికి గతం నుంచే ఆస్తులు ఉన్నాయని, ఆయన కుటుంబ ఆర్థిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సోదాల్లో కనిపించిన ప్రతిదానినీ అక్రమాస్తులుగా చిత్రీకరించడం సరికాదని ఆయన వాదిస్తున్నారు. లోకనాథం యాదవ్‌పై జరిగిన సోదాలను తీవ్రంగా ఖండించిన ఆయన, టిటిడి ఉద్యోగులు ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సోదాల్లో లభించిన ఆస్తులు నిజంగా ఆదాయానికి మించినవా? వాటికి చట్టబద్ధమైన ఆదాయ వనరులు ఉన్నాయా? ఈ ప్రశ్నలకు ఎసిబి అధికారిక లెక్కలు, దర్యాప్తు నివేదిక మాత్రమే సమాధానం చెప్పగలదు. అయితే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలతో మరో ప్రశ్న రాజకీయ వర్గాల్లో చర్చకు వచ్చింది ఆలయ డిప్యూటీ ఇఒపై జరిగిన ఎసిబి సోదాలు మాత్రం టిటిడిలో అధికారుల మధ్య కొనసాగుతున్న అంతర్గత రాజకీయాలపై మరోసారి చర్చకు తెరలేపాయి.

## సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ నేతలతో త్వరలో భేటీ

**రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి అనగాని**



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఉద్యోగ సంఘ నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తానని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఎసి ఛైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ కలిసి తమ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రవీంద్రరాజు రెవిన్యూ మంత్రికి ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న రెవిన్యూ ఉద్యోగుల సమస్యలపై వెంటనే చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. విఆర్‌ఏ, విఆర్ఓ, సర్వేర్లు, రెవెన్యూ శాఖలో వివిధ కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే అనేకసార్లు మీ దృష్టికి తీసుకువచ్చామన్నారు. గతంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యలకు ఎటువంటి పరిష్కారం లభించలేదన్నారు. దీనిపై మంత్రి అనగాని స్పందిస్తూ రెవిన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, అలాగే ఉద్యోగులుకు ఇవ్వవలసిన పెండింగ్ డిఎలు, ఐఆర్, పిఆర్సి కమిషన్‌కు సంబంధించిన ఆర్థికపరమైన విషయాలపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీనిచ్చారు. ఉద్యోగులతో సానుకూల చర్చలు జరిపి న్యాయం చేస్తాం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఎసి ఛైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## అన్నదానానికి ముంబై వాసుల విరాళం



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి దేశ నలుమూలల భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన ముంబైకు చెందిన అర్జున్‌శర్మకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, బోర్డు సభ్యురాలు కోలా విశాల ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న పలు పథకాలకు సంబంధించి కోలా ఆనంద్ వారికి వివరించారు. ఈ నేపథ్యంలోఅర్జున్‌శర్మ నిత్యాన్నదాన పథకానికి రూ.1,11,111లు విరాళంగా అందించారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఉంగుటూరులో భారీ చోరీల నిందితుడి అరెస్టు

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండల పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని శ్యామ్‌బాబుగా గుర్తించారు. అతని వద్ద నుంచి భారీగా సొత్తును రికవరీ చేశారు. సుమారు రూ.95 లక్షల విలువైన బంగారు నగలు, రూ.60 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్కియాలజీ డిగ్రీ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

- నేటి 3నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాచిలర్ ఆఫ్ ఆర్కియాలజీ (బీఆర్క్) కోర్సు ప్రవేశాలకు ఉన్నత విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 3 నుంచి 8 తేదీలలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ఉంటుంది. సెప్టెంబర్ 4 9 మధ్య ఆన్‌లైన్ సర్టిఫికెట్ల పరిశీలన, 15న తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 19-21 మధ్య వెబ్ ఆప్షన్ల నమోదు, 24న సీట్ల కేటాయింపు జరగనుంది. 25 నుంచి 28 మధ్య ప్రవేశాల ప్రక్రియ చేపడతారు. 25 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఉన్నతవిద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా ఓ ప్రకటనలో తెలిపారు.

3-9pg7exHMNWJQE:3-9pg7exHMNWJQE.qxd 9/2/2026 11:59 PM Page 1



# తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించండి

- డి.సిఎం పవన్ కల్యాణ్.. బాలిక మృతిపై విచారం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందుల (క్లోరోక్విన్)ను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై బాలిక కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సిఎంకు జిల్లా కలెక్టర్ వివరించారు.

# విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాత ఎయిర్‌పోర్టులో వాణిజ్య విమానాల నిలిపివేతపై దాఖలైన పిల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ సమస్య ఉత్పన్నమైంది విశాఖపట్నంలోనే అని, స్థానిక హైకోర్టులోనే సవాల్ చేయాలని న్యాయస్థానం సూచించింది. ఫోరమ్ కన్వీనియన్స్ ప్రాతిపదికన ఈ పిటిషన్ కొట్టివేసింది. ప్రధాన కార్యాచరణ అంతా ఎపిలోనే ఉందని చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం స్పష్టం చేసింది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పిటిషనర్ వాదనలు వినిపించారు. కొత్త ఎయిర్‌పోర్ట్ విశాఖ నగరానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉందని, కనెక్టివిటీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హైకోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకువచ్చారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అవుతోందని న్యాయస్థానానికి పిటిషనర్ వివరించారు. అయితే బాధితులంతా విశాఖపట్నంలోనే ఉన్నందున సంబంధిత హైకోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతినిచ్చింది,

## సాయికృష్ణ లాకప్ డెత్ కేసు నలుగురు నిందితులకు దక్కని బెయిల్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో అరెస్టయిన నలుగురు పోలీసు అధికారుల బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏ1 సస్పెండయిన సిఐ నాగరాజు, ఏ3 హెడ్ కానిస్టేబుల్ జంగం నాని, ఏ5 హెడ్ కానిస్టేబుల్ బాబురావు, ఏ6 సాంబయ్య దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు డిస్మిస్ చేసింది. సాయికృష్ణ లాకప్ డెత్‌కు సంబంధించిన కేసులో పోలీసులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం సస్పెండయిన సిఐ నాగరాజు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జంగం నాని ఏలూరు సబ్ జైలులో, బాబురావు అవనిగడ్డ సబ్ జైలులో, సాంబయ్య గన్నవరం సబ్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. తమకు బెయిల్ మంజూరు చేయాలని నలుగురు నిందితులు కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం వారి పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. దీంతో నలుగురూ ప్రస్తుతం జైల్లోనే కొనసాగనున్నారు. సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో తదుపరి విచారణపై జరగవలసి ఉంది. ఇక నాగరాజుది లాకప్‌డెత్ కేసుగా సిట్ నిందితుల రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసినా ఇప్పటి వరకు నాగరాజు మరణించాడనే అంశానికి సంబంధించి సిట్ ఇంకా పూర్తి ఆధారాలు సాధించలేదు.

# భర్త ఇంటి ముందు రెండో భార్య ధర్నా



భర్త ఇంటిముందు ధర్నా చేస్తున్న రెండోభార్య జీవిత, కుటుంబీకులు

**కుప్పం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** కుప్పంలో ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ తనను రెండో పెళ్లి చేసుకుని ఓ యువకుడు మోసం చేశాడని అతని రెండో భార్య తన తల్లి, బంధువులతో కలసి భర్త ఇంటి ముందర ధర్నాకు దిగింది. ఈ సమయంలో మాటమాట పెరగడంతో భర్త ఇంట్లో వస్తే చంపేస్తానంటూ మచ్చుకత్తితో బెదిరించాడని తనకు న్యాయం చేయాల ంటూ రెండో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, రెండో భార్య జీవిత తెలిపిన మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా రామకుప్పం మండల ం కు చెందిన హరీష్, మంజుల దంపతులు కొన్నేళ్ల క్రితం కుప్పంలోని డికెపల్లికి వచ్చి స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె జీవిత సంతాన ం. కాగా కుప్పం మండలం నడిమూరుకు చెందిన దామోదర్ అనే యువకుడు కుప్పంలో ఫోటోగ్రాఫర్‌గా పనిచేసేవాడన్నారు. జీవిత తల్లి మంజుల, ఆమె అవ్వ వద్దకు ఫైనాన్స్ చీటీల విషయంగా దామోదర్ ఇంటికి వచ్చేవాడన్నారు. ఈ నేపథ్యంలో దామోదర్ తాను జీవితను పెళ్లి చేసుకుంటానని జీవిత తల్లి, కుటుంబీకులతో చెప్పగా తమ పాపను ఇంకా చదివించాలని పేర్కొన్నారని అయితే పెళ్లి చేయాలని పట్టుబట్టడంతో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో దామోదర్ జీవితను కదిరిలోని శ్రీ నరసింహస్వామి ఆలయంలో పెళ్లి చేసుకునా ్నడన్నారు. అప్పటినుంచి మూడు నెలల పాటు తమ ఇంట్లోనే ఉన్న దామోదర్ ఈ మూడు నెలల కాలంలోనే ఇంటిని కొనుగోలు చేయాలని తమ వద్ద నుంచి సుమారు 30లక్షలు తీసుకున్నట్లు జీవిత తల్లి తెలిపింది. ఈ సొమ్ముతో కుప్పంలోని ప్యాలస్ రోడ్డులో ఇల్లు కొన్న దామోదర్ తన కుటుంబీకులతో కలసి ఆ ఇంటికి చేరాడన్నారు. తమ కుమార్తెను పట్టించుకోలేదన్నారు. చివరకు ఆరా తీస్తే దామోదర్‌కు ఇదివరకే పెళ్లయి పిల్లలు సైతం ఉన్నారని తెలిపింది. ఈ విషయంగా తాము దామోదర్ ఇంటి ఎదుట ధర్నాకు దిగామన్నారు. అయితే దామోదర్ తమను ఇంట్లో ప్రవేశిస్తే చంపేస్తానని కత్తితో బెదిరించాడని జీవిత, ఆమె తల్లి పేర్కొన్నారు. ఈ విషయంగా తనకు న్యాయం చేయాలని జీవిత కుప్పం పోలీసులను ఆ శ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అర్బన్ ఎస్సై

# గ్రోత్ సెంటర్లో పరిశ్రమలు రావు

- వచ్చే పరిశ్రమలతో కార్మికుల ప్రాణాలు గాల్లోనే
- మూడు సంవత్సరాల్లో 14 మంది ప్రాణాలు గాలిలోకి

**విజయనగరం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** నిరంతరం విషవాయువులు చుట్టుపక్కల గ్రామాలకు నిర్లక్ష్యంతో వదులుతున్నారు. స్థానిక గ్రోత్ సెంటర్‌లో మెటల్ పరిశ్రమలో వికాస్ కుమార్ అనే కార్మికుడు మృతి చెందాడు. మెటల్ వేసే ఇనుప గల్లా మీద పడడంతో చనిపోయాడు. ఈయన బీహార్‌కు చెందిన వ్యక్తి. గత నెల 21న బొబ్బిలి పారిశ్రామిక వార్డులో బెర్రీ ఫెర్రో అల్లా ఎస్ ఎస్ పరిశ్రమలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గ్యాస్ లీకేజీ ఘటనలో సరోజ పాలనే కార్మికుడు (65) కాలిపోయాడు. యాదయ్య అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సరోజ్ పాల్వాల్ ఇటీవల మరణించాడు. ఈ సంవత్సరం జూన్ 17న రాజాం సీతారామ ఆయిల్ ఇండస్ట్రీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పులు ఎగిసిపడి వ్యాపించడంతో మంటలు అల్లుకున్నాయి. దాదాపు రెండు లక్షల విలువ చేసే సామాగ్రి కాలిపోయింది. అక్కడ కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిపోయింది. గతంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో బాలాజీ రసాయన పరిశ్రమల్లో ట్యాంక్ పేలడంతో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. అధికారులు వచ్చి హడావుడి చేశారు. తరువాత చేతులు దులుపుకొని కార్మికుల కుటుంబాలలో బుగ్గి పోశారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న వివిధ కారణాలవల్ల మూతపడినవే ఎక్కువ. అయినా నిరుద్యోగ సమస్యతో మన రాష్ట్రమే కాదు అనేక రాష్ట్రాల నుంచి మన జిల్లాకు వచ్చి పొట్టకూటి కోసం పట్టెడు అన్నం కోసం ప్రాణాల సైతం లెక్క చేయకుండా సేఫ్టీ మేజర్స్ పాటించకపోయిన కార్మికుల వృత్తి ధర్మంగా పొట్టకూటి కోసం ప్రమాదమని తెలిసినా తను నమ్మిన సిద్ధాంతానికి పరిశ్రమకు హాని చేయకూడదని ఉద్దేశంతో తన ప్రాణాలను పణంగా పెట్టి పరిశ్రమలలో పనిచేస్తున్నారు. జిల్లాలో బొబ్బిలి, రాజాం ప్రాంతాల్లో పరిశ్రమలు ఉన్నాయి. వివిధ కారణాలతో మూత దశలో ఎక్కువ పరిశ్రమలు ఉన్నాయి. ఉన్న పరిశ్రమలకు ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ లేక గుత్తేదారు పారిశ్రామికవేత్తలు సేఫ్టీ మెజర్స్ పాటించకుండా విచ్చలవిడిగా పొగను విరజల్లుతుంటే స్థానిక ఎమ్మెల్యే కూడా చేతులెత్తేసి నేనేం చేయాలి మహా ప్రభు అని అసెంబ్లీలో స్పీకర్ ముందు తన గోడు ఏకరుగా వినిపించారు. ఇటీవల ఒక కార్మికుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాయి బరేలి గరంపురి నేపాల్‌కు చెందిన సరోజిపాల్ అనే వ్యక్తి గ్యాస్ ట్యాంకర్ లీకై 12 రోజులు మృత్యువుతో పోరాడి ఆఖరికి శ్వాస విడిచాడు. పరిశ్రమ చట్టం ప్రకారంగా ఒక్కొక్క ప్రాణానికి 25 లక్షలు అపరాదృశం చెల్లించవలసి ఉన్న స్థానిక పోలీసులు జిల్లా సేఫ్టీ మెజర్స్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పోయింది వాడి ప్రాణమే కదా అని మీరు చేతులు తడుపుకొని కంపెనీ వరకు వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణ కోకలుగా వినిపిస్తుంది. ఒక్కో పరిశ్రమ సేఫ్టీ పాటించి కార్మికులకు అండగా నిలిచినాడు ఈ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందుతాయన్నది జగమెరిగిన సత్యం. ఒరిస్సాల పుట్టెం ఒరిస్సాల పెరిగాం ఆంధ్రలో ఉద్యోగం చేశాం పరిశ్రమలు పెట్టాం మీకెందుకు మధ్య భాదని ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆగ్రహం వెలగక్కుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ స్థాయి అధికారులు దీనిపై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నది ఇక్కడ ఈ ప్రాంత ప్రజల ఆశాభావం. పరిశ్రమల కోసం 1100 ఎకరాలు భూమిని ఇచ్చాం అయినా మాకు వచ్చింది బూడిద తప్ప ఏమీ లేదని ఇటీవల ఒక పరిశ్రమ అప్గ్రేడ్ చేయడానికి పెట్టిన సమావేశంలో ప్రజాభిప్రాయన సేకరణ రసా బసగా మిగిలింది. ఇక్కడ ఉన్న పరిశ్రమలు పొగ వెదజల్లడమే తప్ప మాకు వచ్చిన లాభమేమి లేదని కూ ఎక్కడ ఉన్నత ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని వారు జిల్లా అధికారుల ముందు యాకరు పెట్టారు. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు పరిశ్రమలు వచ్చాయి నిరుద్యోగ సమస్య అలాగే ఉంది ఇక్కడ ఉన్న వారిని ఎవరు పట్టించుకునే దాఖలు కనిపించట్లేదు వ్యర్థ పదార్థాలు తీవ్రస్థాయిలో దిశలో పరిశ్రమలు ఉన్నాయి చుట్టూ ఉన్న ప్రాంతాలు రాను రాను అనారోగ్యానికి గురికావస్తున్నాయి దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. బెర్రీలో 16 మంది కార్మికులు ప్రాణాలు గాలిలో కలిసిపోయిన నిమ్మక నీరెత్తినట్లు ఈ పరిశ్రమ సేఫ్టీ మెజర్స్ ఎక్కడ పాటించలేదన్న ఆరోపణ అన్ని వర్గాల నుంచి వినిపిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకునే దాఖలు ఎక్కడా లేవు. మామూలు కాలే చూసుకుంటున్నారు తప్ప కార్మికులు చుట్టూ ఉన్న గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణ ఏమాత్రము పట్టించుకోలేదని ఆరోపణ ఎమ్మెల్యే స్థాయి నాయకులే దీనికి ఆరోపణ చేస్తున్నారంటే ఇక్కడ పారిశ్రామిక వాడలో జరుగుతున్న పోకడ ఏమిటని ప్రాంత ప్రజలు విస్తుపోతున్నారు. 25 లక్షలు ప్రాణానికి ఇవ్వవలసి ఉన్న లక్ష రూపాయలు కూడా ఇవ్వకుండా బెర్రీ పరిశ్రమ చేతులు దులుపుకొని పోయింది వాడి ప్రాణం లే నాకెందుకని చూస్తున్నారు తప్ప. కార్మికుల సంరక్షణ ఏమాత్రము బాగోలేదని బొబ్బిలి ఆర్డిఓ స్థాయి అధికారులే ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ వేసి పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని పలు సంఘాలు పలు గ్రామాల ప్రజలు ఏకరు పెడుతున్న పట్టించుకునే నాధుడు లేకపోవడం విడ్డూరంగ ఉందని అంటున్నారు.

# గురుకుల పాఠశాల అభివృద్ధిపై వైసిపి నేతలు తప్పుడు ప్రచారం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలను రాజకీయాలకు వేదికగా మార్చడం అత్యంత దుర దృష్టకరమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ వ్యాఖ్యానించారు.. మారికవలస గురుకుల రెసిడెన్షియల్ స్కూల్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారికవలస గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను మరింత ఉన్నత స్థాయికి అప్‌గ్రేడ్ చేయడంతో పాటు జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ (Centre for ExcellenceĐCoE) ద్వారా ఐఐటి జెఇఇ, .నీట్, ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. గిరిజన విద్యార్థులు కేవలం పాఠశాల విద్యకే పరిమితం కాకుండా, ఉన్నత విద్యలో దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందే స్థాయికి ఎదగాలన్నదే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తే తప్పేంటి?.. సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుతో గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచి, వారికి నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ అందించి ။గిరినిని, వినినిగి, తి။లీలీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు. మారికవలస రెసిడెన్షియల్ స్కూల్‌లో సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేయడం కోసం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారికవలసకు చెందిన 445 మంది విద్యార్థులను ఇతర ప్రాంతాల్లోని పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటుంటే తప్పేంటని నరహరి ప్రసార్ ప్రశ్నించారు.

# గొల్లగుప్ప ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్

- బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యసేవలందించండి
- మన్యానికి హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలు
- ఫోరెన్సిక్ ల్యాబ్‌కు క్లోరోక్విన్ మాత్రల బ్యాచ్


**చింతూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో క్లోరోక్విన్ మాత్రలు వికటించి ఒక విద్యార్థిని మృతి చెందగా 53 మంది అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి జరిగిన ఘటనపై ఆరా తియ్యటంతో పాటు మేరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను అదేసించారు. హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలను మన్యం ప్రాంతానికి పంపించి, బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన వైద్య సహాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లోరోక్విన్ మాత్రల క్యాసి రిపోర్టులు, ఎక్స్పైరీ డేట్ సర్వసాధారణంగా ఉన్న ఆ మాత్రల బ్యాచ్‌ను ఫారెన్సిక్ ల్యాబ్‌కు పంపించి పరీక్షలు నిర్వహించనున్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు గొల్లగుప్ప చేరుకొని గ్రామస్తులందరి రక్త నమూనాలను సేకరించి స్క్రీనింగ్ రిపోర్ట్స్ తయారు చేస్తున్నారు. సోమవారం రాత్రి విషయం తెలిసిన వెంటనే చింతూరు ఐటిడిఎ పిఒ శుభం నొక్వాల్ అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు ఎఎస్ పి.హేమంత్‌తో కలిసి అర్ధరాత్రి సమయంలో లక్ష్మీ ్మపురం పిహెచ్‌సికి చేరుకొని అక్కడ వైద్యం పొందుతున్న వారందరికీ భద్రాచలం ఏరియా ఆసుపత్రి తరలించారు. అక్కడ నుండి భద్రాచలం చేరుకొని అక్కడ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి భాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చెపట్టారు. ముఖ్యమంత్రి అదేశాలతో రాత్రికి రాత్రి చింతూరు చేరుకున్న జిల్లా కలెక్టర్ దేనేష్ కుమార్ తెల్లవరెకల్లా చింతూరు ఐటిడిఎ పిఒతో కలిసి భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి బాధితుల పరామర్శించారు. 'ఎవరు భయపడవద్దు ప్రభుత్వం అండగా ఉంద్ది' అని వారిలో భరోసా కలిగించారు. మొత్తం గొల్లగుప్ప గ్రామములో 54 కుటుంబాల్లో 273 మంది ఉన్నారు. వారిలో 48 మంది పాఠశాల విద్యార్థులతో పాటు ఐదుగురు గ్రామస్తులతో కలిపి మొత్తం 53 మందిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒక విద్యార్థిని జామున మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న 53 మంది పరిస్థితి నిలకడగా ఉంది. గ్రామంలో కూడా మరో 17 మంది వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గొల్లగుప్ప గ్రామాన్ని నాలుగు ప్రత్యేక వైద్య బృందాలు సందర్శించి పరిస్థితి సమీక్షి స్తున్నాయి. కాకినాడ, ఏలూరు, విజయవాడ, రాజమండ్రికి చెందిన వైద్య బృందలతో పాటు ఎన్‌విబిడిసిపి (వెక్టర్ బర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం) జోనల్ జాయింట్ డైరెక్టర్ కె.అర్జున రావు, జిల్లా వైద్యధికారి సరిత, డిప్యూటీ డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విశ్వ చైతన్య, సుమారు 20 మంది డాక్టర్ల బృందం గొల్లగుప్పలో పర్యటించారు. వైద్య ఆరోగ్యం శాఖ సిబ్బంది మొత్తం అక్కడే ఉన్నారు. పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చిన్నారులను పరామర్శించిన కలెక్టర్ దేనేష్ కుమార్, చింతూరు పి ఓ శుభం నొక్వాల్. 3.గొల్లగూప్పలో వైద్య బృందాలు.

# పవన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ

- పవర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించారన్న చంద్రబాబు
- రాష్ట్ర పునర్నిర్మాణానికి పవన్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడిన ముఖ్యమంత్రి
- పవన్ కల్యాణ్‌ను దేవుడిచ్చిన అన్నయ్యగా అభివర్ణించిన మంత్రి నారా లోకేశ్



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం వారు 'ఎక్స్' వేదికగా ప్రత్యేక పోస్టులు చేశారు. పవన్ కల్యాణ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని చంద్రబాబు ఆకాంక్షించారు. "ప్రియ మిత్రుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. పవర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో మీరు సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు" అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పవన్ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గిరిజన గ్రామాలకు రహదారుల అనుసంధానం, పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలతో ఆయన కీలక సంస్కరణలు తీసుకువస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ "దేవుడిచ్చిన అన్నయ్య పవన్ కల్యాణ్ నిండు నూరేళ్ల ఆనంద ఆరోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్ను" అని ట్వీట్ చేశారు. పలు సేవా కార్యక్రమాలతో అభిమానులు ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమని లోకేశ్ పేర్కొన్నారు. మంత్రి దుర్గేష్ సైతం...జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి దుర్గేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ జన్మదినం పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేస్తున్న జనసైనికులు, వీర మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రధాని మోడీ, ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పుట్టినరోజు శుభాకాంక్షలు** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్ ఎంతో ప్రజాదరణ పొందిన నాయకుడని ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలనను ముందుండి నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటూ సమాజ సేవలో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. భగవంతుడు పవన్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అడుగడుగునా సామాన్యుడి పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే పవన్ కల్యాణ్ ప్రజా ప్రస్థానం అభినందనీయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ శుభాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధాని చూపిన అభిమానం, అందిస్తోన్న ప్రోత్సాహం మరువలేనిదని సంతోషం వ్యక్తం చేసారు. ప్రధాని ప్రోత్సాహం మరింత నిబద్ధతతో సేవ చేసేందుకు కొత్త ఉత్సాహం నింపుతోందన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం కోసం ప్రధాని నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన నాయకత్వం దేశానికే స్ఫూర్తిదాయకమని చెప్పారు. ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో ఎపి అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ నజీర్ గవర్నర్ నజీర్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవచేయాలన్నారు. ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో పవన్ చూపిస్తున్న నిష్ట, నాయకత్వం ఎంతో ప్రేరణకు నిలుస్తున్నాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. భగవంతుడు పవన్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అడుగడుగునా సామాన్యుడి పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే పవన్ కల్యాణ్ ప్రజా ప్రస్థానం అభినందనీయమని అన్నారు.

**పవన్‌కు ఆయన భార్య అన్నా కొణిదెల ప్రత్యేకంగా శుభాకాంక్షలు** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నటుడు పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన భార్య అన్నా కొణిదెల ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. పవన్ ఎంతో మంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నారని పేర్కొన్నారు. భర్తతో కలిసి దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "ఈ రోజు నిన్ను సెలబ్రేట్ చేసుకుంటున్నాం. నువ్వు ఎంతోమంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నావు. ఎంతోమంది జీవితాలను నువ్వు ప్రభావితం చేశావనడానికి ఇది నిదర్శనం. ఇతరులకు ఎంతో ఇచ్చావు. పుట్టినరోజు **శుభాకాంక్షల్లు" అంటూ అన్నా పోస్టు చేశారు.** అన్నా పంచుకున్న ఫొటోలో దంపతులిద్దరూ కిటికీ పక్కన కూర్చున్నారు. పవన్ పక్కనే అన్నా కూర్చొని ఆయన వైపు ఆప్యాయంగా చూస్తూ కనిపించారు. ఈ పోస్టు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. పవన్ కల్యాణ్ 1996లో 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత 'తొలిప్రేమ్మ', 'తమ్ముడ్ను', 'బద్రి', 'ఖుషి' వంటి వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జల్సా, గబ్బర్‌సింగ్, అత్తారింటికి దారేది, 'గోపాల గోపాల, భీమ్లా నాయక్ చిత్రాలతోనూ విజయాలు అందుకున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. నటుడిగా ఆయనకు ప్రత్యేకమైన శైలి, మేనరిజమ్స్ ఉన్నాయి. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయనకు పుస్తకాలు చదవడం కూడా ఇష్టం అన్నారు.

## పవన్ కల్యాణ్ పేరుతో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ సారథ్యంలో ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పట్టణంలోని సన్నిధివీధిలోని రాఘవేంద్రస్వామి మఠంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా తిరుపతి శాసనసభ్యుడు (జనసేన) ఆరణి శ్రీనివాసులు, పవన్ బాలాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పేరు ఒక నినాదం కాదని జనసైనికులకు స్ఫూర్తి అన్నారు. ఆయన ఆశయం ప్రజాసంక్షేమమే అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఆయన రాజకీయాల్లో మనుగడ సాగిస్తున్నారని శ్రీనివాసులు వివరించారు. పవన్ నాయకత్వం ప్రజలకు పార్టీ కార్యకర్తలకు భరోసా అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హోమాలు నిర్వహించామని శ్రీనివాసులు వివరించారు.

## ఫ్లెక్సీ కడుతూ విద్యుదాఘాతంతో జనసైనికుడి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీ కడుతు విద్యుదాఘాతానికి గురై ఓ యువ ఇంజనీరింగ్ పట్టభద్రుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లాలో చోటు చేసుకుంది. తోటి జనసైనికుడు ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటన తెలుసుకున్న సేనాని పుట్టినరోజు వేడుకలలో విషాదఛాయలు అలుముకున్నాయి. అల్లవరం మండలం ఓడలరేవులో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాత్రి పవన్ కల్యాణ్ ఫ్లెక్సీ కడుతు ప్రమాదవశాత్తు విద్యుత్తుం కిగురై జరిగిన ప్రమాదంలో జనసేన కార్యకర్త ప్రేమ్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబాన్ని పరామర్శించినవారు సైతం ప్రేమ్ కుమార్ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆవేదన చెందుతున్నారు.

## అమలాపురంలో విద్యుత్ షాక్‌తో జనసైనికుడి మృతిపై పవన్ కల్యాణ్ విచారం

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్‌కు గురై ప్రేమ్‌కుమార్ మృతిచెందిన ఘటనపై ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ.. యువకుడి మృతిపై ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై జనసైనికుడు ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యువకుడి కుటుంబానికి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. జీవితం ఎంతో అమూల్యమైనదని పవన్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సమయంలో మన కోసం కుటుంబం ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఎత్తైన ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసే సమయంలో, ర్యాలీల్లో స్వీయ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ సూర్యప్రకాష్‌కు శుభాకాంక్షలు

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:** కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో సినీ విజ్ఞాన విశారద ఎస్ వి రామారావు 87వ పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రులు చంద్రమోళీశ్వరరావు, కామేశ్వరమ్మ జ్ఞాపకార్థం నెలకొల్పిన జీవిత సాఫల్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ గడిచిన 35 సంవత్సరాలకు పైగా ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో అందించిన విశిష్ట సేవలకు, అపార నైపుణ్యానికి, రోగుల పట్ల చూపిన అపూర్వమైన కరుణకు, అలాగే గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేసిన నిరంతర కృషికి గాను జీవిత సాఫల్య పురస్కారముకు ఎంపిక చేశారు. ఈనేపథ్యంలో డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు జీవిత సాఫల్య పురస్కారమును తన నిస్వార్థ సేవాభావంతో వేలాది మంది జీవితాల్లో ఆశను నింపి, ఆరోగ్యాన్ని అందించిన మహోన్నత వైద్యునిగా డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ నిలిచారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ అరుదైన గౌరవం డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు దక్కడం రావుపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం. ఈఅద్భుతమైన, చిరస్మరణీయ విజయాన్ని సాధించిన డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు హృదయ పూర్వక అభినందనలు. భగవంతుడు ఆయనకు ఆయుం "రోగ్యాలు ప్రసాదిం చి, మరెన్నో సంవత్సరాలు మానవాళికి సేవ చేసే శక్తిని ఇవ్వాలని పలువురు మనస్పూర్తిగా కోరుకుంటున్నారు. ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యాగజైన్ భారత దేశంలోని టాప్ 10 ఇంటర్వెన్ష నల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ లలో గుర్తి పొందిన డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ రావు స్వగ్రామము పార్వతీ పురం మన్యం జి గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామం. తన స్వగ్రామమైన రావుపల్లిలో సామా మరియు సేవా కార్యక్రమాలను నిర్వహి స్తుంటారు. గ్రామంలో పలుమార్లు ప్ర వైద్య శిబిరాలను నిర్వహించి రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజ నిష్ణాతులైన వైద్యు లచే వైద్యసేవలందించి ప్రజల మన్నన లనుపొందారు.గ్రా నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారి కి ఇరువైప పచ్చదనం ఫరిడవిల్లెలా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అయి నాటిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా సంరక్షి ంచే బాధ్యతను స్వీక రించా పలువురు గ్రామస్తులను డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ రావు కోరిన మీదట పలువా ముందుకు వచ్చి మొక్కలను సంరక్షి ంచే బాధ్యతను స్వీకరించారు. ఈనేపథ్యం మొక్కలను సంరక్షి ంచే బాధ్యతను చేపట్టిన పలువురికి గ్రామంలో ప్రత్యేకసమా ఏర్పాటు చేసి ఘనంగా సత్కరిం చారు. అదే విధంగా ప్రముఖ కార్డియాల జిస్ట్ డా గుల్ల సూర్యప్రకాష్ రావును ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యాగజైన్ భారత దేశంగా టాప్ 10 ఇంటర్వెన్ష నల్ కార్డియాలజిస్టులలో ఒకరిగా గుర్తింపు ఇవ్వడం పట్ల ఉమ విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మడా బాపూజీ నాయుడు, రావుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బొండా మహేశ్వరరావు (మహేష్), మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, గుల్ల అన్నపూర్ణ గుల్ల శంకర్రావు మాస్టారు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

3-9pg10:3-9pg10.qxd 9/2/2026 11:37 PM Page 1



లండన్ స్క్వాష్ క్లాసిక్: ప్రీక్వార్టర్స్‌లోకి

# అనాహత్, రామిత్

**లండన్:** భారత ఆటగాళ్లు అనాహత్ సింగ్, రమిత్ టాండన్‌లు తమ లండన్ స్క్వాష్ క్లాసిక్ ప్రచారాన్ని విజయవంతంగా ప్రారంభించారు. పీఎస్‌ఏ గోల్డ్ టోర్నమెంట్‌లో వరుస గేమ్‌లలో విజయం సాధించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, వీర్ చోత్రాని బుధవారం జరిగిన తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. మహిళల ప్రపంచ ర్యాంకింగ్‌లో 20వ స్థానంలో ఉన్న, ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఛాంపియన్ అనాహత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 30వ స్థానంలో ఉన్న ఈజిప్ట్ క్రీడాకారిణి మెట్వాలీని 11-3, 11-2 తేడాతో ఓడించడానికి ఆమెకు కేవలం 11 నిమిషాలు మాత్రమే పట్టింది. అనాహత్ ప్రారంభం నుండే ఆటపై పట్టు సాధించి, మెట్వాలీకి ఏ మాత్రం అవకశం ఇవ్వలేదు.

మొతటి గేమ్‌ను వేగంగా గెలుచుకున్న అనాహత్ రెండో గేమ్‌లో కూడా అంతే ఆధిపత్యం ప్రదర్శించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో






ప్రపంచ 42వ ర్యామిత్ టాండన్ కూడా ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ముందంజ వేశాడు. 20 నిముషాల పాటు జరిగిన తొలి రౌండ్ పోరులో ఖతార్ కు చెందిన అబ్దుల్లా అల్-తమీమిని 11-6, 11-7 తేడాతో ఓడించాడు. రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం కొనసాగించిన టాండన్, ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. అయితే, ప్రపంచ 38వ ర్యాంకర్ వీర్ చోత్రానీకి నిరాశ ఎదురైంది. హోరా హోరీగా జరిగిన స్ట్రెయిట్‌గేమ్ పోరులో స్విట్జర్లాండ్‌కు చెందిన యానిక్ విల్హెల్మీ చేతిలో అతను స్వల్పతేడాతో ఓడిపోయాడు. ప్రపంచ ర్యాంకింగ్‌లో 34వస్థానంలో ఉన్న విల్హెల్మి, రెండు గేమ్‌లను కూడా 11-9 అనే ఒకే విధమైన తేడాతో గెలుచుకుని, చోత్రాని కెరీర్‌కు అకాల ముగింపు పలికాడు.

## చైనా మాస్టర్స్‌లో శ్రీకాంత్ ముందంజ

**షెన్‌జెన్ (చైనా):** చైనా మాస్టర్స్ 2026లో భారత్ క్రీడాకారులు కిదాంబి శ్రీకాంత్ రౌండ్ 16కి చేరుకోగా, ఓటమితో లక్ష్యసేన్ టోర్నీ నుండి నిష్క్రమించాడు. ప్రపంచ మాజీ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్, బుధవారం చైనాలోని షెన్‌జెన్‌లో జరుగుతున్న టోర్నమెంట్ మొదటి రౌండ్‌లో ప్రపంచ నంబర్ 21 చి యు జెన్‌ను 21-16, 21-15 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించి, బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో తన మొదటి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ఇక భారత షట్లర్ లక్ష్యసేన్‌పై 21-14, 21-17 తేడాతో సునాయాసంగా స్ట్రెయిట్ గేమ్స్‌లో విజయం సాధించి విక్టర్ రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మరోవైపు, భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు మలేషియాకు చెందిన ఆరిఫ్‌కాంగ్‌పై 21-11, 21-16 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో, తన్వి శర్మ కూడా డెన్మార్క్‌కు చెందిన అమలీ షుల్జ్‌ను 21-16, 21-17 తేడాతో ఓడించి ఘన విజయంతో ప్రారంభించింది. అయితే, దేవికా సిహాగ్ బల్గేరియాకు చెందిన కలోయానా నల్బంటోవా చేతిలో 18-21, 15-21 తేడాతో ఓటమి పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో, భారత జంట ధ్రువ్ కపిల, తనిషా క్రాస్టోలు యువ థాయ్ జంట టోన్‌రుగ్ సేహెంగ్, టోన్‌కిడ్ సేహెంగ్‌లపై 21-8, 21-9 తేడాతో ఆధిపత్యం చెలాయించి విజయం సాధించారు. మరో మిక్స్‌డ్ డబుల్స్ జంట రుత్విక గద్దె, రోహన్ కపూర్‌లు చైనీస్ తైపీ జంట గువాన్ జున్ వు, లీ చియా సిన్‌ల చేతిలో 16-21, 18-21 తేడాతో ఓడిపోయి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.






టెస్టు ర్యాంకింగ్స్‌లో..

## గిల్, బుమ్రాకు షాక్

అత్యుత్తమ ర్యాంక్‌లో రిషబ్ పంత్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వరుసగా రెండో వారం కూడా ఒక స్థానాన్ని కోల్పోయాడు. గత మూడు టెస్టు మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా మూడో స్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ బుమ్రాను అధిగమించి రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించలేకపోయిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌లో ప్రతికూల ఫలితాన్ని ఎదుర్కొన్నాడు. సిరీస్‌లోని మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 74 పరుగులు మాత్రమే సాధించడంతో గిల్ రెండు స్థానాలు దిగజారి తొమ్మిదో ర్యాంక్‌కు పడిపోయాడు. ప్రస్తుతం టెస్టు బ్యాటింగ్ విభాగంలో ఏడో స్థానంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మాత్రమే భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. అలాగే పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్ పేసర్ ఆలీ రాబిన్సన్ సంచలన బౌలింగ్‌తో ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నేరుగా ఐదో స్థానానికి చేరుకున్నాడు. భారత్‌పై టెస్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 29 స్థానాలు ఎగబాకి 25వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్ విభాగంలో హ్యారీ బ్రూక్ నంబర్1 స్థానంలో కొనసాగుతుండగా, జో రూట్ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు.

# రోహిత్ శర్మ ఎంట్రీ, హార్దిక్ ఔట్

ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా తిలక్












**న్యూఢిల్లీ:** వచ్చే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు వరుస వైఫల్యాలతో ఇప్పటికే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. హార్దిక్ పాండ్య సారథ్యంలో ఆ జట్టు ఘోరంగా వైఫల్యం చెందింది. అయితే, వచ్చే ఐపీఎల్ టోర్నీ నాటికి ముంబై ఇండియన్స్ జట్టును బలోపేతం చేసే దిశగా ప్రాంఛైజీ చర్యలు చేపట్టింది.

కెప్టెన్‌గా కొత్తవారిని ఎంపిక చేసేందుకు ముంబయి కసరత్తు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో జట్టు నాయకుడి రేస్‌లో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆ బాధ్యతలను రోహిత్ శర్మ తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త కెప్టెన్ ఎంపికలో రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ క్రమంలో అతను రెండు పేర్లను జట్టు యాజమాన్యంకు సూచించినట్లు సమాచారం. అందులో సీనియర్ ప్లేయర్ జస్ప్రీత్ బుమ్రా, యువ ఆటగాడు తిలక్ వర్మ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బుమ్రా కంటే తిలక్ వర్మవైపు జట్టు యాజమాన్యం మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. జట్టు దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తేనే బాగుంటుందని రోహిత్ శర్మతో పాటు, జట్టు యాజమాన్యం సైతం భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రాబోయే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా తిలక్ వర్మ బాధ్యతలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా ట్రేడ్ విషయంలో ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ తో చర్చలు జరిపడం విశేషం. ఆ చర్చల్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ను డీల్‌లో భాగంగా తీసుకునే ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గ్రీన్ వర్క్‌లోడ్‌పై ఆందోళనల కారణంగా ముంబై ఆ ప్రతిపాదనపై ఆసక్తి చూపలేదని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో హార్దిక్‌ను ట్రేడ్ చేయకుండా ఆటగాడిగా జట్టులో కొనసాగించి, కెప్టెన్సీ మరొకరికి అప్పగించాలని ముంబయి ప్రాంఛైజీ భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది.

యుఎస్ ఓపెన్: రెండో రౌండ్‌కు

## కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా రెండో రౌండ్‌కు చేరుకున్నారు. నాలుగో సీడ్ కోకో గౌఫ్, పట్టుదల గల టర్కీ క్రీడాకారిణి జెనెప్ సోన్మెజ్‌పై 6-3, 6-4 తేడాతో సునాయాసంగా విజయం సాధించి, రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుని తన యూఎస్ ఓపెన్ ప్రయాణాన్ని ప్రారంభించింది. తన ఎనిమిదవ యూఎస్ ఓపెన్ మెయిన్ డ్రాలో పోటీ పడుతున్న 22 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి, అద్భుతమైన ఫామ్‌తో ఈ టోర్నమెంట్‌లోకి అగ్రశ్రేణి పోటీదారులలో ఒకరిగా ప్రవేశించింది. ఈ టోర్నమెంట్‌లో సోన్మెజ్‌పై గౌఫ్ అద్భుతంగా ప్రారంభించింది, తన తొలి సర్వీస్ గేమ్‌లోనే రెండు ఏస్‌లు, ఒక సర్వీస్ విన్నర్‌ను సాధించింది. ఆమె తన సర్వ్‌పై పట్టు నిలుపుకొని, 4-2 ఆధిక్యం కోసం ఒక బ్రేక్‌ను దక్కించుకుని, 32 నిమిషాల్లోనే మొదటి సెట్‌ను ముగించింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 53వ స్థానంలో ఉన్న సోన్మెజ్, రెండవ సెట్‌లో తన ఆటతీరును పెంచి, గౌఫ్ లయను దెబ్బతీయడానికి దూసుకెళ్లింది. ఆరంభంలోనే బ్రేక్ ఎదుర్కొన్న ఆమె, ఆ తర్వాత కోలుకుని మూడు బ్రేక్‌పాయింట్ అవకాశాలను సృష్టించుకుంది. అయితే, గౌఫ్ ఆ మూడింటినీ కాపాడుకుని, 16వ పాయింట్ వద్ద తన సర్వ్‌ను నిలబెట్టుకుంది. తిరిగి గౌఫ్ పుంజుకుని 4-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది మరియు తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుని విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు, ఐదవ సీడ్ మిర్రా ఆండ్రీవా, ప్రపంచ నంబర్ 36 జానిస్ టెన్‌ను 6-2, 6-2 తేడాతో ఓడించి అద్భుతమైన ఆరంభాన్ని సాధించింది. 19 ఏళ్ల ఈ రష్యన్ క్రీడాకారిణి న్యూయార్క్‌లో వరుసగా నాలుగో ఏడాది కూడా రెండో రౌండ్‌కు చేరుకుంది.




వాణిజ్యం

కృత్రిమ మేధ ఉద్యోగాలకు

## భారీ డిమాండ్


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌సంబంధిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఈ రంగంలో పనిచేసే ఉద్యోగుల జీతాలు 2024 నుంచి 2026 మధ్య ఏకంగా 23 శాతం పెరిగాయి. అదే సమయంలో కొన్ని సంప్రదాయ టెక్నాలజీ ఉద్యోగాల్లో వేతనాలు తగ్గినట్లు ఉద్యోగాల వేదిక ఫౌండిట్ వెల్లడించింది. 2025లో ఎఐ ఉద్యోగాల జీతాలు యేడాది ప్రాతిపదికన 12 శాతం పెరిగాయి. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వృద్ధి. కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ, సెమీకండక్టర్లలో 9 శాతం చొప్పున వేతనాలు పెరిగాయి. మరోవైపు కంప్యూటర్ హార్డ్‌వేర్, ఈకామర్స్ రంగాల్లో జీతాలు తగ్గాయి. ఐటీ సర్వీసెస్‌లో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు. ఎఐ రంగంలో 3 యేళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులకు యేడాదికి రూ.8.87 లక్షల నుంచి రూ.15.41 లక్షల వరకు వేతనం లభిస్తోంది. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి ఇది రూ.70.99 లక్షల నుంచి రూ.89.24 లక్షల వరకు చేరుతోంది. ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన కంపెనీలు, ఎఐ స్టార్టప్‌లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఎక్కువగా ఉండటంతో దేశంలో అత్యధిక జీతాలు అందించే మార్కెట్‌గా బెంగళూరు నిలిచింది. అక్కడ సీనియర్ ఎఐ నిపుణులకు రూ.61.70 లక్షల నుంచి రూ.91.25 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ఢిల్లీ, ముంబైతో పోలిస్తే ఇది దాదాపు 10-15 శాతం ఎక్కువ. హైదరాబాద్ కూడా వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా నివేదిక పేర్కొంది. సైబర్ సెక్యూరిటీలో సీనియర్ ఉద్యోగులకు రూ.97.81 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వేతన పరిమితి. ఇదే సమయంలో ఐటీ, ఐటీ సర్వీసెస్‌లో 3 యేళ్ల అనుభవం ఉన్నవారి జీతాలు రూ.2.68 లక్షల నుంచి రూ.5.08 లక్షల వరకు ఉన్నాయి. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి రూ.57.55 లక్షల నుంచి రూ.72.13 లక్షల వరకు లభిస్తున్నాయి. ఈ రెండు విభాగాల్లో గతేడాది జీతాలు 1శాతం తగ్గాయి.

## 0.5శాతానికి పెరిగిన కరెంటుఖాతా లోటు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ కరెంట్ అకౌంట్ లోటు ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 4.2 బిలియన్ డాలర్లకు, అంటే జిడిపిలో 0.5 శాతానికి పెరిగింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఈలోటు 3.4 బిలియన్ డాలర్లు లేదా జిడిపిలో 0.4శాతంగా నమోదైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రాథమిక బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. కమోడిటీ వాణిజ్యలోటు భారీగా పెరగడమే క్యాడ్ విస్తరణకు ప్రధాన కారణంగా నిలిచింది. సేవల రంగం నుంచి పెరిగిన నికర ఆదాయం, వ్యక్తిగత నగదు బదిలీలు పెరిగినప్పటికీ పెరిగిన వాణిజ్య లోటును పూర్తిగా భర్తీ చేయలేకపోయాయి. తొలి త్రైమాసికంలో భారత్ వస్తు వాణిజ్య లోటు 86.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో ఇది 68.9 బిలియన్ డాలర్లుగాఉంది. ఈ త్రైమాసికంలో వస్తు ఎగుమతులు 112.7 బిలియన్ డాలర్ల నుంచి 132 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అదే సమయంలో దిగుమతులు 181.6 బిలియన్ డాలర్ల నుంచి 218 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటులో ప్రధాన భాగమైన పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ లోటుకూడా 32.2 బిలియన్ డాలర్ల నుంచి 37.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్య లోటు పెరుగుదలకు సేవల రంగం నుంచి వచ్చిన నికర ఆదాయం కొంతవరకు అడ్డుకట్ట వేసింది. నికర సేవల ఆదాయం గత యేడాది తొలి త్రైమాసికంలోని 47.9 బిలియన్ డాలర్ల నుంచి 51.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. సేవల ఎగుమతులు 97.4 బిలియన్ డాలర్ల నుంచి 106.2 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 49.5 బిలియన్ డాలర్ల నుంచి 54.6 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# స్టాక్ మార్కెట్లపై యుద్ధమేఘాలు




## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల జోరు

**ముంబయి, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో ముదిరిన యుద్ధ మేఘాలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న దాడుల విలయం దెబ్బకు బుధవారం దేశీయ సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు భయపెట్టే స్థాయిలో పెరగడంతో ఇన్వెస్టర్లు భారీగా అమ్మకాలకు ఒడిగట్టారు. బిఎస్ఇ సెన్సెక్స్ 373.90 పాయింట్లు క్షీణించి 76,570.35 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ కూడా141.35 పాయింట్లు క్షీణించి 23,914.45 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. మూడు సెషన్లలో సెన్సెక్స్ 0.90శాతం, నిఫ్టీ 1.08శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.55శాం, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 0.51శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1914 షేర్లు లాభపడితే 2428 షేర్లు క్షీణించగా 242 షేర్లు స్థిరంగా కొనసాగాయి. బ్రెంట్‌ముడిచమురు అక్టోబరు సెటిల్‌మెంట్‌ధర 22 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 94.87 డాలర్లుగా కొనసాగితే విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి 95.97వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్‌ధరలు 0.89శాతం పెరిగి రూ.1,50,378కి చేరాయి.

అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతిగా ఇరాన్ విరుచుకుపడటంతో అంతర్జాతీయ చమురు మార్కెట్ భగ్గుమంది. బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 5 శాతం వరకు ఎగబాకి బ్యారెల్‌కు 95.4 నుండి 96 డాలర్ల స్థాయికి చేరింది. చమురు అవసరాల కోసం విదేశాలపైనే ఎక్కువగా ఆధారపడే మన భారతదేశానికి ఇది కోలుకోలేని దెబ్బ. చమురు ధరలు పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, దిగుమతి బిల్లులు భారం కావడం ఖాయం. ఆసియా వ్యాప్తంగా ఉన్న ప్రధాన స్టాక్ మార్కెట్లు అన్నీ నష్టాల బాటపట్టాయి. సౌత్ కొరియా కోస్పి ఏకంగా 3 శాతానికి పైగా పడిపోగా, జపాన్ నిక్కీ కూడా అదే బాటలో పతనమైంది. అటు అమెరికాలోని వాల్ స్ట్రీట్ మార్కెట్లు, యూఎస్ 10 ఇయర్స్ బాండ్ రాబడులు 4.79 శాతానికి చేరుకోవడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికాలో వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలతో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. చమురు ధరల ధాటికి పెట్రోలియం, పెయింట్స్, టైర్, విమానయాన రంగానికి చెందిన కంపెనీల షేర్లు విపరీతంగా నష్టపోయాయి.

హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఓసి వంటి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సీయట్, జేకే టైర్, ఎంఆర్‌ఎఫ్ వంటి టైర్ తయారీదారులు, పెయింట్ రంగంలో ఏషియన్ పెయింట్స్, విమానయాన దిగ్గజం ఇండిగో షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ పతనంలోనూ ప్రభుత్వ రంగ దిగ్గజం కోల్ ఇండియా మెరుపులు మెరిపించింది. ఆగస్టు నెలలో బొగ్గు సరఫరా 5.5 శాతం పెరిగిందన్న వార్తలతో పాటు, తన అనుబంధ సంస్థ ఐపీఓ ప్రతిపాదనల కారణంగా కోల్ ఇండియా షేరు ఏకంగా 3.6 శాతం లాభంతో ముగిసింది.

ఐసిఐసిఐ బ్యాంక్‌కు

## విదేశీ డిపాజిట్లలో ర్యాలీ

బైరేటింగ్ ఇచ్చిన యుబిఎస్, సిటీ సంస్థలు




**ముంబయి,సెప్టెంబరు 2:** ప్రైవేట్ రంగ ప్రముఖ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ విదేశీ డిపాజిట్ల ద్వారా గతనెలాఖరునాటి మొత్తం 17.88 బిలియన్ డాలర్లు సమీకరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రకటించిన రాయితీ స్వాప్ సదుపాయం ముగిసిన తేదీ కూడా ఆగస్టు 31నే కావడం గమనార్హం. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో దేశ బాహ్య రంగాన్ని బలోపేతం చేయడం, విదేశీ మారక ద్రవ్య లభ్యతను పెంచడం కోసం ఆర్‌బిఐ జూన్‌లో ఈ సదుపాయాన్ని ప్రకటించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఆగస్టు 21 నాటికి దేశంలోని బ్యాంకులు ఎఫ్‌సిఎన్‌ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో 65.40 బిలియన్ డాలర్లు సమీకరించాయి.ఐసిఐసిఐ బ్యాంక్‌పై బ్రోకరేజీల విశ్వాసంఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్ల సమీకరణలో ఐసిఐసిఐ బ్యాంక్ అంచనాలను మించి రాణించడంతో అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థలు యుబిఎస్, సిటీ బ్యాంక్‌పై సానుకూలంగా ఉన్నాయి. ఇరు సంస్థలు ఐసిఐసిఐ బ్యాంక్‌కు బై రేటింగ్ కొనసాగించాయి. యుబిఎస్ షేర్‌కు రూ.1,800, సిటీ రూ.1,770 టార్గెట్ ధరను నిర్ణయించాయి.బ్యాంక్ 17.88 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్లను సమీకరించడం అంచనాలకు మించి ఉందని యుబిఎస్, సిటీ పేర్కొన్నాయి. ఈ భారీ సమీకరణతో ఐసిఐసిఐ బ్యాంక్ బ్యాలెన్స్‌షీట్‌ను గణనీయంగా విస్తరించుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాయి. సిటీ అంచనా ప్రకారం ఈ డిపాజిట్ల ర్యాలీవల్ల 2027 ఆర్థిక సంవత్సరంలో నికర వడ్డీ ఆదాయం, ప్రీ ప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్‌లు 2.53 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. రానున్న రెండు త్రైమాసికాల్లో బ్యాంక్ మొత్తం నికరవడ్డీమార్జిన్ 10-20 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం ఉందని సిటీ పేర్కొంది. ఈమార్జిన్ తగ్గుదల బ్యాంక్ వేగవంతమైన వృద్ధికి సంబంధించిన వ్యూహాత్మక పరిణామమేనని యూబీఎస్, సిటీ అభిప్రాయపడ్డాయి. భవిష్యత్తులో సేకరించిన నిధులను ఎంత వేగంగా రుణాలుగా మళ్లిస్తారు, తక్కువ వ్యయంతో లభించిన డిపాజిట్లను ఎంత సమర్థవంతంగా వినియోగిస్తారు అన్నదానిపైనే మార్జిన్ల పునరుద్ధరణ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాయి.

## భారత్‌లో మూడురెట్లు పెరిగిన యుఎస్ పెట్టుబడులు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారతీయ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడులు గత పదేళ్లలో మూడురెట్లకు పైగా పెరిగింది.2015లో 130బిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికా పెట్టుబడుల విలువ 2025 నాటికి 390 బిలియన్ డాలర్లకు చేరినట్లు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా స్పష్టంచేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులకు గణనీయమైన పోర్ట్‌ఫోలియో ఎక్స్‌పోజర్ ఉన్న 30 దేశాల జాబితాలో భారత్ 12వ స్థానంలో నిలిచింది. అమెరికా పెట్టుబడులు అత్యధికంగా కేమన్ దీవుల్లో ఉన్నాయి. అక్కడ అమెరికా పెట్టుబడుల విలువ 3.073 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఆ తర్వాత బ్రిటన్‌లో 2.007 ట్రిలియన్ డాలర్లు, కెనడాలో 1.886 ట్రిలియన్ డాలర్లు, జపాన్‌లో 1.483 ట్రిలియన్ డాలర్లు, ఐర్లాండ్‌లో 1.182 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఉన్నాయి.2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడులపై నిర్వహించిన వార్షిక సర్వే ప్రాథమిక గణాంకాలను విడుదల చేశారు. ఈ సర్వేను అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్, ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సంయుక్తంగా నిర్వహించాయి. 2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడుల మొత్తం విలువ సుమారు 19.3 ట్రిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో 15.3 ట్రిలియన్ డాలర్లు విదేశీ ఈక్విటీల్లో, 3.6 ట్రిలియన్ డాలర్లు దీర్ఘకాలిక రుణ సెక్యూరిటీల్లో, 0.4 ట్రిలియన్ డాలర్లు స్వల్పకాలిక రుణ సెక్యూరిటీల్లో ఉన్నాయి. భారతీయ ఈక్విటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల విలువ 2025 చివరి నాటికి 380 బిలియన్ డాలర్లుగా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., Renigunta Road, 3rd Mile Stone, Tirupati-517507 Ph. No. 2238770, Fax:: 08772238790, RNI No.64860/9 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.

3- 9 pg 9:3- 9 pg 9.qxd 9/2/2026 11:44 PM Page 1



# మధుమేహానికి రెండు పార్శ్వాలు



మధుమేహం టైప్ డయాబెటిస్ స్త్రీ, పురుష లిద్దరినీ ఒకే రకంగా బాధించవు. దాని వలన కలిగే ప్రభావాలు వేర్వేరుగా ఉంటాయి. లింగ భేదాన్ని బట్టి వారి కొచ్చే ఆరోగ్య సమస్యలకు వేర్వేరు డయాబెటిస్ నిర్ధారణ తర్వాత మహిళలు మానసిక ఆరోగ్య సమస్యలకు ఎక్కువగా గురవుతుండగా, పురుషుల్లో గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధుల ముప్పు అధికంగా ఉన్నట్లు ఒక తాజా అధ్యయనం తేల్చి చెప్పింది. మరోవైపు, పురుషుల్లో గుండె సంబంధిత వ్యాధులు (కార్డియో వాస్కులర్), కిడ్నీ వైఫల్యం (ఎండ్‌స్టేజ్ రీనల్ డిసీజ్), అధిక రక్త పోటు (హైపర్ టెన్షన్) వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యాయి. అంతే కాకుండా, మహిళలతో పోలిస్తే పురుషుల్లో ఈ సమస్యలు తక్కువ వయసులోనే బయటపడుతున్నట్లు గుర్తించారు. అయితే స్త్రీ, పురుషులిద్దరి లోనూ సాధారణంగా కనిపించిన సమస్య అధిక రక్తపోటు కావడం గమనార్హం. ఈ అధ్యయనం ప్రకారం, డయాబెటిస్ నిర్ధారణ తర్వాత మహిళలు మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. మగ వారితో పోలిస్తే (5.3 ), మహిళల్లో (8.1 ) ఈ సమస్యలు అధికంగా కనిపించాయి. వారు ఆరోగ్య సేవలను ఎక్కువగా వినియోగిం చడం, దీర్ఘకాలిక మందులు వాడటం కూడా ఈ నిర్ధారణ రేట్లు పెరగడానికి ఒక కారణం కావొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రముఖ అంతర్జాతీయ సైన్స్ జర్నల్ 'ప్లాస్ మెడిసిన్'లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమ య్యాయి. లండన్‌లోని క్వీన్ మేరీ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం చేపట్టారు. ఇందుకోసం 2010 నుంచి 2020 మధ్య యూకేలో టైప్ 2 డయాబెటిస్ బారినపడిన 28,720 మంది ఆరోగ్య రికార్డులను విశ్లేషించారు. వ్యాధి నిర్ధారణ అయిన కొన్నేళ్లలో వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. చివరాఖకి ఈ అధ్యయనం తేల్చిందేమిటంటే డయాబెటిస్‌కు మానసిక ఆరోగ్య సమస్యలు తోడైతే, అది స్త్రీ, పురుషులిద్దరి లోనూ అకాల మరణాలకు దారితీస్తుందని పరిశోధకులు తీవ్రంగా హెచ్చరిం చారు. ఈ ఫలితాల నేపథ్యంలో, డయాబెటిస్ చికిత్సా విధానాల్లో వయసు, లింగ భేదాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు సిఫార్సు చేస్తున్నారు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న మహిళలకు మానసిక ఆరోగ్యంపై స్క్రీనింగ్ చేయాలి, పురుషుల్లో గుండె, కిడ్నీల ఆరోగ్యంపై మరింత నిశితంగా పర్యవేక్షి ంచాల్సి

# ఏడ్చారని.. భ్రమలో పెట్టద్దు!



ఏదైనా కావాలి అని పిల్లలు ఏడవడం ఆలస్యం.. 'అమ్మమ్మా.. వద్దమ్మా' అని బతిమాలేస్తాం. అన్నం తిన్ననో మరింకెలాగో మొండికేస్తే చాలు కోరిందల్లా తెచ్చి చేతిలోపెడతాం. ఇలాగైతే వాటి విలువ వాళ్లకెలా తెలుస్తుంది? కాబట్టి.. కిందపడో ఏదైనా గాయం తగిలో ఏడుస్తుంటే వాళ్ల ధ్యాస మళ్లించాలినసందే. బుజ్జగించి ఏడుపు ఆపేలా చూడాల్సిందే. వద్దన్న పనిచేసో.. లేదన్న వస్తువు కావాలనో ఏడుస్తోంటే మాత్రం వాళ్లనలా వదిలేయండి. మనసు చివుక్కుమన్నా.. ఆ గోలకి తల నొప్పి వచ్చినా పట్టించుకోవద్దు. అప్పుడే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం, తమని తాము సంభాళించుకోవడం వంటివి పిల్లలకు తెలుస్తాయి. అలాగే ప్రతి చిన్నదానికీ ఏడుపే పరిష్కారం కాదని తెలుస్తుంది. ఇక అలక! వాళ్లకి వాళ్ల హాని తలపెట్టుకోవడం, ఇంట్లో వస్తువు లను పగులుకొట్టడం వంటివి చేయనంతవరకూ దాన్నీ పట్టించుకోవాల్సిన పనిలేదు. అలాగని అలా చేస్తే ఇవ్వమనీ కాదు. వారించాలి, ఆపడానికి ప్రయత్నించాలి. అంతేకానీ అడిగింది ఇవొవ్వద్దు. అలాకాకుండా అన్నం తినకున్నా, మాట్లాడకుండా కూర్చున్నా, కిందపడి ఏడుస్తున్నా పట్టించుకోవద్దు. లేదంటే 'ఇలా చేస్తేనే కావాల్సినవి వస్తా'యన్న భ్రమలోకి వెళ్లిపోతారు. తీరా పెద్దయ్యాక మార్చా లన్నా కష్టమే కాబట్టి, వదిలేయండి. అంతకుముందు ఇస్తానన్నవీ ఇవ్వొద్దు. అప్పుడు గోలచేస్తే అడిగినవి రాకపోగా.. వచ్చేవీ దక్కకుండా పోతాయని అర్థమవుతుంది.

# ఇంటి తోట కోసం..

ఆరోగ్య కారణాల రీత్యా నేడు అందరి ఇళ్లలో మిద్దెతోటలు, బాల్కనీ తోటలంటూ చాలా మొక్కలను పెంచుతున్నారు. వీటిలో కొన్ని ఆలంకరణ కోసం అయితే, మరికొన్ని ఆరోగ్యం కోసం. మనల్ని సంరక్షించే ఈ మొక్కలు ఆరోగ్యంగానే ఉన్నాయా..! అని ఎప్పుడైనా ఆలోచించారా? వాటిని కాపాడేందుకు సహజ ఎరువులను ఇంట్లోనే ఎలాతయారు చేసుకోవాలో తెలుసుకుందామా.. !

**అరటి తొక్కల నీళ్లు..** మన ఇంట్లో అరటి పండ్లు తిన్న తొక్కలను ముక్కలుగా కోసి ఒక బకెట్ లేదా బాటిల్‌లో వేసి నిండుగా నీటిని నింపాలి. వీటిని ఒక రాత్రంతా నిల్వ చేసి మరుసటి రోజు మొక్కలపై పిచికారీ చేసినా.. మొక్క ఉండే కుండీలో వేసినా అవి ఆరోగ్యంగాపెరుగుతాయి. క్రిమికీటకాలు దరిచేరవు.

**నిమ్మనీరు..** ఇంట్లో వాడేసిన నిమ్మ చెక్కలను బకెట్‌లో వేసి రెండురోజుల తరవాత తొక్కలను వడకట్టాలి. ఈ నీటిని మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వల్ల నేలలో పిహెచ్ స్థాయులు స్థిరంగా ఉంటాయి. వేర్లకు పురుగు పట్టకుండా మొక్కలను కాపాడుతుంది. నిమ్మకి బదులు నారింజ తొక్కలను కూడా వాడవచ్చు.

# సాయిలీలా విలాసాలు



శిరిడీలో సాయిబాబా నివసించే రోజుల్లోనే ఆయన మహిమలు ఒక్కొక్కటిగా వెలుగు చూశాయి. అయితే ఆయన ఎప్పుడూ కూడా కావాలని తన మహిమలు చూపలేదు. భక్తులను ఆదుకోవడానికి ఆయన చేసిన ప్రయత్నాలే .. లీలా విశేషాలుగా మారాయి. తనని విశ్వసించే భక్తులు ఎక్కడ .. ఎలాంటి పరిస్థితుల్లో వున్నా, వాళ్లని గట్టెక్కిస్తూ వచ్చాడు. అందువల్లనే భక్తులు తమ గ్రామాల్లో .. కాలనీలలో ఆయన ఆలయాలు నిర్మిస్తూ వస్తున్నారు. అలా భక్తుల సంకల్పం కారణంగా నిర్మించిన బాబా ఆలయాలలో ఒకటిగా, ఖివట్టిపర్తిఖి కనిపిస్తుంది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలో ఈ ఆలయం దర్శనమిస్తుంది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి దగ్గరలో ఈ ఆలయం కనిపిస్తుంటుంది. సువిశాలమైన ప్రదేశంలో అందంగా తీర్చిదిద్దబడిన ఆలయంలో బాబా అభయాన్నిస్తూ దర్శనమిస్తూ ఉంటాడు. ప్రశాంతమైన వాతావరణంలో నిర్మించబడిన ఈ ఆలయానికి గ్రామస్తులతో పాటు, ఆ మార్గంలో ప్రయాణించే భక్తులు ఎక్కువగా వస్తుంటారు. బాబా దర్శనం వలన మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా, ఆపదలు .. ఆటంకాలు తొలగిపోతాయని చెబుతుంటారు.

# పుచ్చకాయ మజ్జిగ పులుసు



తయారీ విధానం: ముందుగా పుచ్చకాయలో ఎరుపు రంగు ముక్కలు తరిగి పక్కన పెట్టేయాలి. పైన తెలుపు లేదా ఆకుపచ్చ రంగులో ఉండే ముక్కనే మనం మజ్జిగ పులుసు కోసం వాడతాం. పుచ్చకాయపై చెక్కు తీసేసి కాస్త మీడియం సైజు ముక్కలుగా తరగాలి. దాన్ని కుక్కర్లో వేసి కొంచెం ఉప్పు పసుపు జోడించి ఉడికిం చాలి. ఇప్పుడు మజ్జిగలో అల్లం, పచ్చిమిర్చి, కొబ్బరి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, శనగపిండి, బియ్యప్పిండి, మజ్జిగకు సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ఇందాక ఉడికించిన ముక్కలను చల్లారబెట్టి మజ్జిగలో వేయాలి. కొత్తిమీరను సన్నగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు అన్నీ కలిపిన మజ్జిగను పొయ్యి మీద పెట్టాలి. కాస్త మరుగుతుండగా తరిగిన కొత్తిమీరను వేయాలి. రెండు నిమిషాలు ఆగి పొయ్యి ఆపేయాలి. చిన్న మూకుట్లో కొద్దిగా నూనె వేసి, వేడయ్యాక పోపుగింజలు వేసి చిటపటలాడనివ్వాలి. అందులో ఎండు మిరపకాయలను ముక్కలుగా చేసి వేసి చివర్లో కాస్త ఇంగువ, కరివేపాకు వేయాలి. ఇందాక చేసుకున్న మజ్జిగలో ఈ పోపు వేస్తే పుచ్చకాయ మజ్జిగ పులుసు రెడీ!!

# వ్యథ ప్రేమవేరు జీవితం వేరు !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న :నాకు 28 ఏళ్లు. బెంగళూరులోని ఓ మల్టీనేషనల్ కంపెనీలో ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తున్నాను. మా కంపెనీలో పనిచేసే వ్యక్తిని ప్రేమించాను. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించు కున్నాం. కులం వేరు కావడంతో మొదట మా తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పినా, తరువాత అంగీకరించారు. అయితే అతనిది విచ్ఛిన్న కుటుంబం. అతని తల్లి భర్తను వదిలి మరొక వ్యక్తితో వెళ్లి, తరువాత అతడిని కూడా వదిలేసింది. ప్రస్తుతం ఒంటరిగా ఉంటోంది. అతని తమ్ముడు ఓ అత్యాచారం కేసులో నిందితుడని తెలిసింది. అతనికి మద్యం అలవాటు కూడా ఉంది. నేను ఫోన్ సమయానికి లిఫ్ట్ చేయకపోతే పదేపదే ఫోన్ చేసి ఆందోళన చెందుతారు. ఈ విషయాలు తెలిసిన తరువాత అయోమయంగా ఉంది. విచ్ఛిన్న కుటుంబం నుంచి వచ్చిన వారిలో ప్రవర్తనా లోపాలు ఉంటా యని స్నేహితులు చెబుతు న్నారు. ఈ నేపథ్యంలో మంచి సలహా ఇవ్వండి.



**- ఒక సోదరి, చిత్తూరు**

జవాబు: విచ్ఛిన్న కుటుంబంలో పుట్టడం ఎవరి తప్పు కాదు. తల్లిదండ్రుల వైవాహిక జీవితం ఆధారంగా వారి పిల్లల వ్యక్తిత్వాన్ని నిర్ణయించడం సరికాదు. అలాగే తమ్ముడు కేసులో నిందితుడై నందుకు అన్నను తప్పుబట్టలేం. కాబట్టి కుటుంబ నేపథ్యం ఒక్కటే పెళ్లిని తిరస్కరించడానికి కారణం కాకూడదు. అయితే మద్యం అలవాటు, మీ ఫోన్ విషయంలో అతని ప్రవర్తనను మాత్రం నిరక్ష ్యం చేయకండి. మీరు ఫోన్ ఎత్తకపోతే ఆందోళన చెందడం ప్రేమ కావచ్చు. కానీ పదేపదే ఫోన్ చేయడం, అనుమానించడం, మీ వ్యక్తిగత స్వేచ్ఛను నియంత్రించడం అలవాటుగా మారితే అది హెచ్చరిక. పెళ్లికి ముందు అతని మద్యం అలవాటు ఎంతవరకు ఉందో, కోపం వచ్చినప్పుడు ఎలా ప్రవర్తిస్తాడో, మీ ఉద్యోగం, స్నేహితులు, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాడో తెలుసుకోండి. ఆర్థిక బాధ్యతలు, కుటుంబ సభ్యుల జోక్యం, భవిష్యత్ జీవితం గురించి కూడా స్పష్టంగా మాట్లాడుకోండి. ప్రేమ కంటే ముఖ్యమైనది పరస్పర గౌరవం, నమ్మకం, బాధ్యత. అతను తన అలవాట్లను మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాడా? మీ పరిమితులను గౌరవిస్తున్నాడా? అన్నదే అసలు పరీక్ష. కాబట్టి తొందరగా పెళ్లి నిర్ణయం తీసుకోకుండా కొంతకాలం అతని ప్రవర్తనను గమనించండి. వీలైతే పెళ్లికి ముందు కౌన్సెలింగ్ తీసుకోండి. కుటుంబ నేపథ్యం చూసి ప్రేమను వదులుకోవద్దు. కానీ ప్రేమ పేరుతో కనిపిస్తున్న హెచ్చరికలను కూడా విస్మరించవద్దు. ప్రేమ కంటే జీవితం ముఖ్యం కాబట్టి, పెళ్లికి ముందే

# తెర

## 'రోమాంచకం' ఒక ఫ్రెష్ లవ్ స్టోరీ: సుమంత్ ప్రభాస్




బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా 'రోమాం చకం', సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా ఈ నెల 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మా మూవీ కోసం ప్రభాస్‌ని కలవడం చాలా హ్యాపీగా అనిపించింది. నా గతం, నా జర్నీ అంతా ఒక్కసారిగా గుర్తుకువచ్చింది. ఆయనను కలిసే ముందు ఒక ఎక్స్ పెక్టేషన్ తో వెళ్లాం. ప్రభాస్‌చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. మన ఫ్యాన్ బాయ్ అనే ప్రేమ ఆయనలో కనిపించింది. మా కుటుంబంలో ఎవరికీ సినిమా నేపథ్యం లేదు. తెలంగాణ నేపథ్యంతో మేమ్ ఫేమస్ అనే సినిమా చేశాను. ఇక్కడి ఆడియెన్స్ బాగా చూశారు. ఆంధ్ర నేపథ్యంతో గోదారిగట్టుపైన సినిమా చేశాను. ఇంజినీ రింగ్ కంప్లీట్ చేసి ఒక స్టార్టప్ కంపెనీ పెట్టాలని ప్రయత్నించే యువకుడిగా ఈ చిత్రంలో కనిపిస్తాడు. ఆ క్యారెక్టర్ క్యూట్‌గా, ఇన్నోసెంట్‌గా ఉంటుంది. రోమాంచకం సినిమా ఆరేళ్ల నుంచి అరవై ఏళ్ల వరకు ఎవరైనా చూసి ఒకేలా ఎంజాయ్ చేస్తారు. ఫ్యామిలీస్‌తో ఫ్రెండ్స్‌తో ఎవరితో అయినా ఈ మూవీని చూడొచ్చు. నేను హీరోగా రెండు సినిమాలు చేసినా డైరెక్టర్ వేణుగోపాల్ గారు ఆయనకు ఈ క్యారెక్టర్ కు ఎలా ఉండాలో అలా మార్చుకునేందుకు ఆర్నెళ్లు వర్క్ షాప్స్ కండక్ట్ చేశారు. ఈ క్యారెక్టర్ లో ఎలా నటించాలి అనేది నాకు ఐడియా ఉంది. కానీ వర్క్ షాప్స్ తో షార్ప్ అయ్యాను. సందీప్ అన్న ఒక అవార్డ్ ఫంక్షన్ లో కలిసి ఒక క్యూట్ స్టోరీ ఉంది నువ్వు విను అన్నారు. ఆయన చెప్పాడంటే తప్పకుండా బాగుంటుందని కథ విన్నాను. వేణు అన్న చెప్పిన నెరేషన్ రెండున్నర గంటలు ఎంజాయ్ చేశాను. సందీప్ అన్న, ప్రణయ్ అన్న బయటకు అలా కనిపిస్తారు కానీ వాళ్లు చాలా స్వీట్ పర్సన్స్. వాళ్లతో ట్రావెల్ అయిన వాళ్లకు తెలుస్తుంది. హ్యాపీగా అనిపించింది. విజయ్ దేవరకొండ అన్న మా మూవీ ప్రీ రిలీజ్ కు రావడం చాలా హ్యాపీగా అనిపించింది.

## 'బెత్లెహెం కుడుంబ' చిత్రం ప్రిరిలీజ్ ఈవెంట్



నివిన్ పౌలీ, మమితా బైజు జంటగా నటించిన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ బెత్లెహెం కుడుంబ యూనిట్. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇటీవల మలయాళంలో విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 4న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నిర్మాత, హీరో ఫహద్ ఫాసిల్ మాట్లాడుతూ. ఈ మధ్యకాలంలో నేను హైదరాబాద్‌కు తరచూ వస్తున్నాను. ఇది నాకు నా సొంత ఊరులా మారింది. ఇక్కడి ప్రేక్షకుల ప్రేమ, అభిమానం నాకు ఎంతగానో సంతోషాన్ని ఇస్తున్నాయి. హీరో నివిన్ పౌలీ మాట్లాడుతూ.. ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. తెలుగులో రిలీజ్ అవుతున్న నా ఫస్ట్ ఫిల్మ్. తెలుగు ఆడియన్స్ ముందుకు ఈ సినిమాను తీసుకొ స్తున్న మైత్రీ మూవీ మేకర్స్‌కు ధన్యవాదాలు. నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ.. బెత్లెహెం కుడుం' యూనిట్ ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. నైజాంలో మేము మలయాళం వెర్షన్ రిలీజ్ చేశాము. ఆ మలయాళం వెర్షన్ దాదాపు 60 లక్షలు గ్రాస్ చేసింది. మనకి ఇరుముడిలాగా ఈ సినిమా మలయాళంలో 200 కోట్లు కలెక్ట్ చేసింది. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ.. ఈ సినిమా మలయాళంలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అదే హిట్ ఇక్కడ కూడా కొనసాగుతుందని నమ్ముతున్నాము. డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సినిమా మలయాళం వెర్షన్‌లో అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ గిరీష్ ఏడీ మాట్లాడుతూ.. తెలుగు ఆడియన్స్ అంటే మాకు చాలా గౌరవం. ప్రేమలు సినిమాకు మీరు ఎంతో ప్రేమను ఇచ్చారు. మీకు ఈ సినిమా కూడా నచ్చుతుందని నమ్ముతున్నాను. శ్యామ్ మోహన్ మాట్లాడుతూ..నేను తెలుగులో ఒక సినిమా చేస్తున్నాను.

## 'రంభ ఊర్వశి మేనక'తో హ్యాపీగా నవ్వుకుంటారు: అల్లరి నరేష్



**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**
నాది చాలా ఎంటర్టైనింగ్ ఉండే క్యారెక్టర్. అందరి దగ్గర అప్పులు చేసి ఉంటాడు. తనని ఎవరు ఊర్లో నమ్మరు. అందరూ కొంచెం నెగిటివ్‌గా అనుకునే క్యారెక్టర్. తనకి చాలా కష్టాలు వస్తుంటాయి.

**ఇందులో కామెడీ ఎలా ఉండబోతోంది?**
ఆడియన్స్ కామెడీని చూసే విధానం మారింది. నా బడీ లాంగ్వేజ్ సరిపడే కామెడీని డైరెక్టర్ డిజైన్ చేశారు. అలాగే స్వర్గం, నరకం, ఇంద్రలోకం ఇలాంటి కథలు చూసి చాలా కాలం అయింది. కచ్చితంగా ఆడియన్స్, అలాగే చిన్నపిల్లలు చాలా ఎక్సైట్ అవుతారు. .

**వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి క్యారెక్టర్స్ గురించి?**
శ్రీనివాస్ రెడ్డి గారు, పెద్ద నరేష్ గారు కలిసి నాతో ట్రావెల్ అవుతుంటారు. మా మధ్య కామెడీ చాలా హిలేరియస్‌గా ఉంటుంది. అలాగే కిషోర్ , అజయ్ గారు, తారక్ పొన్నప్ప చాలా క్యారెక్టర్లు ఉన్నాయి. అన్నీ కూడా చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంటాయి. వెన్నెల కిషోర్ గారిది చాలా ఫన్ క్యారెక్టర్. చాలా కొత్తగా ఉంటుంది. ఇంద్రుడు కూడా ఇంగ్లీష్ మాట్లాడే క్యారెక్టర్. మధ్య మధ్యలో హిందీలో కూడా వస్తుంటాయి. ఎందుకంటే దేవుడికి అన్ని భాషలు వస్తాయి కదా.

**దర్శకత్వం చేయాలని ఆలోచన ఉందా?**
ప్రస్తుతానికి నా దృష్టి మొత్తం నటనపైనే ఉంది. నటుడిగా మంచి విజయవంతమైన చిత్రాలు చేయడం పైన నా దృష్టి ఉంది.

**సుడిగాడు 2 సీక్వెల్ గురించి?**
సుడిగాడు 2 చేయాలని నాకూ ఉంది. కాకపోతే ఒకప్పటి పరిస్థితులకి, ఇప్పుడు పరిస్థితులకి చాలా మార్పులు వచ్చాయి.

**ఇప్పటి యంగ్ డైరెక్టర్స్ లో ఎవరితో సినిమా చేయాలని ఉంది?**
నాకు రితేష్ రానా స్టైల్ చాలా నచ్చింది. మత్తు వదలరా సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన కథల్లో చాలా డీటెయిల్‌గా ఉంటుంది.

**'మహర్షి' తర్వాత మీ నుంచి ఎక్కువగా మల్టీస్టారర్స్ రాలేదనిపిస్తుంది?**
శంభో శివ శంభో నుంచి మల్టీస్టారర్ కథలలో చేస్తున్నాను. అలాంటి మంచి కథలతో దర్శకులు వచ్చినప్పుడు ఖచ్చితంగా చేస్తాను. .


**చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ గురించి?**
తనతో ఫస్ట్ టైమ్ ఈ సినిమా చేస్తున్నాను. తను మంచి ట్రెండ్‌లో ఉన్న మ్యూజిక్ డైరెక్టర్. ఇందులో నాకు సురభికి ఒక సాంగ్ ఉంది.

## 'మా రాముడు అందరివాడు' మంచి విజయం సాధిస్తుంది : సుమన్



'మా రాముడు అందరివాడు' దమ్మున్న సినిమా : హీరో శ్రీరామ్మా రాముడు అందరివాడు చిత్రంలోని ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది: చిత్ర దర్శకుడు యుద్ధనపూడి మైకిల్ 'మా రాముడు అందరివాడు' చిత్ర విజయంపై నమ్మకంగా ఉన్నాం : నిర్మాత, విలన్ లక్ష్మణరావుఅనుముల ప్రొడక్షన్స్, శ్రీరామ్ క్రియేషన్స్ బ్యానర్లపై అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మిస్తున్న చిత్రం మా రాముడు అందరివాడు. యుద్ధనపూడి మైకిల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీరామ్, స్వాతి మందాడి జంటగా నటించారు. సుమన్, సమ్మెట గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రల్లో నటించారు. ఆనంద భారతి, గడ్డం నవీన్, చిట్టిబాబు, గోల్డ్ రెడ్డి ఇతర పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు సుమన్ మాట్లాడుతూ ..సినీ ఇండస్ట్రీలో గ్లామర్ కంటే టాలెంట్ ముఖ్యమని ఇప్పటికే చాలామంది నిరూపించారు. ఈ సినిమా హీరో శ్రీరామ్‌లో కూడా మంచి టాలెంట్ ఉంది. డ్యూయెల్ రోల్‌లో ఆయన పెర్ఫార్మెన్స్ బాగా చేశారు. నిర్మాత అనుముల లక్ష్మణరావు మాట్లాడుతూ.. మా సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వచ్చింది. ఈ చిత్రాన్ని నిర్మిస్తూనే, ఇందులో విలన్ పాత్ర పోషించా. ఫస్టాఫ్‌లో వైల్డ్ విలన్‌గా కనిపిస్తా. దర్శకుడు యుద్ధనపూడి మైకిల్ మాట్లాడుతూ.. దాదాపు పద్నాలుగు నెలలు ఈ సినిమాతో జర్నీ చేశాం. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని అవన్నీ దాటుకుని సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకొస్తున్నాం.

## 'దేవరాయ' శ్రీకృష్ణదేవరాయగా కిచ్చా సుదీప



అభినయ చక్రవర్తి కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ స్పెక్టాకిల్ ' దేవరాయ' టైటిల్ అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. విజయనగర సామ్రాజ్యంలోని దిగ్గజ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయగా కిచ్చా సుదీప్‌ను మేకర్స్ మజెస్టిక్ అవతార్‌లో పరిచయం చేశారు. టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుప్రియన్వి పిక్చర్ స్టూడియోపై ప్రియ సుదీప్ సమర్పిస్తున్నారు. 'దేవరాయ' టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో సినిమా ప్రపంచాన్ని అద్భుతంగా పరిచయం చేస్తోంది. భారీ స్థాయిలో, చారిత్రక వైభవంతో తెరకెక్కుతున్న సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. విజువల్స్‌తో పాటు గౌర హరి అందించిన పవర్‌ఫుల్, మజెస్టిక్ స్కోర్ అనుభూతిని మరింత ఎలివేట్ చేసింది. రాజసంతో కూడిన అవతార్‌లో సుదీప్ అద్భుతమైన ఇంపాక్ట్ చూపించారు. అద్భుతమైన సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన ఆయన.. ప్రత్యేకంగా డిజైన్ చేసిన కిరీటం, టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో, పోస్టర్‌లోని విజువల్ డీటెయిలింగ్ ఆకట్టుకుంటోంది. 'చరిత్రను మలిచిన సామ్రాజ్యం. ఒక యుగాన్ని నిర్వచించిన రాజు. కాలాన్ని దాటి జీవించే ఒక లెజెండ్.'అనే మూడు శక్తివంతమైన ఆలోచనలతో మేకర్స్ దేవరాయ్య ను పరిచయం చేశారు. తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, పాత్రల్లో ఇంటెన్సిటీని చూపించే నటుడిగా గుర్తింపు పొందిన సుదీప్.. ఈ పాత్ర కోసం మజెస్టిక్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఆయన ఫస్ట్ లుక్‌లో రాజసం, పవర్, గౌరవం అద్భుతంగా కనిపిస్తున్నాయి. గ్రాండ్ విజువల్ ట్రీట్‌మెంట్ మరింత వైభవంగా ఉంది. 2027 డిసెంబర్‌లో ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది, మేకర్స్ ప్రమోషనల్ జర్నీని గ్రాండ్‌గా ప్రారంభించారు.

## 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' నాలుగో పాట 'సబ్‌కో' విడుదల



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్థ్ నుంచి నాలుగో పాట 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' నాలుగో పాటగా 'సబ్‌కో' విడుదలసబ్‌కో' నేడు విడుదలైంది. ఇప్పటికే సినిమాపై, ఆల్బమ్ లోని పాటలపై మంచి ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో విడుద లైన ఈ పాట మరింత ఉత్సాహభరితమైన మ్యూజికల్ ఫ్లేవర్‌ను అందిస్తోంది. అత్యంత ప్రతిభావంతుడైన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరపరిచిన 'సబ్‌కో' పాటను సంజిత్ హెగ్డే, సితార కృష్ణ కుమార్ ఆలపించారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన ఆకట్టుకునే స్వరకల్పన పాటకు ప్రత్యేకమైన, ఆహ్లాదకరమైన వైబ్‌ను తీసుకొచ్చింది. ఈ పాటకు శ్రీ హర్ష ఇమాని సాహిత్యం అందించారు. గుంటూరులోని జుజుగి కాలేజీలో విద్యార్థుల ఉత్సాహభరిత సమక్షంలో సబ్‌కో పాటను విడుదల చేశారు. విద్యార్థుల సందడి, ఉత్సాహంతో పాట లాంచ్ కార్యక్రమం ఎంతో జోష్‌గా, ప్రత్యేకంగా జరిగింది. ఇప్పటికే ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్థ్‌కు సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియాలో మంచి బజ్‌ను క్రియేట్ చేస్తుండగా, తాజాగా విడుదలైన సబ్‌కో పాట ఆ క్రేజ్‌ను మరింత పెంచుతోంది. ప్రస్తుతం చిత్ర బృందం విస్తృత స్థాయిలో ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు కాలేజీలు, నగరాలను సందర్శిస్తూ విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమవుతున్నారు. మరోవైపు వరుసగా ప్రమోషనల్ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నారు. చిత్ర బృందం చేస్తున్న ఈ విస్తృత ప్రచారం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానున్న ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్‌పై మరింత ఆసక్తిని పెంచుతోంది.

3-9Pg8exHMNWJQE:3-9Pg8exHMNWJQE.qxd 9/3/2026 12:02 AM Page 1



# ఎంఎస్ఎంఇ పార్కుల ద్వారా 1.03లక్షల మందికి ఉపాధి

## ● ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తల సాధనే ధ్యేయం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని, ఇందులో భాగంగా ప్రతినియోజకవర్గంలోనూ ఒక యంఎస్ఎంఇ పార్కును ఏర్పాటు చేస్తున్నామని, వీటి ద్వారా 1.03లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ భవనంలో బుధవారం ఎంఎస్ఎంఇ గ్రోత్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఇప్పటి వరకు 19 నియోజకవర్గాల్లో యంఎస్ఎంఇ పార్కులు ప్రారంభించగా, మరో 139 పార్కుల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. వీటి ద్వారా రూ.8 వేల కోట్ల పెట్టుబడితో 2876 పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త ఇండస్ట్రీల ఏర్పాటుకు నియంతణ పథకంలో రూ.300 కోట్లు కేటాయిస్తున్నామన్నారు. ప్రతి ఇంట్లోనూ ఒకపారిశ్రామిక వేత్త ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. డ్వాక్రా రుణాలపై ప్రతిఏటా రూ.33,500 వరకు ప్రోసెసింగ్‌ఫీజను రద్దుచేసినట్లు కొండపల్లి తెలియచేసారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ, కుటుంబాల సమగ్ర ఆర్థికాభివృద్ధికి విద్య, వృత్తి నైపుణ్యం మరియు స్వయం ఉపాధి ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ ్మశ, పరిశ్రమల అభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విశ్వ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. సుధాకర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎం. మధు, గ్రామీణాభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల పథక సంచాలకులు, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సదస్సులో ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య సంస్థల ప్రతినిధులు హాజరై అంతర్జాల ఆధారిత వ్యాపారం, ఉత్పత్తుల అమ్మకాలు, దేశీయ, అంతర్జాతీయ విపణి అనుసంధానం, ఆధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాలపై శిక్షణార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ ప్రభుత్వ శిక్షణా కేంద్రాల నిరుద్యోగ యువతీ యువకులు, సాంకేతిక విద్యార్థులు మరియు స్థానిక పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతలో స్వయం ఉపాధిని పెంపొందించి, ఎన్టీఆర్ జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని మంత్రి వివరించారు. ఈవర్క్‌షాప్‌లో మెటా, అమెజాన్, గ్లోబల్ సెల్లింగ్, వాల్‌మార్ట్ వృద్ధి, సిఐఐ–నీతి ఆయోగ్ వంటి అంతర్జాతీయ, జాతీయసంస్థలు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను పరిశీలించారు.

## కోటప్పకొండ ఆలయంలో మంత్రి లోకేష్



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం నర్సరావుపేట సమీపంలోని కోటప్పకొండ దేవాలయాన్ని మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు వేదపండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు మంత్రి లోకేష్‌ను ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి.చంద్రశేఖర్ రావు, సూపరింటెండెంట్ సీహెచ్. శ్రీనివాసరావుతో పాటు పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## హాజ్‌యాత్రీకులకు వైద్యపరీక్షలు నిర్వహించాలి

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** హాజ్‌యాత్రకు తాత్కాలికంగా ఎంపికయిన యాత్రీకులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని హాజ్‌కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా ప్రజారోగ్యశాఖ కమీషనర్ వీరపా ండ్యన్‌కు లేఖ రాసారు. హాజ్ కమీటీ ఆఫ్ ఇండియా జారీచేసిన సర్క్యులర్ ప్రకారం తాత్కాలికంగా ఎంపికయిన ప్రతి యాత్రీకుడు తప్పనిసరిగా మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హాజ్‌యాత్రీకులు పెద్దసంఖ్యలో తాత్కాలికంగా ఎంపికయినందున వారికి వైద్యపరీక్షలు చేసి మెడికల్ ఫిట్‌నెస్ పత్రాలు అందచేసేలా అన్ని జిల్లాల వైద్యఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. హాజ్‌కమిటీ ఆఫ్ ఇండియా నిర్దేశించిన గడువులోగా సర్టిఫికెట్‌లు అందచేయాలని కోరారు.

## రేషన్ దుకాణాల్లో ముమ్మర తనిఖీలు

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు బి.కాంతారావు బుధవారం ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు రేషన్ దుకాణాలు, అంగన్‌వాడి కేంద్రాలు, మధ్యాహ్నభోజన పథకం అమలు తీరను తనిఖీ చేసారు. విజయవాడ సింగ్‌నగర్ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారుల హాజరు కన్న ఎక్కువ మందిని నమోదు చేయటంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. నిర్వాహకురాలిపై చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం రేషన్ దుకాణాన్ని, నిడమానూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును పరిశీలించి భోజనం రుచి చూసారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నాగార్జున వర్సిటీ పూర్వవిద్యార్థుల సమావేశం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయంలో పూర్వవిద్యార్థ్ల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇదే విశ్వవిద్యాలయంలో సుధీర్ఘకాలం విద్యనభ్యసించి పలు కోర్సులు పూర్తిచేసి పట్టాలు అందుకున్న పూర్వవిద్యార్థి రవికుమార్ బొప్పనను సహచరులు సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ పి.పూర్ణచంద్రరావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఏ.రహమాన్ సాహెబ్, అధ్యాపకులు డాక్టర్ జి.జ్యోతి, డాక్టర్ ఎస్.గీతాసోని, డాక్టర్ కె.రాజేష్, డాక్టర్ చ.రాజీవ్ తదితరులు పాల్గొన్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని కేరింతలతో గడిపారు.

## హార్ముజ్ జలసంధి మా ఆధీనంలోనే



**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కీలకమైన హార్మ్యాజ్ జలసంధిపై తమకు దాదాపు పూర్తి నియంత్రణ ఉందని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంపై అక్కడి ప్రజలు ఎప్పుడు తిరగబడతారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇరాన్ లక్ష్యంగా అమెరికా సైన్యం తాజాగా వైమానిక దాడులు జరిపిన కొద్ది గంటలకే ట్రంప్ తనట్రూత్ సోషల్ ఖాతాలో ఈ పోస్ట్ పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్‌ను చర్చల కోసం ఒత్తిడి చేస్తున్నట్టు వస్తున్న వార్తలను ట్రంప్ తోసిపుచ్చారు. నేను ఇరాన్‌ను చర్చలకు రమ్మని బలవంతం చేయడం లేదు. వాళ్లతో ఎటువంటి ఒప్పందం చేసుకున్నా నాకు అనవసరమని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితులే తనకు అనుకూలంగా ఉన్నాయని, హార్మ్యాజ్ జలసంధిపై తమకు పూర్తి పట్టు దొరికిందన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ప్రాణం కాపాడిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే రాజగోపాల్‌కు సత్కారం



**జగ్గయ్యపేట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పోలీస్ కానిస్టేబుల్, క్షణక్షణం మృత్యువుకు చేరువవుతున్న విషమ పరిస్థితుల్లో ప్రాణాన్ని నిలబెట్టేందుకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేసిన ప్రయత్నం, సహాయం మానవత్వాన్ని పాదుకొల్పింది. ఇటీవల విజయవాడవద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇక కానిస్టేబుల్ బ్రతకటం కష్టమని అందరూ భావిస్తున్న సందర్భంలో ఆపద్బాంధవుడిగా వచ్చి క్షణం కూడా వృధా కానివ్వకుండా స్వయంగా సిపిఆర్ అందిస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్ చేసిన ప్రయత్నం కానిస్టేబుల్ ప్రాణాన్ని నిలిపింది. ఈ సంఘటన పట్ల ఒక కుటుంబానికి ఊపిరి అందించిన మానవత్వానికి చలించిన విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు బుధవారం ఎమ్మెల్యే రాజగోపాల్‌ను అక్కునచేర్చుకుని ఆత్మీయ సత్కారం చేశారు.

ఇటీవల జగ్గయ్యపేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ పఠాన్ నాయక్ విజయవాడ కనకదుర్గమ్మ ఫ్లైఓవర్‌పై జరిగిన ప్రమాదంలో రక్తం ఒడ్డుతూ స్పృహ కోల్పోయాడు. అదే మార్గంలో వస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ గమనించి వెంటనే వైద్య సిబ్బంది వచ్చేవరకు వేచిచూడకుండా సిపిఆర్ (కార్డియో పర్మనరీ రిససటేషన్) చేస్తూ కానిస్టేబుల్‌కు ప్రథమ చికిత్స చేయిస్తూ అంబులెన్స్‌ను రప్పించి ఆసుపత్రికి తరలింపజేసి వైద్యాధికారులకు ఫోన్‌చేసి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం ఫలించటంతో సదరు కానిస్టేబుల్ వైద్య చికిత్సతో కోలుకున్నాడు.

ఈసందర్భంగా విజయవాడ సిపి రాజశేఖరబాబు ఎమ్మెల్యే రాజగోపాల్‌ను అభినందిస్తూ అ ప్రమత్తత, సేవాభావం, మానవతా దృక్పధం సమాజానికి ఆదర్శమన్నారు. గాయపడిన వ్యక్తి ఎవరనేది చూడకుండా తక్షణ సహాయం, సేవ అందించటం స్ఫూర్తిదాయకమంటూ రాజగోపాల్‌ను కొనియాడారు. జగ్గయ్యపేట ప్రాంతంలో ఎక్కడ ఎప్పుడు ప్రమాదం జరిగినా 108 అంబులెన్స్ కంటే ముందుండే ఎమ్మెల్యే రాజగోపాల్ చాలాసార్లు ఈరీతిన క్షతగాత్రులను ఆదుకున్నారు. అందుకే సామాజిక మాధ్యమాల్లో మానవత్వం, నైతికత అంటూ రాజగోపాల్‌పై నెటిజనులు అభినందనలు వైరల్ చేస్తుండటం గమనార్హం!



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ మహాసభల పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

## విజయవాడలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్

# జాతీయ మహాసభలు

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ మహాసభలను విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశాన్ని ఈ నెల 5న నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అసమ్మతి తెలిపే హక్కులపై ఆణచివేత– భారత రాజ్యాంగం ఏం చెబుతోంది అనే అంశంపై సెమినార్‌ను నిర్వహిస్తున్నామని ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సెమినార్‌లో ముఖ్యవక్తగా ప్రొఫెసర్, మాజీ జాతీయ జుడీషియల్ అకాడమీ చైర్మన్, ఫౌండర్ చైర్మన్, సుప్రీం కోర్టు మేనేజ్‌మెంట్ సిస్టం, మాజీ డైరెక్టర్(వైస్ ఛాన్సిలర్), జాతీయ లా స్కూల్, బెంగుళూరు జి.మోహన్ గోపాల్ పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఐలు జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు బాకాస్ రంజన్ భట్టాచార్య, ఐలు జాతీయ ప్రధాన కార్యదర్శి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పివి సురేంద్రనాథ్, ఐలు జాతీయ ఉపాధ్యక్షులు కె.ఇలంగో, కొల్లి సత్యన్నారాయణ, ఐలు తెలంగాణ ప్రధాన కార్యాదర్శి కె.పార్థసారథిలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సెమినార్ ప్రచార్ పోస్టర్‌ను బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లక్ష్మీనారాయణ, సీనియర్ న్యాయవాదులైన చేకూరి శ్రీపతిరావు, పూనూరు గౌతంరెడ్డి, బిబిఎ ప్రధాన కార్యదర్శి వల్లిబోయిన కిరణ్, సప్పా రమేష్, సివి.సుబ్రహ్మణ్యేశ్వరావు, చిలువేర మార్కండేయ, ఆలూరి సుధాకరరావు, వి.కోటేశ్వరరావు, వి.రాజారత్నం, చేకూరి శ్రీపతి రావు తదితర న్యాయవాదులతో కలిసి విడుదల చేశారు. వీరందరూ కలిసి న్యాయస్థానాల ప్రాంగణంలో సెమినార్ పాల్గొనవల్సిందిగా న్యాయవాదులతో కలిసి ప్రచారం చేశారు. కావున న్యాయవాదులు, నగర ప్రముఖులు, ప్రజలు ఈ సెమినార్‌లో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

# నేపాల్‌కు మరోసారి వరదల ముప్పు



**ఖాట్మండు, సెప్టెంబరు 2:** హిమాలయ దేశం నేపాల్‌ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా ఉండటంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రధాన నదులు ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకర స్థాయికి చేరువయ్యాయి. ఈ నేపథ్యం లో, అధికారులు దేశంలోని మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు వరద హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉం డాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. నేపాల్ హైడ్రాలజీ అండ్ మెటియరాలజీ విభాగం ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ వెల్లడించిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 6 గంటల నాటికి మూడు ప్రధాన నదుల్లో నీటిమట్టాలు హెచ్చరిక స్థాయిని దాటాయి. సింధూలి జిల్లాలోని సన్ కోశీ నది, గూర్ఖా జిల్లాలోని బుధి గండకి నది, దడెల్ధురా జిల్లాలోని మహాకాళి నదుల్లో నీటి ప్రవాహం ఆందోళనకరంగా ఉంది. ఈ నదుల్లో నీటిమట్టం మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, లమ్‌జంగ్ జిల్లాలోని మర్స్యంగ్ది నదిలో ప్రవాహం ఇప్పటికే ప్రమాదకర స్థాయిని దాటింది. నిన్న రాత్రి 11:15 గంటలకు భుకుం దెబెసి వాటర్ లెవెల్ మానిటరింగ్ కేంద్రం వద్ద ఈ నది ప్రమాద స్థాయిని దాటినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ నదిలో నీటిమట్టం ఇంకా పెరుగుతూనే ఉందని, ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ పేర్కొంది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పు ఎక్కువగా ఉందని హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) ప్రజలకు కీలక సూచనలు చేసింది. ముఖ్యంగా మర్స్యంగి నది దిగువ ప్రాం తాల ప్రజలు వెంటనే అప్రమత్తం కావాలని కోరింది. నదీ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం రాజధాని ఖాట్మండు సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలు అధికారిక హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

# మిలటరీ ఆయుధాల చోరీపై కొనసాగుతున్న విచారణ

### ఢిల్లీ నుంచి రక్షణ శాఖ ఉన్నతాధికారుల రాక

### రంగంలోకి ఎన్ఐఎ

### అదుపులో 12 మంది అనుమానితులు?

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో గల మద్రాస్ రిజిమెంట్ ఆయుధ గోదాము నుంచి చోరీ అయిన ఆ యుధాల ఉదంతంపై పోలీసులతో పాటు మిలటరీ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఇందులోని నిజానిజాలను వెలికి తీసేందుకు ఢిల్లీ నుంచి రక్షణ శాఖ ఉన్నతాధికారులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకుని విచారణ తీరు తెన్నులను పరిశీలించారు. మరోవైపు ఆయుధాలు అసాంఘీక శక్తుల చేతికి చిక్కాయా? అనే కోణంపై విచారిం చేందుకు జాతీయ దర్యాప్తు బృందం (ఎన్ఐఎ) రంగంలో దిగింది. విశ్వసనీయ స మాచారం మేరకు చోరీ అయిన మిలటరీ ఆయుధాలు ఇదే ప్రాంతంలో దాచి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ కేసులో 12 మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దీనికి సంబంధించిన మిస్టరీ రెండు మూడు రోజుల్లో వీడే వీలుందని తెలుస్తోంది. రక్షణ శాఖలో దక్షిణాది ప్రాంతంలో కీలకమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో మద్రాస్ రిజిమెంట్‌కు సంబంధించిన ఆయుధ గోదాము నుంచి నాలుగు ఎకె 47, ఒక ఇన్సాస్ తుపాకి, ఆరు పిస్టళ్లు, బైనాక్యులర్లు, మరికొంత మందుగుండు సామాగ్రి చోరీ అవడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఆదివారం అర్థరాత్రి జరిగిన ఆయుధాల చోరీపై సోమవారం మధ్యాహ్నం మద్రాస్ రిజిమెంట్‌కు చెందిన లెఫ్టినె ంట్ కల్నల్ మయాంక్ గోవిత్రికర్ బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై పోలీసులు బిఎన్ఎస్ 331, 305 సెక్షన్ల కింద కేసు నమో దు చేసి విచారణ చేబట్టడం విదితమే. ఒక పథకం ప్రకారం గుర్తు తెలియని దుండగులు ఆయుధాలు భద్రపరిచే గోదాము సమీపంలో గల సిసి కెమెరాలను పనిచేయకుండా చేసి తుపాకులను చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. సిసి కెమెరాలు పనిచేయకుండా అధునాతన ఫ్రీక్వెన్సీ గల జామర్ వాడి వుంటారని పోలీసులు అనుమానిస్తు న్నారు. ఈ తరహా జామర్‌ను వాడితే సిసి కెమెరాలు తాత్కాలికంగా పనిచేయవు. ఆయుధాల చోరీ తరువాత సమీపంలోని గోడను దూకి దుండగులు పారిపోయినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. దుండగులు పారిపోయన ప్రాంతం లో తూటాలు వుంచే ఒక మ్యాగజైన్ కిందపడి వుండగా దానిని పోలీసులు జప్తు చేశారు. బరువైన తుపాకులను కనీసం నలుగురు లేదా ఐదు గురు వ్యక్తులు చోరీ చేసి వుంటారని పోలీ సులతో పాటు మిలటరీ అధికారులు అనుమాని స్తున్నారు. చోరీ తరువాత దుండగులు పారిపోయిన ప్రాంతంలో మ్యాగజైన్ లభ్యమవడంతో ఆయుధాలు ఇదే ప్రాంతంలో దాచివుంటారని పోలీసులతో పాటు మిలటరీ అధికారులు అనుమానిస్తున్నారు. ఆయుధాల చోరీ వెనుక మిలటరీ విభాగానికి చెందిన కొందరి పాత్రపై రక్షణశాఖ అధికారులకు ఆధారాలు లభించినట్లు తెలి సింది. పోలీసులకు కూడా దీనికి సంబంధించి కొన్ని ఆధారాలు లభించాయని సమాచారం. ఈ నేపథ్యంలో 12 మంది అనుమానితులను పోలీసులు అ దుపులోకి తీసుకుని మిలటరీ అధికారులతో కలిసి సంయుక్తంగా విచారిస్తున్నట్లు తెలిసింది. ఆయుధాల కోసం కంటోన్మెంట్ ప్రాంతంలో అనుమానిత ప్రాంతాలు, చెట్లు, పొదల్లో జాగిలాలతో కలిసి పోలీసు, మిలటరీ అధికారులు గాలింపు నిర్వహిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో ప నిచేసిన వారిని కూడా విచారిస్తున్నారు. ఆయుధాల చోరీ జరిగిన ప్రాంతంతో పాటు కంటోన్మెంట్ పరిధిలోని అన్ని మిలటరీ స్థావరాల వద్ద గ ల సిసి కెమెరాలను పోలీసులు, మిలటరీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆయుధాలు చోరీ జరిగిన రాత్రి ఈ ప్రాంతంలో సంచరించిన అనుమానిత వాహనాలు, వ్యక్తుల గురించి ఆరా తీస్తున్నారు.

**మిలటరీ అధికారుల మధ్య విబేధాలపైనా పోలీసుల ఆరా:** ఇదిలావుండగా మిలటరీ ఆయుధాల చోరీకి సంబంధించి ఈ ప్రాంతంలోని మిలటరీ అధికారుల మధ్య ఏమైనా విబేధాలువున్నాయా? అనేకోణంలో పోలీసులు విచారిస్తు న్నారు. అధికారులు, సిబ్బంది మధ్య కొన్నిసార్లు తలెత్తే విబేధాల వల్ల అక్కడ పనిచేసే కొందరు ఆయుధాలను దాచి వుంచడం లేదా,పారవేయడం చేస్తుంటారని వచ్చిన వార్తలపై పోలీసులు ఈ అంశానికి ప్రాధాన్యత ఇస్తు న్నారు.ఈ తరహా ఘటనలు ఇంతకు ముందు ఎక్కడైనా జరిగిందా? అనే అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు.

**రంగంలోకి ఎన్ఐఎ:** మరోవైపు సికింద్రాబాద్ కంటో న్మెంట్‌లో మిలటరీ ఆయుధాల చోరీపై ఎన్ఐఎ రంగం లోకి దిగింది. ఈ ఆయుధాలు ఒకవేళ అసాంఘీక శక్తుల చేతికి చిక్కితే? పర్యవసానాలపై విచారించేందుకు ఆ విభాగం అధికారులు ఘటనా స్థలిని పరిశీలించారు. దీనిపై మిలటరీ అధికారులతో పా టు పోలీసుల నుంచి వారు వివరాలు సేకరించారు.

## తెలంగాణలో ధరల మోత

### రిటైల్ ద్రవ్యోల్బణం 6.32 శాతంతో అగ్రస్థానం

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో సామాన్య ప్రజలపై ధరల పిడుగు పడుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింతకష్టంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది జులైలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.32 శాతంగా నమోదైంది. ప్రధాన రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలో నమోదైన ద్రవ్యోల్బణం అత్యధికం. జనవరి నుంచి జులై వరకు వరుసగా ఏడు నెలల పాటు అత్యధిక ద్రవ్యోల్బణం నమోదు చేసిన రాష్ట్రంగా కొనసాగింది. జనవరిలో 4.92 శాతం, ఫిబ్రవరిలో 5.02, మార్చిలో 5.83, ఏప్రిల్‌లో 5.81, మేలో 6.15, జూన్‌లో 6.36, జులైలో 6.32 శాతంగా ఉంది. జూన్‌తో పోలిస్తే కొద్దిగా తగ్గినా 6 శాతానికి పైగా ఉండటంతో దేశంలోనే అత్యధిక ద్రవ్యోల్బణం నమోదైన రాష్ట్రంగా తెలంగాణా తొలి స్థానంలోనే నిలిచింది. ఇక జులైలో గ్రామీణ ద్రవ్యోల్బణం 6.86 శాతం, పట్టణాల్లో 5.92 శాతం నమోదైంది. ప్రధానంగా వ్యవసాయ కుటుంబాలు, కూలీలు, తక్కువ ఆదాయ వర్గాలపై ఈ పెరుగుదల ప్రభావం పడుతోంది. తెలంగాణ తర్వాత ఆంధ్రప్రదేశ్ 5.72, తమిళనాడు 5.44, మధ్యప్రదేశ్ 4.91, కర్ణాటక 4.89తో ఉన్నాయి. దేశ వ్యాప్తంగా రిటైల్ ద్రవ్యోల్బణం 4.45 శాతంగా ఉంది. తెలంగాణలో వినియోగదారుల ధరల సూచిక విలువ 110.06 పాయింట్లుగా నమోదై ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉంది. నిత్యావసరాల ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా కేంద్రం భావిస్తోంది. నిత్యావసరాలను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావడమే అని తెలుస్తోంది. పాలు, కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలు రవాణా ఖర్చుతో కలిపి బాగా ఖరీదుగా మారుతున్నాయి. దీంతో ఆదాయం పెరగని సామాన్య కుటుంబాల కొనుగోలు శక్తి తగ్గే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# 7 రాష్ట్రాలలో టోల్ ప్లాజాలపై ఇడి దాడులు

### అనధికార యాప్‌లతో నిధుల మళ్లింపుపై విచారణ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాలలో జాతీయ రహదారుల ప్రాదికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ)కు చెందిన టో ల్ ప్లాజాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. టోల్ ప్లాజాల వద్ద అ నధకార సాఫ్ట్‌వేర్ యాప్‌లను వాడుతూ, నకిలీ టోల్ రసీదులు సృష్టించి, వాహనదారుల నుంచి తీసు కుంటున్న డబ్బులను ఇక్కడి నిర్వాహకులు కాజేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఇడి అధికారులు విచారణ చేబట్టారు. ఇదే అంశానికి సంబంధించి నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌లను పరిగణలోకి తీసుకున్న ఇడి అధికారులు మనీలాండరింగ్ చట్టం కింద చర్యలు చేబట్టారు.

ఉత్తరప్రదేశ్, మహా రాష్ట్ర, రాజస్తాన్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలోని 14 టోల్ ప్లాజాలలో ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వ హించారు. పలు టోల్ ప్లాజాల వద్ద అక్కడి నిర్వాహకులు అనధికార సాఫ్ట్‌వేర్‌ను వాడి ప్రభు త్వ ఖజానాకు అందాల్సి న నిధులను కాజేసినట్లు ఆధారాలు లభించినట్లు ఈడీ అధికారులు తెలి పారు. కొన్నిచోట్ల నకిలీ యాప్‌లు వాడినట్లు ఆధా రాలు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా డిజిటల్ డాక్యుమెం టరీ సాక్ష్యాల ను ఈడీ అధికారులు జప్తు చేశారు.

ఈ దాడులకు సంబంధించి పలు టోల్ ప్లాజా నిర్వాహకులకు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు.

# జాతీయ ప్రాధాన్యకట్టడం 'గొల్లలగుడి'

### పురావస్తు అధ్యయన విభాగం గుర్తింపు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు 2:** తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల గొల్లల గుడిని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం బుధవారం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026నాటి ప్రకటన నం.ఎస్.ఒ. 4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్–2లోని సెక్షన్ 3 ఉప సెక్షన్(2)) కింద ప్రచురితమైంది. 'ప్రాచీన కట్టడాలుపురావస్తు ప్రదేశాలు అవశేషాల చట్టం1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉపసెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది. ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం కాకతీయ రుద్రేశ్వర (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది. ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమా నంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షి ణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి ్మ, గణేశుడు, మహిషా సురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ